


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 66 | శుక్రవారం 06 - 03 -2026 | పేజీలు : 12 | వెల-3


## మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ



2లో

## తిరుపతిలో కవిత నోట 'జై ఆంధ్ర' నినాదం



2లో

తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన కవిత
రేణిగుంట విమానాశ్రయంలో జై ఆంధ్ర అంటూ నినాదం
తన పార్టీకి స్వామి వారి ఆశీస్సులు ఉంటాయని నమ్ముతున్నానని వ్యాఖ్య

## అర్జున్ టెండూల్కర్ వివాహం

హాజరైన లోకేశ్,బ్రాహ్మణి దంపతులు 2లో





2లో


## వెలిగొండ శంకుస్థాపనకు 30 ఏళ్లు

### అనేక ఆరణాలతో ఇప్పటికీ పూర్తి కాని ప్రాజెక్ట్
### తానే శంకుస్థాపన చేసినట్లు చంద్రబాబు వెల్లడి
### మళ్లీ తానే పూర్తి చేస్తానంటూ ఎక్స్ వేదికగా ప్రకటన

వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగి నేటికి 30 ఏళ్లు పూర్తి అయ్యింది. ఈ సందర్భంగా వెలిగొండ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. కీలక ప్రకటన చేశారు. 30 ఏళ్ల క్రితం 1996 మార్చి 5న తానే ఈ ప్రాజెక్టుకు భూమిపూజ చేసిన రోజును గుర్తుచేస్తూ.. ఇప్పుడు పనులను పూర్తి చేసి నీటిని అందించే అవకాశం తనకే వచ్చిందని సీఎం పేర్కొన్నారు. 1996 మార్చి 5.... ఆ రోజు తనకు ఇంకా గుర్తుందన్నారు సీఎం. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని వెనుకబడిన పశ్చిమ ప్రాంతాల్లో తీవ్రమైన తాగు, సాగునీటి ఎద్దడితో ప్రజలు అల్లాడుతుంటే.. వారి కష్టాలు తీర్చేందుకు 30 ఏళ్ల క్రితం తొలి అడుగు వేశామని చంద్రబాబు గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రకాశం,

నెల్లూరు, కడప జిల్లాల్లో 4.38 లక్షల ఎకరాలకు సాగునీరు, 15 లక్షల మందికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో.. జలాశయం ఫోర్‌షోర్ నుంచి 43.50 టీఎంసీల నీటిని వినియోగించుకునే ఆలోచనతో 30 ఏళ్ల క్రితం ఇదే రోజున అంటే 1996 మార్చి 5న ముఖ్యమంత్రిగా తాను వెలిగొండ ప్రాజెక్టుకు భూమిపూజ చేసినట్లు తెలిపారు. అనేక కారణాలతో తరువాత వచ్చిన ప్రభుత్వాల నిర్లక్ష్యానికి బలైన వెలిగొండ పనులను మళ్లీ 2014-19 మధ్య వేగవంతం చేశామన్నారు సీఎం. ప్రాజెక్ట్ కోసం రూ.1,414 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. అయితే తరువాత వచ్చిన ప్రభుత్వం అరకొర పనులతో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే ప్రారంభోత్సవం పేరుతో ప్రజలను మోసం చేసి నవ్వులపాలు అయ్యిందని సీఎం అన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెలిగొండ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చామని సీఎం చంద్రబాబు తెలిపారు.

## దేశంలో తగ్గుతున్న ఫర్టిలిటీ రేటు



- రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదు
- 2047 నాటికి జనాభాలో 23 శాతం మంది వృద్ధులు
- ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడేవారికి ప్రభుత్వం ప్రోత్సాహం
- కటుఉంబ నియంత్రణ నుంచి జనాభా పెరుగదల లక్ష్యం
- పాపులేషన్ పాలసీపై చర్చ జరగాలి
- అసెంబ్లీలో డ్రాఫ్ట్ ప్రవేశ పెట్టిన సిఎం చంద్రబాబు


జపాన్, దక్షిణ కొరియా, ఇటలీ లాంటి దేశాల్లో ఫెర్టిలిటీ రేట్ తగ్గుతోందని.. భారత్‌తో పాటు ఏపీ లాంటి రాష్ట్రాల్లోన్రూ ఈ తరహా పరిస్థితే నెలకొందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో టోటల్ ఫెర్టిలిటీ రేట్ 1.5గా ఉందని.. 2లో

## తెలంగాణ కొత్త గవర్నర్ గా శివ ప్రతాప్ శుక్లా



దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల గవర్నర్లను మారుస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు
తెలంగాణ గవర్నర్‌గా హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా నియామకం
ప్రస్తుత తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మహారాష్ట్రకు బదిలీ
ఢిల్లీ మరియు లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ల స్థానాల్లోనూ మార్పులు

2లో



2లో

## 'రాజ్యసభ' ఏకగ్రీవమే!

కాంగ్రెస్ తరఫున సింఘ్వి, వేం నరేందర్ రెడ్డి
స్వతంత్ర అభ్యర్థిగా సాయి అనే వ్యక్తి నామినేషన్
ఎమ్మెల్యేల సంతకాలు లేనందున తిరస్కరణ!

తెలంగాణలోని రెండు రాజ్యసభ స్థానాలు ఏకగ్రీవం కానున్నాయి. ఏప్రిల్‌లో ఖాళీ కాబోయే రెండు రాజ్యసభ స్థానాలకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. గురువారంతో నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. కాంగ్రెస్ తరఫున తెలంగాణ నుంచి అభిషేక్ మను సింఘ్వి, వేం నరేందర్‌రెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. అసెంబ్లీలో ఏర్పాటుచేసిన రాజ్యసభ ఎన్నికల కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం.. రిటర్నింగ్ అధికారి ఉపేందర్‌రెడ్డికి వీరు తమ నామినేషన్ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు డి.శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, నల్గొండ ఎంపీ రఘువీర్ సహా పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు, ఎంఐఎంకు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అభిషేక్ మూడు సెట్లు, నరేందర్‌రెడ్డి నాలుగు సెట్ల చొప్పున నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందించారు. కాగా.. సాయి అనే వ్యక్తి కూడా స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయడంతో రెండు రాజ్యసభ స్థానాలకు మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. అయితే స్వతంత్ర అభ్యర్థిగా సాయిని ప్రతిపాదిస్తూ 10 మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకపోవడంతో..

## అంగన్‌వాడీల దశ మారుతోంది



2లో

వాటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాం
ముస్తాబు కార్యక్రమంతో పిల్లల్లో ఆసక్తి
అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి సంధ్యారాణి



## నితీశ్ కుమార్ సంచలన నిర్ణయం

2లో

రాజ్యసభకు వెళ్లనున్నట్లు ప్రకటన
బీహార్‌తో అనుబంధం కొనసాగుతుందని వెల్లడి
బిజెపికి దక్కనున్న కొత్త ముఖ్యమంత్రి పదవి

రాజ్యసభకు బిహార్ సీఎం నితీశ్ నామినేషన్
పట్నాలో అమిత్ షా సమక్షంలో దాఖలు
16న ఫలితాల తర్వాత నితీశ్ రాజీనామా
మేలో కేంద్ర క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ
నితీశ్‌కు కేంద్ర పదవిపై రాజకీయ వర్గాల్లో చర్చ

## సీఎం సలహాదారు పదవికి వేం నరేందర్ రెడ్డి రాజీనామా

రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేసిన వేం నరేందర్ రెడ్డి
నామినేషన్ వేయడానికి ముందు పదవికి రాజీనామా
నామినేషన్ కార్యక్రమానికి హాజరైన రేవంత్ రెడ్డి

2లో



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి రాజ్యసభ రేసులోకి రావడంతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. రాజ్యసభ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ఆయన పేరును ఖరారు చేయడంతో, సాంకేతిక కారణాల దృష్ట్యా ఆయన తన ప్రభుత్వ సలహాదారు పదవికి రాజీనామా

# సీఎం సలహాదారు పదవికి వేం నరేందర్ రెడ్డి రాజీనామా

చేశారు. రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎలాంటి 'లాభదాయక పదవుల్లో' ఉండకూడదనే నిబంధన ఉండటంతో, నామినేషన్ దాఖలుకు ముందే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. వేం నరేందర్‌రెడ్డి రాజీనామాను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆమోదించారు. రాజీనామా ప్రక్రియ ముగిసిన వెంటనే, వేం నరేందర్‌రెడ్డి మరో కాంగ్రెస్ అభ్యర్థి, ప్రముఖ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో కలిసి అసెంబ్లీలో తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు ఆయన వెంట ఉన్నారు. తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ ఈ ఇద్దరినీ బరిలోకి దింపింది. అసెంబ్లీలో ఉన్న సంఖ్యాబలం దృష్ట్యా ఈ రెండు స్థానాలను కాంగ్రెస్ ఏకగ్రీవంగా దక్కించుకునే అవకాశం ఉంది.

# డోన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే కోట్ల

డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి గురువారం డోన్ పట్టణంలో పర్యటించారు. పలు ఫంక్షన్ హాళ్లలో జరిగిన వివాహ వేడుకలకు హాజరై సందడి చేశారు. నియోజకవర్గ ప్రజలతో మమేకమవుతూ, శుభకార్యాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే, నూతన వధూవరులకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎం కన్వెన్షన్ హాల్ నందు జరిగిన వేడుకలో పాల్గొని, వధూవరులు నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అదేవిధంగా వెంకటాచలం ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ మహోత్సవానికి విచ్చేసిన ఆయన, కొత్త దంపతులను ఆశీర్వదించారు.

# తిరుపతిలో కవిత నోట 'జై ఆంధ్ర' నినాదం

తెలంగాణ రాజకీయాల్లో తనకంటూ ఒక నూతన ప్రస్థానాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న కల్వకుంట్ల కవిత తిరుపతి పర్యటనలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రెండు రాష్ట్రాల్లోనూ చర్చనీయాంశంగా మారాయి. కొత్త పార్టీని ప్రకటించబోతున్నట్లు ఇప్పటికే సంకేతాలిచ్చిన ఆమె... తిరుమల శ్రీవారి మొక్కు తీర్చుకోవడానికి కుటుంబ సభ్యులు, జాగృతి నాయకులతో కలిసి తిరుపతికి చేరుకున్నారు. రేణిగుంట విమానాశ్రయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న సమయంలో ఆమె 'జై ఆంధ్ర' అని నినాదం చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. తన రాక సందర్భంగా ఏపీలోని శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారని కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో తాము ప్రారంభించబోతున్న రాజకీయ పార్టీకి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులు ఉంటాయని నమ్ముతున్నానని అన్నారు. మరోవైపు, తనను ఇబ్బంది పెట్టిన కేసుల నుంచి కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడంపై కవిత హర్షం వ్యక్తం చేశారు. సత్యం తన వైపు ఉన్నందునే దైవకృపతో కేసుల నుంచి విముక్తి లభించిందని, ఆ మొక్కు తీర్చుకునేందుకే అలిపిరి నుంచి కాలినడకన తిరుమలకు వెళుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా తాను స్థాపించబోయే కొత్త రాజకీయ పార్టీకి శ్రీవారి ఆశీస్సులు ఉంటాయని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ అస్తిత్వం ప్రాతిపదికగా తన రాజకీయ ప్రయాణం ఉంటుందని చెబుతున్న కవిత, ఏపీలో 'జై ఆంధ్ర' అనడం వెనుక వ్యూహాత్మక కారణాలు ఏమైనా ఉన్నాయా అనే చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది. ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న ఏపీ సెటిలర్ల ఓట్లు ఏ ఎన్నికల్లోనైనా కీలకంగా మారుతుంటాయి. ఈ నేపథ్యంలో, వారిని ఆకట్టుకోవడానికి కవిత ఈ నినాదాన్ని వాడుకున్నారా? అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఆమె కుటుంబ సభ్యులతో కలిసి అలిపిరి మెట్ల మార్గం ద్వారా తిరుమలకు వెళుతున్నారు. రేపు ఉదయం స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ పర్యటన ముగిసిన వెంటనే తన కొత్త పార్టీ పేరు మరియు విధివిధానాలను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

# తెలంగాణ కొత్త గవర్నర్ గా శివ ప్రతాప్ శుక్లా

దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల గవర్నర్లు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లను బదిలీ చేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి 5న వెలువడిన తాజా ఉత్తర్వుల ప్రకారం.. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, బీహార్ తదితర రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించారు. ముఖ్యంగా తెలంగాణ గవర్నర్ పదవిలో మార్పు చోటుచేసుకుంది. ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న శివ ప్రతాప్ శుక్లాను తెలంగాణ నూతన గవర్నర్‌గా నియమించారు. ఇప్పటివరకు తెలంగాణ గవర్నర్‌గా వ్యవహరించిన జిష్ణు దేవ్ వర్మను మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీ చేశారు.

**ఇతర రాష్ట్రాల గవర్నర్లు, ఎల్జీల బదిలీల వివరాలు ఇలా ఉన్నాయి:**

ఢిల్లీ: లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న వినయ్ కుమార్ సక్సేనాను లడఖ్ ఎల్జీగా పంపగా, ఆయన స్థానంలో ఢిల్లీ కొత్త ఎల్జీగా తరంజిత్ సింగ్ సంధును నియమించారు.

తమిళనాడు: కేరళ గవర్నర్‌గా ఉన్న రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను తమిళనాడు గవర్నర్‌గా బదిలీ చేశారు.

పశ్చిమ బెంగాల్: తమిళనాడు గవర్నర్‌గా ఉన్న ఆర్.ఎన్. రవిని పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా నియమించారు.

హిమాచల్ ప్రదేశ్: లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న కవిందర్ గుప్తాను హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా నియమించారు. బీహార్: లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) సయ్యద్ అతా హస్నైన్‌ను బీహార్ గవర్నర్‌గా నియమించారు. నాగాలాండ్: నంద్ కిశోర్ యాదవ్‌ను నాగాలాండ్ గవర్నర్‌గా నియమించారు. రాష్ట్రపతి ఆమోదంతో ఈ ఉత్తర్వులు తక్షణం అమల్లోకి వచ్చాయి. పరిపాలనా సౌలభ్యం, వ్యూహాత్మక కారణాల దృష్ట్యా ఈ మార్పులు జరిగినట్లు తెలుస్తోంది. కొత్తగా నియమితులైన గవర్నర్లు త్వరలోనే ఆయా రాష్ట్రాల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు.

# రాజ్యసభ' ఏకగ్రీవమే!

శుక్రవారం స్క్రూటినీ దశలోనే ఆ నామినేషన్ తిరస్కరణకు గురవనుంది. మరే ఇతర పార్టీ నుంచి ఈ స్థానాలకు నామినేషన్లు దాఖలు కాకపోవడంతో వేం నరేందర్ రెడ్డి, సింఘ్వీలే ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు. పోటీ ఉంటే మార్చి 16న ఎన్నిక జరిగేది. కానీ రెండు స్థానాల్లో కాంగ్రెస్ మినహా ఇతర పార్టీలు పోటీలో లేకపోవడంతో ఉపసంహరణ గడువు నాడే.. అంటే మార్చి 9నే, ఉపసంహరణ ప్రక్రియ సమయం పూర్తయిన తరువాత.. ఎన్నికైన అభ్యర్థులను ఏకగ్రీవంగా ప్రకటించనున్నారు. కాగా.. పార్టీ అధినాయకత్వం సలహా, సూచనల మేరకు సరైన ఇద్దరు సీనియర్ నాయకులను రాజ్యసభఎన్నికల్లో నామినేషన్ వేసేందుకు ఎంపిక చేశామని పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తెలిపారు. నామినేషన్లు వేసిన సింఘ్వీ, వేం నరేందర్‌కు ఆయన అభినందనలు తెలియజేశారు. ఎంపీలుగా .. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం వారిద్దరూ కృషి చేస్తారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

**సంతోషంగా ఉంది: సింఘ్వీ** రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేయడం కంటే కూడా.. గాంధీ భవన్‌కు రావడం సంతోషంగా ఉందని అభిషేక్ మను సింఘ్వీ అన్నారు. నామినేషన్ ప్రక్రియ అనంతరం ఆయన గాంధీ భవన్‌కు వెళ్లారు. "పార్టీకి చిహ్నం గాంధీ భవన్. పార్టీ లేకుండా ప్రభుత్వం లేదు. అలాంటి పార్టీ ఆఫీసుకు రావడం ఆనందంగా ఉంది. తెలంగాణ నుంచి రెండోసారి రాజ్యసభకు వెళ్లడం అదృష్టంగా భావిస్తున్నా" అని పేర్కొన్నారు.

**నిధుల కోసం పోరాడుతా: వేం** రాజ్యసభ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించిన ఏఐసీసీ పెద్దలు, రాష్ట్ర నేతలకు వేం నరేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఇన్నాళ్లూ ఎలా పనిచేశానో, భవిష్యత్‌లోనూ అలాగే పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. కేంద్ర నుంచి రావాల్సిన నిధులు, రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం రాజ్యసభలో పోరాడుతానన్నారు.



# దేశంలో తగ్గుతున్న ఫర్టిలిటీ రేటు

1993లో ఇది 3.0గా నమోదైందని సీఎం వివరించారు. టీఎఫ్ఆర్ వేగంగా తగ్గితే పని చేసే వయస్సులో ఉన్నవారి సంఖ్య గణనీయంగా తగ్గి, ఆర్థిక వృద్ధి మందగిస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే ఆర్థిక వ్యవస్థకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని చెప్పారు. ఏపీ శాసనసభలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఏపీకి అత్యంత కీలకమైన పాలసీని శాసనసభలో ప్రకటించారు. ఇప్పటి వరకు ఫ్యామిలీ ప్లానింగ్‌కు ప్రాధాన్యం ఇచ్చామని.. ఇకపై పాపులేషన్ కేర్ వైపు దృష్టి సారించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం డ్రాఫ్ట్ పాలసీని శాసనసభలో ప్రవేశపెట్టి ప్రజల ముందు ఉంచుతున్నామని వివరించారు. దీనిపై నెలరోజుల పాటు విస్తృత చర్చ జరగాలని కోరుతున్నామని సీఎం తెలిపారు. 2023 లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదవుతున్నాయని తెలిపారు. ఇలాగే కొనసాగితే 2047 నాటికి జనాభాలో 23 శాతం మంది వృద్ధులు ఉంటారని అన్నారు. మహిళల లేబర్ ఫోర్సు పార్టిసిపేషన్ రేట్ ప్రస్తుతం 31 శాతంగానే ఉంటుందని.. ఇది 59 శాతానికి చేరితే రాష్ట్ర జీఎస్‌డీపీ 15 శాతం పెరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం ఐదు అంచెల లైఫ్ సైకిల్ విధానాన్ని అమలు చేయాల్సి ఉందన్నారు. మాతృత్వం, శక్తి, క్షేమం, నైపుణ్యం, సంజీవని లాంటివి ఐదు పిల్లర్లుగా పనిచేస్తాయన్నారు. మహిళల గర్భధారణ నుంచి వృద్ధాప్యం వరకు ప్రతి దశలో ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు. పిల్లలు లేక ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడేవారిని ప్రభుత్వం ఆదుకుంటుందని.. మాతృత్వ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసి, సబ్సిడీపై పీపీపీ మోడల్‌లో ఐవీఎఫ్(ఎ÷ఎఈ) సేవలు అందించాలని యోచిస్తున్నామని అన్నారు. సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించడం ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ప్రస్తుతం 8.8 శాతంగా ఉన్న టీనేజి గర్భధారణలను 3 శాతం కంటే తక్కువకు తగ్గించే చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 10 మంది చిన్నారులు ఉన్న చోట చైల్డ్ కేర్ సెంటర్లు, పింక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు సీఎం తెలిపారు. మహిళల రక్షణ కోసం షీ క్యాబ్స్ అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తున్నామన్నారు. విశాఖపట్నంలో రూ.172 కోట్లతో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మహిళా ఉద్యోగులు ఎక్కువగా పనిచేసే ప్రాంతాల్లో కొత్త వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. మూడో సంతానం, ఆపై జననాలకు తల్లులకు 12 నెలల పేరెంటల్ లీవ్, తండ్రులకు 2 నెలల పెటర్నల్ లీవ్ ఇవ్వాలని ఆలోచిస్తున్నామని అన్నారు. త్వరలో 'తల్లిదండ్రుల సమాన బాధ్యత' పేరుతో కుటుంబ బాధ్యతలు పంచుకోవడంపై అవగాహన క్యాంపెయిన్ నిర్వహిస్తామని సీఎం తెలిపారు. 2047 నాటికి ఏపీలో వృద్ధుల జనాభా 23 శాతం ఉంటుందని అంచనా వేస్తూ, ప్రతి జిల్లాలో వృద్ధుల సంరక్షణకు ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు సీఎం. 175 సీహెచ్‌సీలలో రెండు వారాలకు ఒకసారి ప్రత్యేక క్లినిక్ నిర్వహిస్తామని తెలిపారు. సిల్వర్ స్కిల్స్ రిజిస్ట్రీ ద్వారా 50,000 రిటైర్డ్ ప్రొఫెషనల్స్‌ను మెంటరింగ్‌లో భాగం చేస్తామన్నారు. రిటైర్మెంట్‌కు ముందే ఉద్యోగులకు 15 రోజుల వెల్‌నెస్ లీవ్, రూ.50,000 ఆరోగ్య నిధి అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# అంగన్‌వాడీల దశ మారుతోంది

ఇప్పుడు అంగన్‌వాడీలకు స్టేషన్ రికగ్నిజైషన్ ఉండటంతో అందరూ సెంటర్లకు వస్తున్నారని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. 'ముస్తాబు' కార్యక్రమంతో అంగన్‌వాడీల్లోని పిల్లలు కూడా చక్కగా చదువుకొంటున్నారని మంత్రి సంధ్యారాణి వివరించారు. అసెంబ్లీ 14వ రోజు గురువారం అంగన్‌వాడీల అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా పాక్షికంగా పూర్తయిన అంగన్‌వాడీ భవనాల అంశంపై పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు ప్రశ్నించారు. ఈ విషయంపై తెలుగుదేశం రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడారు. అంగన్‌వాడీల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలని తాము వెళ్లినప్పుడు ఆయా కేంద్రాల్లో ఐదుగురు మాత్రమే ఉంటున్నారని చెప్పుకొచ్చారు. ఇది భారీ కార్యక్రమమని.. చాలా మందికి ఉపాధి కల్పించిందని తెలిపారు. కడియం మండలంలో స్థానిక సంస్థల నిధులతో అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు ఏర్పాటు చేశారని గోరంట్ల బుచ్చయ్య ప్రస్తావించారు. అలాగే ఇదే అంశంపై మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడారు. ఏపీ వ్యాప్తంగా 55,746 అంగన్‌వాడీ కేంద్రాల్లో 21,756 సొంత భవనాలు, 10,556 కేంద్రాలు ప్రభుత్వ భవనాల్లో ఉన్నాయని వివరించారు. 23,424 కేంద్రాలు అద్దె భవనాల్లో ఉన్నాయని... వాటిని అమలు చేస్తున్నామని, వాటిలో కొన్ని భవనాలు నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు. 2922 భవనాల నిర్మాణాలను అమలు చేశామని.. వీటిలో 948 అంగన్‌వాడీ భవనాలు పూర్తి దశలో ఉన్నాయని.. వాటికోసం రూ.4కోట్లు విడుదల అయ్యాయని చెప్పుకొచ్చారు. రూ.193 కోట్లు ఉంటే అన్ని అంగన్‌వాడీ భవనాలు పూర్తిచేయగలుగుతామని తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు 62 సంవత్సరాలు పూర్తయితే వారికి గ్రాట్యూటీ ఇస్తామని స్పష్టం చేశారు. రాగి, జొన్నలను కూడా ఆహారంగా అందిస్తున్నామని తెలిపారు. 547 కేంద్రాలు రిపేర్లలో ఉన్నాయని, 9240 కేంద్రాల్లో టాయిలెట్స్, 11,400 కేంద్రాల్లో తాగునీటి వసతి కల్పించామని అన్నారు. అంగన్‌వాడీల్లోని పిల్లలు బరువు పెరుగుతున్నారో లేదో చూసుకొనే బాధ్యత కూడా టీచర్లకు, ఆయాలకు అప్పగిస్తున్నామని వెల్లడించారు. అంగన్‌వాడీల్లోని పిల్లల హాజరు.. గతంలో 70శాతం ఉంటే.. ఇప్పుడు 93శాతం ఉందన్నారు. దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఏపీ ఉందని చెప్పుకొచ్చారు. 20వేల కేంద్రాలకు ఇండక్షన్ స్టౌలు ఇచ్చామని తెలిపారు. ఇండోర్ గేమ్స్, చార్ట్‌లు, పిల్లలకు ఈ ఏడాది అందించామని వెల్లడించారు. అంగన్‌వాడీలకు గతంలో రూ.4200 జీతం ఉండేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.11,500 జీతం పెంచామని మంత్రి సంధ్యారాణి తెలిపారు. తమ ప్రభుత్వం అంగన్‌వాడీలకు మూడు సార్లు జీతం పెంచిందని చెప్పుకొచ్చారు. అంగన్‌వాడీలు పది డిమాండ్లు అడిగితే వాటిలో 9 పూర్తి చేశామని తెలిపారు. రూ.75 కోట్లతో 5జీ ఫోన్లను అంగన్ వాడీలకు ఇచ్చామని వివరించారు. జనాభా ప్రాతిపదికన కొత్త అంగన్‌వాడీలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అంగన్‌వాడీల అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి సంధ్యారాణి మాటిచ్చారు.

# తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ ఏర్పాటు వెనుక ఎలాంటి దురుద్దేశం లేదని రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్ జనరల్ ఎ. సుదర్శన్ రెడ్డి హైకోర్టుకు స్పష్టం చేశారు. ఈ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగమైందని తెలిపారు. ఎవరినో టార్గెట్ చేసేందుకు జస్టిస్ పి.సి. ఘోష్ కమిషన్ ఏర్పాటు చేయలేదని హైకోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. గురువారం కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్ ఏర్పాటు.. అందించిన నివేదికపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఏజీ, పిటిషనర్ తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. కమిషన్ నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో లాభం కంటే నష్టమే ఎక్కువ జరిగిందని స్పష్టం చేశారు. కాళేశ్వరం నిర్మాణంలో అధికార దుర్వినియోగం జరిగిందని హైకోర్టుకు ఏజీ వెల్లడించారు. ఇక పిటిషనర్ తరఫు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. పలువురిపై కమిషన్ తప్పుడు అభియోగాలు నమోదు చేసిందన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో బిజినెస్ రూల్స్ ఎక్కడా ఉల్లంఘించ లేదని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగానే కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టినట్లు పిటిషనర్ తరుఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

# మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ

## మురుగు శుద్ధి కేంద్రాలపై అశ్రద్ధ - కాంగ్రెస్‌ది విధ్వంస పాలన

## నాగోల్ సమీపంలో మూసీని పరిశీలించిన కెటీఆర్ బృందం

మూసీ పేరుతో దోచుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పాలనలో వికాసం, కాంగ్రెస్ పాలనలో విధ్వంసం కొనసాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క ఇటుకను పేర్చనోడికి కూల్చే హక్కులేదని మండిపడ్డారు. నాగోల్ మూసీ పరీవాహక ప్రాంతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సుందరీకరణ పనులను గురువారం బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాడు మూసీలోని మురుగు నీరుని శుద్ధి చేయాలని బీఆర్ఎస్ ముందుకెళ్లింది. దేశంలోనే అతిపెద్దది అయిన నాగోల్ ఎస్టీపీని రూ. 4వేలకోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు కూల్చకుండా, భూములు కోల్పోకుండా మూసీని అభివృద్ధి చేశామన్నారు. 2023 డిసెంబర్ వరకు 85 శాతం ఎస్టీపీ నిర్మాణం పూర్తయింది. 15 బ్రిడ్జీలు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసింది. మిగతా పెండింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బంగారుపల్లెంలో పెట్టి కేసీఆర్ తెలంగాణను అప్పగించారు. కాంగ్రెస్ స్వార్థం కోసం రూ. 16 వేల కోట్ల అయ్యే ప్రాజెక్ట్ వ్యయం పది రెట్లు పెంచి 1.50లక్షల కోట్ల భారీ స్కాంకు తెరతీశారని ఆరోపించారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం సృష్టిస్తున్నది. రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్ జోన్‌లో ఉంది అది కూలగొట్టే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ప్రజలను రోడ్డున పడేసి ఏం సాధిస్తారన్నారు. సీఎం రేవంత్, మంత్రులు ఇలా అందరి ఇళ్లు బఫర్ జోన్‌లో ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లో దివ్యాంగులు ఇళ్లు కూల్చారు. ఖమ్మంలో పేదల గుడిసెలను బుల్డోజర్లతో నేలమట్టం చేశారు. ఇవన్నీ రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను బయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌కు రూ.16 వేల కోట్లతో మూసీని సుందరీకరించడం చేతకాకపోతే మేము చేసి చూపిస్తామని సవాల్ విసిరారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు హద్దే లేదని కేటీఆర్ విమర్శించారు. పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేస్తామని సీఎం రేవంత్ చెబుతున్నారు. రూ.16వేల కోట్లతోనే ఆ పనులను చేయొచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించింది హామీల అమలు కోసమేనని గుర్తు చేశారు. రెండున్నరేళ్లలో ఒక్క ఇల్లు నిర్మించినట్లు చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటా. మూసీ సుందరీకరణ పనుల బాధ్యత మాకు అప్పగిస్తే రూ.16వేల కోట్లకే చేసి చూపిస్తాం. ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అభివృద్ధి చేస్తాం అని కేటీఆర్ అన్నారు. కెటిఆర్ వెంట మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి తదితరులు ఉన్నారు.



# అర్జున్ టెండూల్కర్ వివాహం

మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ వివాహం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సతీమణి బ్రాహ్మణితో కలిసి హాజరయ్యారు. వీరిని సచిన్ టెండూల్కర్ కుటుంబం సాదరంగా స్వాగతించింది. అనంతరం.. ఈ కార్యక్రమానికి హాజరైన రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీతో లోకేశ్, బ్రాహ్మణిలు మాట్లాడారు. వివాహ వేడుకలో పాల్గొనడం కోసం లోకేశ్ దంపతులు గురువారం ఉదయం ముంబైకి బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా నారా లోకేశ్ దంపతులు నవ వధూవరులైన అర్జున్ టెండూల్కర్, సానియా చందోక్‌లను ఆశీర్వదించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు దేశవ్యాప్తంగా ఉన్న పలువురు ప్రముఖులు కూడా ఈ వివాహ వేడుకకు హాజరయ్యారు. మాజీ క్రికెటర్లు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు కలిసి ఈ వేడుకను మరింత వైభవంగా మార్చారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు అర్జున్ - సానియాలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.వీరితో పాటు దేశవ్యాప్తంగా ఉన్న పలువురు ప్రముఖులు కూడా ఈ వివాహ వేడుకకు హాజరయ్యారు.

# వెలిగొండ శంకుస్థాపనకు 30 ఏళ్లు

రూ.140 కోట్లతో పెండింగ్ బిల్లులు క్లియర్ చేశామని, రూ.585 కోట్లు నిర్మాణంపై ఖర్చు చేశామని ముఖ్యమంత్రి వివరించారు. హెడ్ రెగ్యులేటర్‌కు సంబంధించి 2,200 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు పూర్తయ్యాయని అన్నారు .రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది జులై నాటికి తొలి ఫేజ్ పనులు పూర్తి చేసి వెలిగొండకు కృష్ణా నీళ్లు తీసుకొస్తామని స్పష్టం చేశారు. 2027-28 నాటికి ఫేజ్-2 నిర్మాణం కూడా పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. దశాబ్దాల కలను నిజం చేసి, కరువు ప్రాంతంలో ప్రతీ ఎకరానికి నీళ్లిచ్చి రైతన్న జీవితాలు మారుస్తామని.. హార్టికల్చర్ సాగుతో జీవన ప్రమాణాలు పెంచుతామని చెప్పారు. 'వెలిగొండకు శంకుస్థాపన చేసింది నేనే... పూర్తి చేసి నీళ్లు ఇచ్చేది నేనే' అని సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు.

## నితీశ్ కుమార్ సంచలన నిర్ణయం

జేడీయూ అధ్యక్షుడు, బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ రాజ్యసభకు వెళ్లనున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా 'ఎక్స్' వేదికగా ధృవీకరించారు. దీంతో ఆయన త్వరలోనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నట్టు సంకేతాలు వస్తున్నాయి. ఇప్పటివరకు తాను మూడు సభల్లో సభ్యుడిగా ఉన్నానని, రాజ్యసభ సభ్యుడిగానూ సేవలందించి 'నాలుగు సభల క్లబ్'లో చేరాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. 'రెండు దశాబ్దాలుగా మీరు నన్ను నమ్మి ఎంతో మద్దతిచ్చారు. అంకితభావంతో నా నేను విధుల్ని నిర్వర్తించాను. మీ మద్దతు, నమ్మకం వల్లే బిహార్ అభివృద్ధిలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. నా పార్లమెంటరీ జీవితం ప్రారంభించినప్పటి నుంచి నా మనసులో ఓ కోరిక ఉంది. రాష్ట్ర స్థాయిలో రెండు చట్టసభలతో పాటు పార్లమెంట్‌లోని ఉభయ సభలకు ప్రాతినిధ్యం వహించాలనుకున్నాను. అందుకే త్వరలో జరగనున్న ఎన్నికల్లో రాజ్యసభ సభ్యుడిగా నా ప్రయాణాన్ని ప్రారంభించాలి అనుకుంటున్నాను. నూతన బాధ్యతలు చేపట్టాక కూడా బిహార్‌తో నా బంధం ఇలాగే కొనసాగుతుందని హామీ ఇస్తున్నాను. కొత్త ప్రభుత్వానికి నా పూర్తి మద్దతు అందిస్తాను' అని నితీశ్ కుమార ÷-ఎక్స్‌లో రాసుకొచ్చారు . నితీశ్ తాజా ప్రకటనతో.. బిహార్‌కు నూతన ముఖ్యమంత్రి ఎన్నిక అనివార్యం కానుంది. ఈ నేపథ్యంలో బీజేపీ నేతకే సీఎం పదవీ బాధ్యతలు దక్కవచ్చని విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

# శక్తి టీం బృందాలచే అవగాహన కార్యక్రమం ఏర్పాటు..





**నంద్యాల క్రైం, మార్చి05(నంది పత్రిక):-** నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్నీ స్కూల్లలో కాలేజీలలో మహిళలపై నేరాలు , బాల్య వివాహాల నిరోధం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్ పై నియంత్రణ, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం.జావళి సూచనలతో నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం సిబ్బంది జిల్లా పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర గల చిన్మయ మిషన్ విద్యాలయ హై స్కూల్ నందు విద్యార్థినిలకు శక్తి యాప్ గురించి వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి సవివరంగా వివరించడంతోపాటు మీ తల్లిదండ్రులకు శక్తి యాప్ గురించి తెలియజేసి వారి సెల్ ఫోన్ లలో రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలన్నారు.అనంతరం ప్రస్తుతం సమాజంలో జరిగే సైబర్ క్రైమ్ నేరాల గురించి వివరించి ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి తక్షణ సహాయం పొందవచ్చునని అవగాహన కల్పించారు.బాల్య వివాహాలు, మహిళలు,చిన్నపిల్లలపై జరిగే నేరాలగురించి అవగాహన కల్పించి వాటికి సంబందించిన టోల్ ఫ్రీ నెంబర్ 1098 గురించి వివరించారు. ఆపద సమయంలో అమ్మాయిలు శక్తి యాప్ నంబర్ 7993485111 కు ఫోన్ చేసినచో తక్షణమే స్పందిస్తామని శక్తి టీం బృందాలు తెలిపారు.నంద్యాల జిల్లాలో గల వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను తెలిపి శక్తి టీముల పనితీరును వివరించడంతో పాటు అత్యవసర సమయంలో ఉపయోగించవలసిన 112/100 గురించి తెలిపారు. మీరు బాధ్యతగల పౌరులుగా ఎదగాలని, విద్యతో పాటు మంచి నైతిక విలువలను అలవర్చుకోవాలన్నారు.బాలికలు అన్ని రంగాల్లో రాణించగల సామర్థ్యం కలవారని, ధైర్యంగా ముందుకు సాగాలన్నారు.ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధ్యాపకులకు తెలిపారు.

# ఇన్ స్పైర్ మరియు ఎన్.ఎం.ఎం.ఎస్ లో మోడల్ స్కూల్ విద్యార్థుల హవా.



**బేతంచెర్ల మార్చి 5 (నంది పత్రిక ).** బేతంచర్ల మండలం గోరుమానుకొండ మోడల్ స్కూల్ విద్యార్థులైన 9.వ తరగతి మంజునాథ్ రూపొందించిన "బ్లూ టెక్ డీజిల్", 8.వ తరగతి సాయి దత్త రూపొందించిన "యాంగిల్స్ ఇన్ సస్టెండెడ్ సర్కిల్" అనే రెండు సైన్స్ మోడల్స్ జిల్లా స్థాయి సైన్స్ ఇన్స్పైర్ అవార్డ్స్ కి ఎంపిక కావడం జరిగింది. మరోవైపు బుధ వారం విడుదలైనటువంటి జాతీయ స్థాయి ఎన్.ఎం.ఎం.ఎస్. స్కాలర్ షిప్ కు 8 వ తరగతికి చెందిన శ్రీ సాయి దత్త, అబ్దుల్ అజీం, మహీధర్, నవనీత్, మధు సాయి సందీప్, ఝాన్సీ రాణి అనే 6 మంది విద్యార్థులు ఎన్నిక కావడం జరిగింది. నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు ఎన్నికైనటువంటి విద్యార్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ అయిపోయిన తర్వాత 9వ తరగతి నుంచి ప్రతి సంవత్సరం ప్రభుత్వం 10 వేలు రూపాయల స్కాలర్ షిప్ ను కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ టి.మరియ దాస్ విద్యార్థులను, దీనికోసం కృషి చేసిన ఉపాధ్యాయులైన రూపకల్పన, ఈజస్ అహ్మద్, ఈశ్వరి కుమారి ,చిన్న రంగమ్మ, విజయభాస్కర్ లను అభినందించి మాట్లాడుతూ, మోడల్ స్కూల్లో విద్యార్థులు సైన్స్ ఇన్స్పైర్ అవార్డుకి మరియు ఎన్ఎంఎంఎస్ కి ఎన్నిక కావడం చాలా సంతోషకర మైనటువంటి విషయమని, ప్రభుత్వం అందించే ఫలాలు,ప్రతి పేద విద్యార్థికి అందించడం కోసం,పాఠశాల ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తూ ముందుకు వెళ్తున్నారని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సహకారంతో,గోరుమాను కొండ మోడల్ స్కూల్ నుంచి విద్యార్థులను ఐ.ఐ.టి, ట్రిబుల్ ఐ.టీ, జే.ఈ.ఈ., ఎంసెట్ ,నీట్ ,సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధం చేస్తున్నామని,భవిష్యత్తులో మంచి ప్రతిభను సాధించేలా, విద్యార్థులకు మంచి దిశా నిర్దేశం చేస్తామని తెలియజేశారు.

# వంద శాతం చెత్త సేకరణలో ప్రజలే కీలకం

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**489 మైక్రో పాకెట్ల పరిధిలో పారిశుద్ధ్య సిబ్బంది వివరాలు**



**కర్నూలు నంది పత్రిక....** నగరంలో వంద శాతం చెత్త సేకరణ పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రజలు సైతం బాధ్యతగా తమ వంతు సహకారం అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, ఇంటింటి చెత్త సేకరణ, వాహనాల జీపీఎస్ ట్రాకింగ్, మరమ్మత్తుల అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరాన్ని గార్బేజ్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు వెళు _న్నామని, ఇందులో ప్రజల సహకారం ఎంతో కీలకమన్నారు. చెత్త సేకరణలో ఎలాంటి లోపం లేకుండా పారిశుద్ధ్య నిర్వహణలో పర్యవేక్షణ బాధ్యతలో ప్రజలు సైతం భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. నగరంలోని 489 మైక్రో ప్యాకెట్లు ఉండగా, తొలిదశగా 387 మైక్రో పాకెట్ల పరిధిలో గోడలపై పెయింటింగ్ రూపంలో పారిశుద్ధ్య సిబ్బంది వివరాలు రాయించే ప్రక్రియ పూర్తైందన్నారు. ప్రతి మైక్రో ప్యాకెట్ పరిధిలో ఒకచోట 5ఐ3 సైజులో సంబంధిత ఏరియా శానిటేషన్ వర్కర్, సెక్రటరీ, ఇన్‌స్పెక్టర్ వివరాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. వాటిని ప్రజలు తమ ఫోన్లలో ఫీడ్ చేసుకుని, పారిశుద్ధ్య సమస్యలపై వెంటనే పరిష్కారం పొందగలరని సూచించారు.కాన్ఫరెన్స్‌లో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, కార్యదర్శి నాగరాజు, డీఈఈ పవణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీపై బహిరంగ సమావేశం




**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 5 :** బండి ఆత్మకూరు మండలంలో 2024 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 29-11-25 నుండి27-02-26 వరకు జరిగిన 19వ విడత సామాజిక తనిఖీ కి సంబంధించి గురువారం బండి ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో బహిరంగ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీడీవో గాయత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ ప్రిసైడింగ్ ఆఫీసర్ గా ఏపీ డి సాంబశివరావు జిల్లా విజిలెన్స్ అధికారి పరమేశ్వరుడు రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఎస్ఆర్పి చంద్రమోహన్ డి ఆర్ పి సురేష్ పెద్దయ్య సంజన రవికుమార్ సామాజిక తనిఖీ బృందం వారు ఉపాధి హామీ సిబ్బంది సమావేశంలో హాజరయ్యారు 2024 25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 10.15 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని సమావేశంలో పేర్కొన్నారు. ఇందులో ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లకు, సామాజిక బృందం వారు గుర్తించిన అంశాలపై ప్రిసైడింగ్ అధికారులు రికవరీ రూపంలో 13262 రూపాయలు పెనాల్టీ రూపంలో 21 వేల రూపాయల తోపాటు మొత్తం 34,262 రూపాయలు విధించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ డాక్టర్ వసుధా రెడ్డితో పాటు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**కర్నూలు నంది పత్రిక.....** రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆశ వర్కులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఈరోజు గురువారం నాడు కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆశలతో ధర్నా చేయడం జరిగినది ఈ ధర్నా కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రామీ జాబి. ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు జి చంద్రశేఖర్ బి వెంకటేష్ పాల్గొని వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆశల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయాలని అదే విధముగా గత 17 సంవత్సరాల నుంచి ఎటువంటి విద్య అర్హత లేకుండా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు నవజాత శిశువులకు వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు ఎలాంటి వేతనాలు పెంపుగాని సెలవులు గాని ఉద్యోగ భద్రత కానీ ఈఎస్ఐ పిఎఫ్ వంటి సదుపాయాలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం 24 గంటలు సేవలు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఆశలను గుర్తించడంలోని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని వారు అన్నారు రోజురోజుకు నిత్యవసర ధరలు పెరుగుతున్న కూడా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వకుండగా వెట్టి చాకిరి చేస్తుందన్నారు కరోనా 19 కష్టకాలంలో ప్రాణాలను ప్రాణంగా పెట్టి పనిచేసిన ఆశా కార్యకర్తలను ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అలవెన్సును 6000.వేల రూపాయలు ఇవ్వకుండగా నిర్లక్ష్యం చేయడం జరుగుతుందని వారన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఆశలను గుర్తించి ఆశా వర్కర్లను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి.పర్మిట్ చేయాలి అంతవరకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని పని గంటలు 8 గంటలు యధావిధిగా కొనసాగించాలని సాధారణ వేతనంతో కూడిన మిటర్నిటీ సెలవులు ఇవ్వాలని. ఆశా కార్యకర్తలకు డ్యూటీలో మరణిస్తే ఎక్స్ గ్రేషియా రూపాయలు ఐదు లక్షలు ఇవ్వాలి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని. ఆశాలకు ప్రమాద బీమా 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ ఉచితంగా ఇవ్వాలి ప్రభుత్వ సెలవులు




మెడికల్ లీవులు ఇవ్వాలి సంక్షేమ పథకాలు అన్ని అమలు చేయాలని ఈరోజు ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది అనంతరం డిఎంహెచ్వో గారికి వినతి ఇవ్వడం జరిగినది .ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ నాయకులు రాధా సువర్ణ. సునీత. నాగలక్ష్మి ఏఐటీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ కృష్ణారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల వార్షిక తనిఖీ నిర్వహణ



**మద్రిపాడు మర్చి 05నంది పత్రిక :** నాగినేని గుంట ప్రాథమిక పాఠశాల నందు మద్రిపాడు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో వార్షిక తనిఖీ నిర్వహించడమైనది.ఈ సందర్భంగా పాఠశాలకు సంబంధించిన అన్ని రికార్డులు సమగ్రంగా తనిఖీ చేయడం జరిగింది.ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలను,విద్యార్థుల్లోని సామర్థ్యాలను పరిశీలించడమైనది.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి తిరుపతయ్య మాట్లాడుతూ ఈ పాఠశాలలో అన్ని రికార్డులు సక్రమంగా నిర్వహిస్తున్నారని,విద్యార్థుల్లో సామర్థ్యాలు బాగున్నాయని,ఉపాధ్యాయుల పనితీరు ఎంతో చక్కగా ఉన్నదని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కదిరినాయుడు పల్లి క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు రవీంద్ర,టీ.ఎన్.పేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్,రిసోర్స్ పర్సన్ రాజేంద్రకుమార్,ఉపాధ్యాయులు మస్తాన్ భాష,అబ్దుల్ మునాఫ్,సీ.ఆర్.ఎం.టి లు తిరుపతయ్య,కస్తూరయ్య,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 16 నుండి ఏప్రిల్ 1 వ తేదీ వరకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ

**ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు**

**ఒక్క అవాంఛనీయ సంఘటన జరగకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి**

**పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, లైటింగ్ వంటి వసతులన్నీ సక్రమంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**కర్నూలు, నంది పత్రిక.....**ఈ నెల 16 నుండి ఏప్రిల్ 1 వ తేదీ వరకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ లో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని, ఒక్క అవాంఛనీయ సంఘటన కూడా జరగకుండా పకడ్బందీగా పరీక్షలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలన్నారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, విద్యార్థులు ఉదయం 9 గంటలకే సెంటర్లు చేరుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇన్విజిలేటర్లు, విద్యార్థులు ఎవరూ పరీక్షా కేంద్రం లోపలికి ఫోన్లు తీసుకురాకూడదన్నారు. ఎగ్జామినేషన్ సెంటర్ లలో పాత సామాన్లు లేకుండా గదులను శుభ్రంగా ఉంచాలని, విశాలంగా, మంచి గాలి, వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు. పిల్లలు కింద కూర్చుని పరీక్షలు రాసే పరిస్థితి ఉండకూడదని, అన్ని సెంటర్ లలో బెంచీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిఇఓ ను ఆదేశించారు. కింద కూర్చుని పరీక్షలు రాసే పరిస్థితి ఉండకూడదని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని కలెక్టర్ ఆదేశించారు. గదుల బయట హాల్ టికెట్ నంబర్లు స్పష్టంగా, పెద్ద అక్షరాలతో కనిపించేలా ప్రింట్ తీసి అతికించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ మరియు సిట్టింగ్ స్క్వాడ్స్ తనిఖీల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు ఉండాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం దగ్గర 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద వంద మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ షాప్ సెంటర్లు మూయించే విధంగా చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. 34 పోలీస్ స్టేషన్ లను స్టోరేజ్ పాయింట్ లుగా గుర్తించడం జరిగిందని, పరీక్ష సమయం పూర్తి కాగానే ఆన్సర్ షీట్ లు పోస్టాఫీస్ కి చేరే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.డిఈఓ సుధాకర్ మాట్లాడుతూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో రెగ్యులర్ కింద 33,796, ప్రైవేట్ కింద 1975 విద్యార్థులు మొత్తం 35,771 మంది హాజరు కానున్నారన్నారు. 160 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 8 కేంద్రాలను సమస్యాత్మక పరీక్ష కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని కలెక్టర్ కు వివరించారు.సమావేశంలో డి ఎమ్ హెచ్ ఓ డా.భాస్కర్ రాజు, డి పి ఓ భాస్కర్, డిటిసి శాంత కుమారి పాల్గొన్నారు.




# పోలీసులతో గస్తీ ముమ్మరం

విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఫుట్ పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేసే దిశగా పోలీసులు వినూత్న కార్యాచరణ చేపట్టారు. కేవలం పెట్రోలింగ్ వాహనాల గస్తీకే పరిమితం కాకుండా, ప్రజల మధ్యకు నేరుగా నడుచుకుంటూ వెళ్తూ 'మేమున్నం' అనే భరోసా కల్పించే విధంగా ఈ కొత్త విధానానికి శ్రీకారం చుట్టారు. ప్యాట్రోల్ కార్లు, బ్లూ కోల్ట్ సిబ్బంది తమ వాహనాలను నిలిపివేసి, నిత్యం ప్రజలతో మమేకమవుతూ జనసంచారం అధికంగా ఉండే ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు, బస్టాండ్‌లు, నివాస కాలనీలు, చిన్న చిన్న వీధుల్లో పోలీసులు కాలినడకన పర్యటిస్తూ క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తున్నారు. ప్రజలతో నేరుగా మాట్లాడి అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు. ప్రజల్లో భద్రతా భావనను పెంపొందించడం, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడం, అనుమానితులను తనిఖీ చేయడమే లక్ష్యంగా ఈ ఫుట్ పెట్రోలింగ్‌ను పోలీసులు సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. దీనివల్ల రాత్రి వేళల్లో సామాన్య ప్రజల్లో ధైర్యం పెరగడమే కాకుండా, నేరస్థుల్లో భయం కలుగుతోంది. క్షేత్రస్థాయిలో స్థానికులతో నేరుగా సంభాషించడం ద్వారా కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేస్తూ, నేర నియంత్రణకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు.

# మహిళల కోసం ప్రత్యేక యూరాలజీ కేంద్రం ప్రారంభం





**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏఐఎన్‌యూ బంజారాహిల్స్‌లో ఆల్-వుమెన్ ఓటీ ఆవిష్కరణ మహిళల ఆరోగ్య సాధికారతకు కీలక ముందడుగు : ఐపీఎస్ అధికారి శిఖా గోయల్**

హైదరాబాద్, నంది పత్రిక.....మహిళల యూరాలజీ ఆరోగ్య సమస్యలకు సమగ్ర, ప్రత్యేక వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో బంజారాహిల్స్‌లోని (ఏఐఎన్‌యూ) అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సెంటర్ ఫర్ ఫంక్షనల్ అండ్ ఫీమేల్ యూరాలజీ'ను ప్రారంభించింది. ఈ సందర్భంగా పూర్తిగా మహిళా వైద్య సిబ్బందితో నిర్వహించే ఆల్-వుమెన్ ఆపరేషన్ థియేటర్ (ఓటీ)'ను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐపీఎస్ అధికారి ఈ కార్యక్రమాన్ని మహిళల ఆరోగ్య సాధికారత దిశగా తీసుకున్న వినూత్న, అభినందనీయ చర్యగా పేర్కొన్నారు. మహిళల్లో మూత్ర అసంయమనం, పెల్విక్ ఆర్గన్ ప్రోలాప్స్, పునరావృత మూత్ర మార్గ ఇన్ఫెక్షన్లు, మూత్రాశయ నొప్పి వంటి సమస్యలు అధికంగా కనిపిస్తున్నప్పటికీ, సామాజిక సంకోచం, అవగాహన లోపం కారణంగా చాలామంది చికిత్సకు ముందుకు రావడం లేదని వైద్యులు తెలిపారు. ఈ సమస్యలకు సమగ్ర నిర్ధారణ, ఆధునిక చికిత్సలు ఒకే చోట అందించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కేంద్రంలో మూడు ముఖ్య విభాగాలు ఏర్పాటు చేశారు. పూర్తిగా మహిళా వైద్యులు, అనస్థీషియా నిపుణులు, నర్సులు, సాంకేతిక నిపుణులతో పనిచేసే ప్రత్యేక ఆపరేషన్ థియేటర్, శస్త్రచికిత్స అవసరం లేకుండా పెల్విక్ కండరాల బలపరిచే పునరావాస కార్యక్రమం, అలాగే మూత్రాశయ పనితీరును అంచనా వేసే యూరోడైనమిక్ పరీక్షల సదుపాయం అందుబాటులో ఉంచారు. గత ఐదేళ్లలో ఏఐఎన్‌యూ మహిళా యూరాలజీ బృందం 307 ప్రధాన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు. మూత్ర లీకేజ్, యూరినరీ ఫిస్టులాలు, సిస్టోసీల్స్, ఫీమేల్ యూరేత్రోప్లాస్టీ వంటి క్లిష్ట సమస్యలకు చికిత్స అందించిన అనుభవంతోనే ఈ ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సారికా పాండ్య మాట్లాడుతూ, మహిళలు తమ ఆరోగ్య సమస్యలను దాచిపెట్టకుండా ముందుకు రావాల్సిన అవసరం ఉందని, ఆధునిక సాంకేతికతతో సమగ్ర చికిత్సలు అందించేందుకు ఈ కేంద్రం తోడ్పడుతుందని తెలిపారు. కన్సల్టెంట్ డాక్టర్ దీప్తి సురేకా మాట్లాడుతూ, మహిళలు సంకోచం లేకుండా వైద్య సేవలు పొందేలా పూర్తి మహిళా సిబ్బందితో ఈ ఓటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువతుల నుంచి వృద్ధుల వరకు మహిళల యూరాలజీ సమస్యలకు రోగి-కేంద్రీకృత, సమగ్ర వైద్య సేవలు అందించడం ఈ కేంద్ర లక్ష్యమని నిర్వాహకులు వెల్లడించారు.

# పంట అధిక దిబడులకు రైతు శిక్షణ కార్యక్రమం

**- ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం**



కొత్తపల్లి - నంది పత్రిక: రబీ సీజన్లో రైతులకు పంట దిగుబడి మెరుగుపడడానికి అఖిలభారత శనగ పరిశోధన సమన్వయ పథకం కింద,ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, నంద్యాల వారిచే రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది గురువారం క్షేత్ర దినోత్సవన్నీ మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, నంద్యాల శాస్త్రవేత్తలు డాక్టర్ మంజునాథ్, డాక్టర్ నీలిమ, డాక్టర్ చైత్యన మాట్లాడుతూ ఎన్ బెగ్ 776, శనగరకాన్ని అధిక దిగుబడులు రావడానికి సరైన సమయంలో పంటను విత్తికోవాలన్నారు విత్తన శుద్ధి తప్పక చేసుకోవాలని తెలియజేశారు, ట్రైకోడెర్మావిరిడిని నెలలోనే వేసుకోవడం వల్ల నేల ద్వారా సంక్రమించే తెగులను నివారించవచ్చున్నారు ఏ వో మాట్లాడుతూ రైతులు మేలేన రకాలను ఎంచుకోవాలని, శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు రైతులకీ అనుగుణంగా కొత్త రకాలను అందిస్తున్నారాని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం, సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు, నారాయణ, గిరిజన రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహణ.



కేసముద్రం, మార్చి 05(నంది పత్రిక):పాఠ్యాంశాలతో పాటు విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు పెంపొందించాలనే లక్ష్యంతో సహా పాఠ్యాంశం అయిన ఎన్నికల నిర్వహణ పద్ధతిని విద్యార్థులకు తెలియజేసే కార్యక్రమంలో భాగంగా గురువారం మాక్ ఎలక్షన్ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎన్నికల నిర్వహణ తీరు, అభ్యర్థులు నామినేషన్ వేసే పద్ధతి మొదలుకొని ప్రచారం చేయుట, పోలింగ్ నిర్వహణ, ఎన్నికల కౌంటింగ్ మొదలగు అంశాలను ఒక క్రమ పద్ధతిలో నిర్వహించి, విద్యార్థులకు ఎన్నికల విధానాన్ని కళ్ళకు కట్టినట్టుగా నిర్వహించారు. ఈ మాక్ ఎలెక్షన్ లో అభ్యర్థులుగా జాటోత్ శివరాం, బొంపెల్లి శిరీష, ఎండి నఫియా అభ్యర్థులుగా పోటీలో నిలువగా, విద్యార్థులు స్వచ్ఛందంగా ఎన్నికల పద్ధతిలో పాల్గొని మొహమ్మద్ నఫియాను ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గెలుపొందిన అభ్యర్థి నఫియా కృతజ్ఞతలు తెలియజేస్తూ విద్యార్థులకు వారి యొక్క నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. ఎన్నికల నిర్వహించిన తీరు నిజ జీవితంలో జరిగే కార్యక్రమాలకు ఒక ప్రాక్టికల్ ఉదాహరణగా ఉంటుందని ప్రధాన ఉపాధ్యాయులు బి.రాజు అన్నారు. చేస్తూ నేర్చుకోవడం ద్వారా ఎప్పటికీ వాళ్ళ మదిలో నిలిచిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీవిద్య, శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఈ ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే లో మెరుగైన ఫలితాలు సాధించాలి

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



కర్నూలు, నంది పత్రిక... ....స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే లో గత ఏడాది వచ్చిన ర్యాంక్ కంటే ఈసారి మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో స్వచ్ఛ సర్వేక్షణ్ మార్గదర్శకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ లో నిర్దేశించిన 10 ఇండికేటర్ లలో భాగంగా విజిబుల్ క్లీన్లినెస్, శానిటేషన్, సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్, పారిశుధ్య సౌకర్యాలువాటర్ మేనేజ్మెంట్, ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ తదితర అంశాలను వంద శాతం సాధించాలని ప కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. పట్టణాలు, కర్నూలు నగరం లో శానిటేషన్ ను మరింత మెరుగుపరుచాలన్నారు. ప్రతి దుకాణం వద్ద తడి మరియు పొడి చెత్త కోసం రెండు వేర్వేరు డబ్బాలను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఇంటింటి చెత్త సేకరణ వంద శాతం జరిగేలా చూడాలన్నారు. ఫుట్‌పాత్ మరమ్మతులు, పట్టణ సుందరీకరణ పనులలో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగి రెడ్డి, ఆదోని మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్, గూడూరు మున్సిపల్ కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



మద్రిపాడు మార్చి 05నంది పత్రిక : టీ.ఎన్.పేట ఉన్నత పాఠశాలలోని పదవ తరగతికి పరీక్షలకు హాజరు కాబోతున్న విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయుడు సుబ్బారావు అభ్యర్థన మేరకు వారి స్నేహితుడు సీతారామపురం మండలానికి చెందిన కుర్రా రత్నయ్య యాదవ్ పరీక్షకు అవసరమగు ప్యాడ్లు,పెన్నులు తదితర సామాగ్రిని పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి తిరుపతయ్య మాట్లాడుతూ అన్ని దానాలలో కన్నా విద్యాదానం చాలా గొప్పదని,విద్యకు ఖర్చుపెట్టిన ధనం ఎప్పటికీ వృథా కాదని,దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్,సీనియర్ ఉపాధ్యాయులు కాలిబ్,రిసోర్స్ పర్సన్ రాజేంద్రకుమార్, సీ.ఆర్.ఎం.టి కస్తూరయ్య,దాత మిత్రబృందం నరేష్,రాజేంద్ర,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టాదార్ పాసు పుస్తకాలు జారీ పక్రియను వేగవంతం చేసి పెండింగ్ లేకుండా నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**

భీమవరం( పెంటపాడు) : బ్యూరో చీఫ్ మార్చి 5, నంది పత్రిక. రైతులకు పంపిణీ చేయవలసిన పట్టాదారు పాసు పుస్తకాలను ఎటువంటి తప్పులు లేకుండా సమగ్రంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా రైతులకు అందజేయాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి** గురువారం పెంటపాడు మండలం ఆకుతీగలపాడు గ్రామ పంచాయితీని జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ నెలలో రైతులకు పంపిణీ చేయవలసిన పట్టాదారు పాసు పుస్తకములలో ఉన్న వివరాలను స్వయంగా పరిశీలించారు. రికార్డుల్లో ఉన్న భూమి వివరాలు, రీ సర్వే డేటా, ఆధార్ సీడింగ్, పంటల నమోదు, వారసత్వ మార్పులు వంటి అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వివరాల్లో ఎలాంటి తేడాలు లేకుండా ఖచ్చితత్వంతో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు కార్యాలయాలు చుట్టూ తిరగకుండా పెండింగ్ లో ఉన్నవన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి రైతుకు సమయానికి పట్టాదారు పాసు పుస్తకాలు అందజేయాలని రెవెన్యూ సర్వే పంచాయతీ సిబ్బందిని సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అభ్యంతరాలు లేదా ఫిర్యాదులు వచ్చినట్లయితే వెంటనే విచారణ చేసి పరిష్కరించాలని అన్నారు. రైతుల భూ పరిరక్షణలో పట్టాదారు పాసు పుస్తకం కీలకమైన పత్రం కావడంతో నిర్లక్ష్యం చేయరాదని హెచ్చరించారు. ఈ సందర్భంగా రైతులతో కూడా మాట్లాడి రైతులు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. భూ రికార్డులు సక్రమంగా ఉంటేనే రైతులకు రుణాలు, పంటల భీమా, సబ్సిడీలు సులభంగా లభిస్తాయని అన్నారు. ఈ సందర్భంలో భీమవరం ఆర్డీవో మరియు తాడేపల్లిగూడెం ఇంచార్జ్ ఆర్డీవో కె .ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిప్యూటీ తహహసిల్దార్ సీతారత్నం, మండల సర్వే అధికారి దీప్తి లాస్య, విఆర్వో లవకుమార్, వీఆర్ఏ సాయిరాం, రైతులు, తదితరుపాల్గొన్నారు.



# గొర్రెలకాపారులకు తీవ్ర విషాదం

**చెరువు పల్లె చెరువు లో 80 గొర్రెలు మృతి**



బనగానపల్లె మార్చి 5 నందుపత్రిక నీటికోసం చెరువు లో దిగిన గొర్రెలు ఒకదానిపై ఒకటి పడి 80 గొర్రెలు మృత్యు వాత పడ్డాయి. దింతో గొర్రెల కాపారులు దిక్కుతోచని స్థితి లో పడ్డారు. ఈ విషాద సంఘటన బనగానపల్లె మండల పరిధిలోని చెరువు పల్లె గ్రామ చెరువు లో గురువారం చోటు చేసుకుంది. బేతంచెర్ల మండలం బుగ్గానిపల్లె గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు నగేష్, ఆంజనేయులు గొర్రెలను నందవరం గ్రామంలో మేత కోసం తరలిస్తుండగా చెరుపల్లె గ్రామం వద్ద గుంతలో నీళ్లు త్రాగడానికి వెళ్లిన గొర్రెలు ఒకదానిపై ఒకటి పడి 80 గొర్రెలు మృతి చెందాయి. ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెల కాపారులు కోరుచున్నారు.

# శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంకు రూ. 1,00000 చందా



బనగానపల్లె మార్చి 5నందిపత్రిక నందవరంశ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్ధానం కు తిరుపతి జిల్లా, వడమాల పేట మండలం, బేరివానికందిరీగ గ్రామ వాస్తవ్యులు మందాడి మణి ధర్మపత్ని రాధ వారి కుమార్తె బ్రిశీదా వారి కుటుంబ సభ్యులు గురువారం ఆలయ అభివృద్ధి కొరకు రూ. 1,00,000 చందాను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి ,ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక పండితులకు అందచేశారు.

# దండి మార్చ్ 2.0 ను విజయవంతం చేయండి..

# డాక్టర్ ఎం ఎస్ ఇమ్మానియేల్.

వెలుగోడు మార్చి05 నంది పత్రిక : మార్చి 12వ తేదీ వైబ్రెంట్స్ ఆఫ్ కలాం ఆర్గనేషన్ లో రాష్ట్రవ్యాప్తంగా జరుగు దండి మార్చ్ 2.0 లో భాగంగా శ్రీశైలం నియోజకవర్గం వెలుగోడు మండల కేంద్రంలో జరుగు దండి మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లిటిల్ ఏంజిల్స్ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎంఎఫ్ ఇమ్మానియేల్ మరియు దండి మార్చ్ ఉమ్మడి కర్నూలు జిల్లాల జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రాజన్న లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రోజురోజుకు పెరిగిపోతున్న డ్రగ్స్ మాదకద్రవ్యాలను పూర్తిగా నివారించాలనే ముఖ్య ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ సౌజన్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, కళాశాలల విద్యార్థులు, మేధావులు, స్వచ్ఛంద సేవ సంఘాల నాయకులు కార్యకర్తలు అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. 12వ తేదీ ఉదయం ఏడు గంటల నుండి ఈ ర్యాలీ లిటిల్ ఏంజెల్ పాఠశాల నుండి ప్రారంభమై గాంధీ విగ్రహం, ఆర్టీసీ బస్టాండ్, పొట్టి శ్రీరాములు సెంటర్ మీదుగా పాత బస్టాండ్ వరకు అక్కడనుండి లిటిల్ ఏంజిల్స్ పాఠశాలకు చేరుకుంటుందన్నారు. లిటిల్ ఏంజెల్స్ పాఠశాలలో ఏర్పాటుచేసిన వేదికపై నుండి మేధావులు విద్యార్థులకు యువతకు మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నివారణకు, మరియు డ్రగ్స్ బారిన పడకుండా, డ్రగ్స్ నివారణ కు విలువైన సందేశాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు కావున అందరూ పాల్గొని డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం తమ వంతు పాత్ర పోషిస్తారని ఆశిస్తున్నాం. అనంతరం దండి మార్చ్ సంబంధించిన పోస్టర్లను పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్, నూరుల్ అమీన్,ఫిరోజ్, సలీం, రవి, వెంకటేశ్వర్లు, మాలిక్, శ్యామల, చంద్రకళ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆశా వర్కర్లకు పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలి.

### సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు.

కేసముద్రం, మార్చి 05(నంది పత్రిక):తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం కేసముద్రం మున్సిపల్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే సందర్భంగా సమావేశం నిర్వహించగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొని మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్ కింద దేశ వ్యాప్తంగా 10 లక్షల మంది 20 సంవత్సరాల నుండి ఆశ వర్కర్లుగా, చాలీ చాలని వేతనాలతో విధులు నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో బాలింతలు, గర్భిణీ స్త్రీలకు, ప్రజారోగ్య వ్యవస్థకు ఆశ వర్కర్లే వెన్నుముక లాగా వివిధ అనారోగ్య కారణాల బారిన పడిన వారందరికీ సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడు గంటలకే సబ్ సెంటర్లకు వెళ్లి, గ్రామాలలో, వీధులలో సర్వే నిర్వహించి మళ్లీ రాత్రి కూడా డెలివరీ కేసులను ప్రభుత్వ దవాఖానలకు తీసుకువెళుతున్న ఆశా వర్కర్లకు గత రెండు నెలల నుండి వేతనాలు రాక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వివిధ సెంటర్లో పని చేస్తున్న ఆశ వర్కర్లకు కొద్ది మందికే వేతనాలు పడ్డాయని మిగతా ఆశ వర్కర్లకు వేతనాలు ఎందుకు పడలేదని అధికారులను ప్రశ్నించారు. 2025 మార్చి 11న పార్లమెంటులో అడిగిన ఒక ప్రశ్నకు లికిత పూర్వక సమాధానంలో ఆశ వర్కర్లకు పారితోషికాలు పెంచినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రి పేర్కొన్నట్లు తెలిపారు. నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదని, తక్షణమే పెంచిన వేతనాలు ఇవ్వాలని ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత, స్థిర కనీస వేతనం నెలకు రూ.26 వేల వేతనం ఇవ్వాలని, రూ.20 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని, పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, ప్రతి ఆశ కార్యకర్తకు ప్రతి నెల 5వ తారీకు లోపు వేతనాలు చెల్లించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు (అనుబంధం)



కేసముద్రం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా కొండేటి విజయ, కార్యదర్శి పందుల ఉపేంద్ర, కోశాధికారి దారం సుజాత, ఉపాధ్యక్షులు గద్దల కోమల, ముకిడి సుజాత, సహాయ కార్యదర్శిలుగా కాలేపాక అలీమా, పంజాల అమృత, దయ్యాల పుష్పలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా స్వరూప, అనిత, నాగమణి, సరిత, సువర్ణ, శారద, జ్యోతి, అలిమ, లావణ్య, మల్లీశ్వరి, దేవేంద్ర, సునీత, జ్యోతి, శిరీష, స్పందన, పద్మ లను ఎన్నుకున్నారు.

# స్కాలర్షిప్ పరీక్షలో నందవరం విద్యార్థుల ప్రతిభ



బనగానపల్లె మార్చి 5నందిపత్రిక 2025 డిసెంబర్ నెలలో జరిగిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష లో నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరచి స్కాలర్షిప్ కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు గురువారం తెలిపారు. వీరిలో 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులు జె. లక్ష్మీ మానస ఎం యాస్మిన్ ఎన్. చెన్నకేశవ పి. ఫరూక్ వలి ఎ. సుజిత్ కుమార్ ఆర్. హుసేన్ బాష ఆరుగురు విజయం సాధించారు వీరు సాధించిన విజయానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాసులు అభినందనలు తెలిపారు అలాగే ప్రోత్సాహం అందించిన పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణ కుమార్ బాబు పూజారి శ్రీనివాసులు, హుసేనయ్య రామగోవిందయ్య లక్ష్మీనారాయణమ్మ ,జయమ్మ రామచంద్రారెడ్డి, శివశంకర రెడ్డి, వరకుమార్ మునీర్ అహ్మద్ రంగనాయకులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# మార్చి 8న నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలి





### జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 5 నంది పత్రిక కలెక్టరేట్‌లోని ఛాంబర్ నందు గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భీమవరం విష్ణు కాలేజీలో నిర్వహించనున్న జిల్లా స్థాయి కార్యక్రమం ఏర్పాట్లపై స్త్రీ,శిశు సంక్షేమం, డి.ఆర్.డి.ఏ, మెప్మా, విద్యాశాఖ, కార్మిక శాఖ తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయా నియోజకవర్గాల శాసనసభ్యుల సూచనల మేరకు కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో వివిధ రంగాలలో విశేష ప్రతిభ కనబరిచిన మహిళలను గుర్తించి సన్మానించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా వ్యాపార, విద్య, ఉపాధి, క్రీడా, సేవా రంగాలలో విశేష కృషి చేసిన మహిళలకు వేదికపై గౌరవ సత్కారం నిర్వహించాలని తెలిపారు. అలాగే వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా మహిళలకు అందిన ఆర్థిక సహాయం ద్వారా వారు సాధించిన ప్రగతికి సంబంధించిన వివరాలను సేకరించి కార్యక్రమంలో ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. మహిళలు స్వయం ఉపాధి యూనిట్ల ద్వారా తయారు చేస్తున్న ఉత్పత్తులను కార్యక్రమం ప్రాంగణంలో స్టాళ్ల రూపంలో ఏర్పాటు చేసి ప్రదర్శించాలని ఆదేశించారు. కార్యక్రమాన్ని ఆకర్షణీయంగా నిర్వహించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. సమావేశం ప్రాంగణంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. కార్యక్రమానికి హాజరయ్యే మహిళలకు త్రాగునీరు, అల్పాహారం, పారిశుధ్య నిర్వహణ వంటి మౌలిక సదుపాయాలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమకూర్చాలని సంబంధిత శాఖ అధికారులకు స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి డి.శ్రీలక్ష్మి, డి.ఆర్.డి.ఏ పిడి ఎం.ఎస్.ఎస్.వేణుగోపాల్, జిల్లా విద్యాశాఖ అధికారి ఈ.నారాయణ, ఎల్.డి.ఎం నాగేంద్రప్రసాద్, కార్మిక శాఖ అధికారి ఎ.లక్ష్మి, సిపిఓ శివ పార్వతి, మెప్మా ఎఓ హెప్సిబా, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు..

# శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన.





కేసముద్రం, మార్చి 05(నంది పత్రిక):మండలం లోని గాంధీనగర్ గ్రామంలో గురువారం శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి స్థానిక సర్పంచ్ భూక్య శంకర్ నాయక్ దంపతులు, వార్డు సభ్యులు గురువారం శంకుస్థాపన చేశారు. గ్రామ సర్పంచ్ భూక్య శంకర్ నాయక్ స్వంత వ్యవసాయ భూమిలో నిర్మించే అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని భగవంతుడిని వేడుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అజ్మీర లచ్చు,గుగులోతు బిచ్చు,భూక్య లక్ష్మణ్, , బానోతు లాల్ సింగ్ ,అజ్మీర శక్రు నాయక్, భూక్య శ్రీరామ్, బోడకుంట్ల సత్యనారాయణ, ఎర్రం శెట్టి రాజయ్య, బోడకుంట్ల సుధాకర్ ,పాయిలి వీర సోమయ్య, అజ్మీర చంద్రు, భూక్య లాలు ,భూక్య సేవ్య, బానోత్ మోహన్, బానోత్ బాలాజీ, బానోతు బాలు, బానోతు లాల్మా, బానోత్ రంగా,, భూక్య దేవ, భూక్య రాజు ,దొంగరి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 6 నకేంద్ర ప్రభుత్వ వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వెభినార్:జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 5 నంది పత్రిక వ్యవసాయ రంగ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన కార్యక్రమాల అమలు రోడ్‌మ్యాప్‌పై చర్చించేందుకు భారత ప్రభుత్వ వ్యవసాయ & రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ మార్చి 06, శుక్రవారం ఉదయం 10:00 గంటల నుండి వర్చువల్ విధానంలో "వ్యవసాయం మరియు గ్రామీణ పరివర్తన" అంశంపై బడ్జెట్ అనంతర వెబినార్ నిర్వహించనుంది. ఈ వెబినార్ ప్రారంభ సెషన్‌లో ప్రధానమంత్రి ప్రసంగించినట్లు తెలిపారు. అనంతరం వ్యవసాయ రంగానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ప్రత్యేక సెషన్‌లు నిర్వహించబడతాయన్నారు. ముఖ్యంగా ఎఐ ఆధారిత డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వ్యవసాయం కోసం, వ్యవసాయ అటవీ వ్యవస్థల ప్రోత్సాహం, ఉద్యానవన అభివృద్ధి, వ్యవసాయం మరియు గ్రామీణ జీవనోపాధి బలోపేతం వంటి అంశాలపై చర్చలు ఉంటాయన్నారు. మొత్తం ఎనిమిది సెషన్‌లతో వెబినార్ కొనసాగుతుందని, మొదటి సెషన్ వ్యవసాయ రంగంపై సమగ్ర దృష్టి సాధించేలా చర్చ ఉంటుందన్నారు. మిగతా సెషన్స్ లో వ్యవసాయ రంగంలోని ప్రత్యేక విభాగాలను కవర్ చేయడం జరుగుతుందన్నారు. ఉదయం 10:00 గంటల నుండి ప్రధానమంత్రి ప్రసంగం అన్ని సెషన్‌ల లింక్‌లలో ప్రత్యక్ష ప్రసారం అవుతుందని తెలిపారు. ఈ వెబినార్ లో ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘాలు, సహకార సభ్యులు, రైతులు, ఇతర వాటాదారులు పెద్ద ఎత్తున పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అవసరమైన చోట వెబినార్‌ను వీక్షించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# బంగారు కుటుంబాలకు అండగా నిలవండి.

### పి 4 జాబ్ మేళా కు విశేష స్పందన.

### కమిషనర్ ఎన్.మౌర్య.




తిరుపతి బ్యూరో చీఫ్ మార్చి 5 నంది పత్రిక బంగారు కుటుంబాలకు మార్గదర్శులు అండగా నిలవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. గురువారం జీవకోనలోని విశ్వం స్కూల్ నందు నగరపాలక సంస్థ, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళాను కమిషనర్ ఎన్.మౌర్య ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని బంగారు కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మార్చేందుకు మార్గదర్శులు ముందుకు వచ్చి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగానే ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సహకారంతో జాబ్ మేళా నిర్వహించామని తెలిపారు. ఈ మేళా కు సుమారు 300మంది హాజరు కాగా అందులో 200 మంది బంగారు కుటుంబాల వారు ఉన్నారని తెలిపారు. 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉన్న వారికి పలు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించానున్నారని తెలిపారు. మంచి కంపెనీ లు అర్హులైన వారికి యాజమాన్యాలు అవకాశాలు కల్పిస్తున్నాయని తెలిపారు. మూడు రోజుల పాటి ఈ జాబ్ మేళా జరుగుతుందని తెలిపారు. అర్హులైన వారు ఈ జాబ్ మేళా లో పాల్గొని ఉద్యోగాలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ శారదా దేవి, ప్రయివేట్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు విశ్వనాథ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ, రెవిన్యూ అధికారి రవి, సచివాలయం కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

### టెన్త్ విద్యార్థులకు శుభవార్త

ఏపీలో పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసీ తీపి కబురు చెప్పింది. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. హాల్ టికెట్ చూపిస్తే.. ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేలా వెసులుబాటు కల్పించింది. పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ బస్సుల్లో విద్యార్థులు ఈ సదుపాయాన్ని పొందవచ్చు. ఈ నెల 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పదోతరగతి పరీక్షలు జరగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 6.42 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో పరీక్షలు జరిగే రోజుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతించాలని, తగినన్ని ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి ఆర్టీసీ ఎండీ ఆదేశాలు జారీ చేశారు.

# ఘనంగా సైన్స్ ఫెయిర్ దినోత్సవం



నంద్యాల ప్రతినిధి. మార్చి 05 . (నంది పత్రిక ):నంద్యాల పట్టణం వైయస్సార్ నగర్ లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవసియా విద్యాలయ హాస్టల్ నందు విద్యార్థినీ విద్యార్థులు సైన్స్ ఫెయిర్ దినోత్సవ సందర్భంగా ఎన్ ఎస్ సి బి ఏ వి నందు నిర్వహించే సైన్స్ ఫెయిర్ (వైజ్ఞానిక ప్రదర్శన) విద్యార్థులలో సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం మరియు పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించే అద్భుతమైన వేదిక. ఇది ప్రాజెక్టులు, నమూనాలు మరియు ప్రయోగాల ద్వారా సైన్స్ అంశాలను ఆచరణాత్మకంగా నేర్చుకోవడానికి, సమస్యలకు పరిష్కారాలను కనుగొనడానికి మరియు వాటిని ప్రదర్శించడానికి తోడ్పడుతుంది ప్రతి విద్యార్థి మేధాస్తుకు పదును పెట్టారు. విద్యార్థిని విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే విధంగా కొత్త పరికరాలకు రూపకల్పన చేస్తూ వాటి విధివిధానాలను సైన్స్ ఫెయిర్ నందు ప్రదర్శించారు ఎన్ఎస్సి బిఏవి బుడగ జంగాల పిల్లలు విద్యార్థిని, విద్యార్థులు విద్యలోనే కాదు అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉన్నారని హాస్టల్ నిర్వాకుడు గడ్డం సుబ్బరాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది హాస్టల్ వార్డెన్ నాగలక్ష్మి, టీచర్లు సౌజన్య, రాధా, లక్ష్మీదేవి విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజా పిర్యాదులను సత్వరమే పరిష్కరించండి.

### పురమిత్ర పిర్యాదులను పరిశీలించిన కమిషనర్ ఎన్. మౌర్య.



తిరుపతి బ్యూరో చీఫ్ మార్చి 5 నంది పత్రిక ప్రజా పిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. పురమిత్ర యాప్ ద్వారా ప్రజల నుండి వచ్చిన పిర్యాదులను అధికారులతో కలసి గురువారం కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పిర్యాదులు అందిన వెంటనే ఆయా వార్డు అధికారులు పిర్యాడుదారుడితో కలసి పరిశీలించి సమస్య పరిష్కరించాలని తెలిపారు. పరిష్కారం కాని వాటిని ఉన్నతధికారుల దృష్టికి తీసుకువస్తే సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెత్త కుప్పలు తొలగించాలని, కాలువల్లో చెత్త తియ్యాలని, డ్రైనేజి కాలువలు వేయాలని, సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారని వాటిని పరిశీలించామని, ప్రణాళికలు సిద్ధిపేట చేసి పరిష్కరిస్తామని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, రెవిన్యూ అధికారి సేతుమాదవ్, డి.ఈ.లు లలిత, శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

నంది పత్రిక
శుక్రవారం 06 - 03 -2026

# భూసేకరణ, పరిహార పంపిణీ ప్రక్రియను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలి..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప బ్యూరో చీఫ్, మార్చి 5 : నంది పత్రిక జాతీయ రహదారుల విస్తరణ, సోలార్ పార్కుల ఏర్పాటు కోసం చేపట్టిన భూసేకరణ, పరిహార పంపిణీ ప్రక్రియలను పెండింగ్ లేకుండా.. పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర రాజధాని నుండి రాష్ట్ర రెవెన్యూ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్, రాష్ట్ర భూ పరిపాలనా శాఖ (సీసీఎల్ఏ) ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మితో కలిసి.. నేషనల్ హైవేల విస్తరణ, నిర్మాణం కోసం భూసేకరణ చేసినప్పుడు, భూ యజమానులకు చెల్లించే పరిహారానికి (ఆర్బిట్రేషన్) సంబంధించి సంబంధిత జిల్లాల కలెక్టర్లు, జేసీ లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరితో పాటు.. జేసీ డా. నిధి మీనా హాజరయ్యారు. విసి ముగిసిన అనంతరం రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సీసీఎల్ఏ ముఖ్య కార్యదర్శి వారి సూచనల మేరకు.. జిల్లాలో చేపట్టిన అన్ని రకాల భూసేకరణ పనులను వేగవంతం చేయాలన్నారు. దేశంలో రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయన్నారు. జాతీయ రహదారులు, ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటు కోసం అధికారులు భూసేకరణ చేసినప్పుడు, భూ యజమానులకు పరిహారం చెల్లించే ప్రక్రియలో భాగంగా భూసేకరణ కారణంగా భూ యజమానులు ఎదుర్కొనే నష్టాలకు పరిహారం చెల్లించడం, భూసేకరణ తర్వాత భూ యజమానులకు నిర్వహణ భత్యం చెల్లించడం, భూసేకరణ కారణంగా ప్రభావితమైన భూ యజమానులకు పరిహారం చెల్లింపునకు గల అర్హతలను రెవెన్యూ యంత్రాంగం అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా చేపట్టాలన్నారు. జిల్లా పరిధిలో ప్రభుత్వ, ప్రయివేటు, అటవీ శాఖకు చెందిన పలు భూములను కొనుగోలు చేసి.. భూములు కోల్పోయినవారికి పరిహారం కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు. జాతీయ రహదారులు, రైల్వే లైన్ల నిర్మాణం, వాటి అభివృద్ధికి అదనంగా చేపడుతున్న భూసేకరణ పనులను వేగవంతం చేయడం జరుగుతోందన్నారు. రోడ్డు విస్తరణ, నెడ్ క్యాప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎనర్జీ ప్రాజెక్టు పనులకు సంబంధించిన ప్రతిపాదనలు, అనుమతులకు సంబంధించిన ఫైళ్లను రెవెన్యూ అధికారులు వేగవంతం చేయాలన్నారు. ఇంకా ఇంకనూ పెండింగ్ లోవున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ విసి కార్యక్రమంలో కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి ల్యాండ్ సర్వే శాఖ అధికారులు, సంబంది సెక్షన్ సూపరింటెండెంట్లు, రెవెన్యూ అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకునకు నూతన ముఖ్యకార్యనిర్వహణాధికారిగా కొమ్మ శివలీల

కర్నూలు నంది పత్రిక... ముఖ్యకార్యనిర్వహణాధికారి అయిన రామాంజనేయులు నుండి పదవీ భాద్యతలను స్వీకరించినారు. భాద్యతలు స్వీకరించిన అనంతరం కె. శివలీల తనను ముఖ్యకార్య నిర్వహణాధికారిగా నియమించినందులకు గాను బ్యాంకు పర్సన్ ఇంచార్జి కమిటీ ఛైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి కి మరియు పాలకవర్గమునకు కృతజ్ఞతలు తెలిపినారు. తదుపరి ఉద్యోగులతో మాట్లాడుతూ, ముందుగా బ్యాంకు 2025-26 ఆర్థిక సంవత్సరమునకు బ్యాంకును మరింత అభివృద్ధి పథములో నడపాలని ఇందుకు గాను అందరు ఉద్యోగుల సహాయ సహకారములు అందించాలని తెలియచేసినారు. బ్యాంకు అభివృద్ధికి అందరు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా నిరర్ధక ఆస్తులు తగ్గించడములో ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపినారు. మొండి బకాయిల ఋణ వసూళ్ళు వేగవంతము చేసి బ్యాంకు యొక్క ఆర్థికస్థితిని మరింత బలోపేతం చేయాలని తెలియచేసినారు. జిల్లాలో రైతులు మరియు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆర్థిక సేవలు అందించడములో కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కీలకపాత్ర పోషించాలని తెలియచేసినారు. అలాగే ఉమ్మడి కర్నూలు జిల్లా నందలి ఉన్న జిల్లా సహకార శాఖాధిపతులు, బ్యాంకు ఉద్యోగులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘముల అధ్యక్షులు, సహకార సంఘ సి.ఇ.ఓల సమన్వయంతో బ్యాంకును మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఇందుమూలముగా తెలియజేస్తున్నాను.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు

## మహిళా సాధికారత మహిళలు, పిల్లల భద్రతపై ప్రత్యేక వీడియోల ప్రదర్శన.

కర్నూలు నంది పత్రిక..... అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మహిళలు మరియు విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో మహిళా సాధికారత మరియు మహిళల భద్రతకు సంబంధించిన ప్రత్యేక వీడియోలను ప్రదర్శిస్తున్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పోలీసు అధికారులు ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాఠశాలలు, కళాశాలలో విద్యార్థినులకు మహిళల సాధికారత మహిళల పిల్లల భద్రతపై ప్రత్యేక వీడియోలు ప్రదర్శన చేశారు. మహిళల హక్కులు, భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థినులు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. అలాగే డయల్ 112, డయల్ 1098, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెం. 1930 వంటి అత్యవసర సేవల గురించి కూడా అవగాహన కల్పించారు. మహిళల పై జరిగే వేధింపులు, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాల నివారణపై విద్యార్థులకు సూచనలు చేశారు.





# ఖర్చు కోట్లలో- పెనాల్టీ వేలల్లో

బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 5: ఖర్చు చేసింది మాత్రం కోట్లలో కానీ పెనాల్టీ వేసింది మాత్రం వేళల్లో మాత్రమే! ఇంతకు ఉపాధి పనులకు సంబంధించి అధికారులు ప్రకటించిన లెక్కలు సరైనవేనా? అన్న అనుమానం తలెత్తుతూ ఉంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జాతీయ ఉపాధి హామీ పనులకు సంబంధించి 10.15 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు అధికారులు ప్రకటించారు. గ్రామాలలో సామాజిక తనిఖీలు నిర్వహించిన అనంతరం గురువారం బండి ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో 19వ సామాజిక తనిఖీలకు సంబంధించి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గాయత్రి అధ్యక్షతన జరుగగా ఇందులో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ తో పాటు జిల్లా విజిలెన్స్ అధికారులు పరమేష్ రెడ్డితో పాటు సామాజిక తనిఖీ బృందం చంద్రమోహన్ సురేష్, పెద్దాయ సంజన రవికుమార్ తదితరులు పాల్గొన్నారు అధికారులు పేర్కొన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించి జరిగిన పనులలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి ఏ మేరకు పనులు జరిగాయి, జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించి ఏ మేరకు పనులు జరిగాయి అనే విషయాన్ని అధికారులు ప్రకటించలేదు. కేవలం 10.15 కోట్ల రూపాయల మేరకు ఖర్చు చేశామని అధికారులు ప్రకటించారు సామాజిక బృందం గుర్తించిన అంశాల మేరకు టెక్నికల్ అసిస్టెంట్లకు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇంజనీరింగ్ కన్సాలేటెంట్ కు అందరికీ కలిపి 34 262 రూపాయల పెనాల్టీ విధించినట్లు అధికారులు ప్రకటించారు. ఈ మేరకు మండల ప్రజాపరిషత్ కార్యాలయం నుండి గురువారం మధ్యాహ్నం ఎంపీడీవో గాయత్రి పేరిట ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రకటన తప్పులతడకగా ఉండటంతో ఈ విషయాన్ని ఎంపీ డివో గాయత్రి దృష్టికి తీసుకొని వస్తే, ఈ ప్రకటనతో తనకు ఏమాత్రం సంబంధం లేదని చెప్పుకొచ్చారు. బండి ఆత్మకూరు మండలంలో పెద్దదేవలాపురం, భోజనం,, సంత జుటూరు, పరమటూరు,నారాయణపురం, చిన్నదేవలాపురం, లింగాపురం, గాలి చెన్నయ్యపాలెం,సింగవరం, సోమయాజుల పల్లె,పార్లపల్లె, ఏ కోడూరు,బి కోడూరు, ఈర్నపాడు, కడమల కాలువ, వెంగళ్రెడ్డిపేట గ్రామాలు ఉన్నాయి. అన్ని గ్రామాలలో ప్రతి సంవత్సరం కూలీలు ఉపాధి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఒక్కొక్క గ్రామానికి ఒక ఫీల్డ్ అసిస్టెంట్ తో పాటు టెక్నికల్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ కన్సల్టెంట్ తో పాటు అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కూడా విధులను నిర్వహిస్తూ ఉన్నారు. గ్రామాలలో తప్పుడు రికార్డులను సృష్టించి కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ పనుల్లో బాగా వెనుకేసుకున్నారని అప్పట్లోనే విమర్శలు వినవచ్చాయి. కోట్ల రూపాయలు పనులు జరిగాయని అధికారులు పేర్కొంటున్నప్పటికీ ఏ శాఖకు ఏ మేరకు ఎంత ఖర్చు చేశారు అన్న విషయాలను పంచాయతీ శాఖ అధికారులు కానీ ఉపాధి హామీ అధికారులు కానీ ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉంది. పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఏ మేరకు పనులు చేపట్టారు అన్న విషయంపై పంచాయతీరాజ్ అధికారిని చరవాణి ద్వారా సంప్రదిస్తే ఆయన స్పందించలేదు. కోట్ల రూపాయలను ఖర్చు చేశారని అధికారులు పేర్కొంటూ, పెనాల్టీని మాత్రం నామమాత్రంగా వేసి తమ పని సరి అంటూ చేతులు దులుపుకున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

# పిల్లల్లో ఆలోచనశక్తిని పెంపొందించే వినూత్న బోధన రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత బండి పరిమళ జ్యోతి

కాశినాయన మార్చి 5 (నంది పత్రిక):కడప జిల్లా,కాశి నాయన మండలం రెడ్డి కొటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత ఉపాధ్యాయురాలు బండి పరిమళ జ్యోతి విద్యార్థులకు వినూత్న పద్ధతిలో బోధిస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నారు. పిల్లల్లో ఆలోచనశక్తి, సృజనాత్మకత పెంపొందించేందుకు ఆమె కథల ద్వారా పాఠాలు చెబుతూ ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నారు. ఇటీవల విద్యార్థులకు కుందేలు, నక్క, సింహం పాత్రలతో కూడిన ఆసక్తికర కథను నాటిక రూపంలో ప్రదర్శింపజేశారు. విద్యార్థుల ముఖాలకు ఆ జంతువుల ఆకారంలో ప్లాస్టిక్ మాస్కులు ధరింపజేసి కథను సజీవంగా చూపించారు. కథలో భాగంగా కుందేలు, నక్క బావ పెళ్లికి వెళ్తుండగా దాహం వేసి నీళ్లు తాగేందుకు వెళ్లిన సందర్భంలో సింహం పొడుపు కథలు



అడిగే విధంగా కథను వివరించారు. ఆ పొడుపు కథలకు తెలివిగా సమాధానాలు చెప్పిన కుందేలుకు సింహం నీళ్లు తాగేందుకు అనుమతి ఇచ్చే విధంగా కథ ముగుస్తుంది. ఈ విధంగా కథల ద్వారా బోధించడం వల్ల పిల్లల్లో చురుకుదనం, ఆలోచనా విధానం మరియు సమస్యలకు సమాధానం కనుగొనే నైపుణ్యం పెరుగుతుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. చిన్నారులకు విద్యను సరదాగా అందించడంలో ఈ తరహా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీతగా గుర్తింపు పొందిన బండి పరిమళ జ్యోతి వంటి ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధి కోసం ఇలాంటి సృజనాత్మక పద్ధతులను అనుసరించడం అభినందనీయమని స్థానికులు తెలిపారు. పిల్లల్లో విలువలు, తెలివితేటలు పెంపొందించేందుకు ఇలాంటి కథా కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

## అమెరికా మరో దుస్సాహసం

పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నడుమ అమెరికా భారీ అణు సామర్థ్యం గల క్షిపణి పరీక్ష నిర్వహించడం ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. అమెరికా సైన్యం కాలిఫోర్నియా తీరంలో ఉన్న వాండెన్‌బర్గ్ స్పేస్ ఫోర్స్ బేస్ నుంచి శక్తిమంతమైన మినిట్‌మ్యాన్-3 ను విజయవంతంగా ప్రయోగించింది. ఈ పరీక్షను అమెరికా సాధారణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిందని అధికారులు వెల్లడించారు. ఈ క్షిపణి పరీక్ష సాంటా బార్బరా సమీపంలోని వాండెన్‌బర్గ్ స్పేస్ ఫోర్స్ బేస్ నుంచి నిర్వహించారు. ఈ ప్రయోగంలో నిరాయుధ రాకెట్‌ను ఉపయోగించినట్లు అమెరికా అధికారులు తెలిపారు. ప్రయోగించిన క్షిపణి పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న మార్షల్ ఐస్ ల్యాండ్ సమీపంలోని లక్ష్యాన్ని కచ్చితంగా తాకినట్లు అమెరికా స్పేస్ ఫోర్స్ వెల్లడించింది. మినిట్‌మ్యాన్-3 క్షిపణి అమెరికా రక్షణ వ్యవస్థలో కీలక భాగమని అధికారులు తెలిపారు. ఈ క్షిపణి అణు వార్‌హెడ్‌లను మోసుకెళ్లగల సామర్థ్యం కలిగి ఉంటుంది. రెండో ప్రపంచ యుద్ధ సమయం లో హిరోషిమాపై పడేసిన అణుబాంబుల కంటే 20 రెట్లు శక్తివంతమైన వార్‌హెడ్‌లను మోయగల క్షిపణి అని అధికారులు చెబుతున్నారు. అమెరికా ఎయిర్‌ఫోర్స్ ప్రకారం.. ఈ పరీక్ష పూర్తిగా రక్షణాత్మక ప్రయోజనాల కోసం

నిర్వహించిందని అధికారులు తెలిపారు. క్షిపణి వ్యవస్థ కచ్చితత్వం, ప్రభావం, సిద్ధంగా ఉండే చర్యలను పరీక్షించడం ప్రధాన లక్ష్యమని అధికారులు వివరించారు. అలాగే వివిధ మిషన్ ప్రొఫైల్స్ ద్వారా మినిట్‌మ్యాన్-3 వ్యవస్థ పనితీరును మెరుగుపరచడానికి ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమెరికా భూమి ఆధారిత అణు దాడి వ్యవస్థ సిద్ధతను నిర్ధారించుకోవడమే ఈ పరీక్ష ముఖ్య ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు. అంతర్జాతీయ భద్రతా పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో రక్షణ వ్యవస్థలు ఎప్పుడూ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# వేర్ హౌస్ గోడౌన్ పరిశీలించిన అధికారులు.



శిరివెళ్ల :-(నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని రాజానగరం గ్రామంలో గల ఒక వేర్ హౌస్ గోడౌన్ ను మండల స్థాయి అధికారులు గురువారం పరిశీలించారు. జిల్లాస్థాయి అధికారులకు గ్రామంలో ఉన్న గోడౌన్ పై ఫిర్యాదు చేయగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహసిల్దార్ ఐ. విజయశ్రీ ,ఎంపీడీవో సి శివమల్లేశ్వరప్ప, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సి. రాఘవేంద్ర కుమార్ , డిప్యూటీ ఎంపీడీవో అశ్విన్ కుమార్, వీఆర్వో కృష్ణయ్య తదితర అధికారులు రాజానగరం గ్రామంలోని వేర్ హౌస్ గోడౌన్ లోపలికి వెళ్లి పరిశీలించారు. అనంతరం గోడౌన్ సమీపంలోని ప్రజలను సైతం విచారించారు. గోడౌన్ మెయింటనెన్స్ వివరాలు మరియు సమీప నివాస కుటుంబాలను విచారించి నివేదిక జిల్లా అధికారులకు పంపుతున్నట్లు శిరివెళ్ల మండల అధికారులు తెలియజేశారు.



# క్షయ రహిత సమాజాన్ని నిర్మూలిద్దాం

## - వైద్యాధికారి దీపా నాగవేణి, టీబీ సూపర్వైజర్ రవికుమార్

కొత్తపల్లి - నంది పత్రిక: క్షయ రహిత సమాజాన్ని నిర్మూలిద్దామని వైద్యాధికారి దీపా నాగవేణి టీబీ సూపర్వైజర్ చెరుకు రవికుమార్ తెలిపారు. గురువారం మండలంలోని దుద్యాల గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో భాగంగా కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ క్షయ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి అన్నారు. క్షయ రహిత సమాజాన్ని నిర్మించడం ప్రతి ఒక్కరి బాధ్యతని పిలుపు నిచ్చారు.15 రోజుల నుంచి దగ్గు జ్వరం ఆకలి మందగించడం బరువు తగ్గిపోవడం నీరసం వంటి లక్షణాలు ఉన్నప్పుడు దగ్గర్లో ఉండే ఆరోగ్య కేంద్రాలలో గళ్ళ మరియు ఛాతి ఎక్స్ -రే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం వ్యాధి అనుమానితులకు ఆత్మకూరు ఆరోగ్య కేంద్రం నందు ట్రూ నాట్ పరికరంతో మూడు వేల విలువైన గళ్ళ నమూనా పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామాలలో ఉన్న ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి శాంతి హెల్త్ అసిస్టెంట్ త్రివేణి, విమల, 104 సిబ్బంది హరి,రఫీ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పన్నులు తప్పకుండా చెల్లించాలి

## - ఎంపిడిఓ మేరీ

కొత్తపల్లి - నంది పత్రిక: గ్రామాలలోని ఇళ్లు కలిగిన ప్రతి ఒక్కరు తప్పకుండా ఇంటిపన్ను చెల్లించాలని ఎంపీడీఓ మేరి సూచించారు. గురువారం మండలంలోని దుద్యాల గ్రామంలో పన్నుల వసూలు కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు పన్నుల చెల్లింపుపై అవగామన కలిపించారు. ప్రజలు ఇళ్లు, కులాయి, కాలీస్థలం పన్నులు. తప్పకుండా చెల్లించాలన్నారు. పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహాయపడాలన్నారు. పన్నులు వసూలు చేసే సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు.

**పౌష్టికాహారం క్రమం తప్పకుండా ఇవ్వాలి.** అంగన్వాడీ సెంటర్లలో ఉండే ప్రతి చిన్నారికి అంగన్వాడీ సిబ్బంది క్రమం తప్పకుండా పౌష్టికాహారం ఇవ్వాలని ఎంపీడీఓ మేరి సూచించారు. మండలంలోని జి.వీరాపురం గ్రామం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ముందుగా చిన్నారుల, గర్భవతుల, బాలింతలకు చెందిన హాజరుపట్టికను పరిశీలించారు. పౌష్టికాహారం, గుడ్లు, బాలమృతం, ఇతరత్ర అన్నింటికి సంబందించిన రిజిస్టర్లు పక్కాగా నిర్వర్తించాలన్నారు. ఆమె వెంట ఏపీఓ విమలమ్మ, పంచాయతీ కార్యదర్శి అనుష ఉన్నారు.





# ఇంటర్‌లో మాల్ ప్రాక్టీస్‌కు ఐదుగురు పట్టివేత

రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి . గురువారం ఇంటర్ మొదటి సంవత్సరం జ్యూలజీ , హిస్టరీ పరీక్షలు జరిగాయి . ఈ పరీక్షలో 5 గురు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్ చేస్తూ పట్టుబడ్డారు. పెద్దపల్లి జిల్లాలో ముగ్గురు, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలో ఒక్కొక్కరు చొప్పున పట్టుబడ్డారని అధికారులు వివరించారు. గురువారం నాటి పరీక్షలో మొత్తం 4,29,600 మంది విద్యార్థులకు గాను 4,17,656 మంది హాజరయ్యారు. 11,944 మంది గైర్హాజరయ్యారని పరీక్షల అధికారులు వివరించారు.

# ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి





## ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి

**నంది పత్రిక -ప్యాపిలి** ఈనెల 9వ తేదీన డోన్ మండలం కొత్తబుర్జు గ్రామంలో నిర్వహించనున్న నూతన పట్టాదారుల పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు విచ్చేస్తున్న సందర్భంగా, డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి శనివారం ప్యాపిలి మండలంలోని వెంగళంపల్లి గ్రామంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, కార్యకర్తలు మరియు నాయకులతో ఆయన ముఖాముఖి చర్చించారు. ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు మన ప్రాంతానికి వస్తుండటం శుభపరిణామమని, రైతులందరికీ కొత్త పాస్ పుస్తకాలు అందించే ఈ కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. వెంగళంపల్లి చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు, రైతులు మరియు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ముఖ్యమంత్రి సభను దిగ్విజయం చేయాలని కోరారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, భూ హక్కుల విషయంలో రైతులకు పూర్తి భరోసా కల్పించేందుకే ఈ పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేపట్టినట్లు ఆయన వివరించారు.“ముఖ్యమంత్రి మన నియోజకవర్గానికి రావడం మనందరికీ గర్వకారణం. ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఖాజా పీర్,శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, సుదర్శన్, ప్రసాద్ రెడ్డి, శంకర్, రాంబాబు, రమేష్, సత్యం, రాజశేఖర్, సుంకన్న స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పేరు మార్పుపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు



**కొత్తపల్లి – నంది పత్రిక :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై ఏపీఓ విమలమ్మ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ఎర్రమఠం, నందికుంట గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు టెక్నికల్ అసిస్టెంట్లు నిర్వహించారు. ఉపాధి హామీ పథకం పేరును వీబీజీ రాంజీ చట్టం అని పేరు మార్చడంపై ప్రజల్లో అపోహలు నెలకొన్నాయని తెలిపారు. అయితే 100 రోజుల నుంచి 125 రోజుల పనిదినాలకు ఉపాధి కల్పించడం పెంచారాని, వంద రోజులు పూర్తిఅయిన శ్రామిక కుటుంబాలను సన్మానిస్తారని, మార్పుపై అపోహలు వద్దని ప్రజలకు తెలిపారు. రెండవ వారంలో భాగంగా శ్రామికుల హక్కుల పట్ల ప్రతిజ్ఞరూపంలో ప్రజలకు తెలియజేయుట వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఎవ్వరు అపోహలు పెట్టుకోవద్దని రైతులకు, శ్రామికుల కుటుంబాలకు ఈచట్టం తోడ్పాటు నిస్తుందని అవగాహన కల్పించారు. ‘ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ మజహర్, ఫీల్డ్ అసిస్టెంట్ స్వాములు, అరుణ్ కుమార్లు పాల్గొన్నారు.

# చెర్వుపల్లె చెఱువులో పడి 80 గొర్రెలు మృతి. గొర్రెల పెంపకం దార్లకు అపార నష్టం



**బేతంచెర్ల మార్చి 5 ( నంది పత్రిక ).** గురువారం బేతంచర్ల మండలం బుగ్గాని పల్లె గ్రామానికి చెందిన 80 గొర్రెలు,బనగానపల్లె మండలం చెరువు పల్లె దగ్గర గల చెరువులో నీరు త్రాగుటకు పోయిన గొర్రెల మందలో 80 గొర్రెలు, నీటిలో ఒకదానిపై ఒకటి పడి మృతి చెందాయి. ఈ విషయం తెలుసుకున్న డోన్ మాజీ శాసన సభ్యురాలు గౌరవనీయులు కోట్ల సుజాతమ్మ హుటాహుటిన సంఘటన స్థలం చెరువు పల్లె గ్రామానికి చేరుకొని, రైతులను ఓదార్చి సంబంధిత అధికారులను గొర్రెల మృతితో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా త్వరతగతిన నష్టపరిహారం ఇప్పించాలని కోరారు.ప్రభుత్వం ద్వారా సాయం అందేటట్లు మాట్లాడుతామని సుజాతమ్మ గొర్రెల రైతులకు హామీ ఇచ్చారు.



# బద్వేల్‌లో ఏపీ ఎన్‌జీఓస్ మహిళా విభాగం నూతన కమిటీ ఎన్నిక



**బద్వేల్, మార్చి 5 (నంది పత్రిక ):** బద్వేల్ తాలూకాలో ఏపీ ఎన్‌జీఓస్ అసోసియేషన్ మహిళా విభాగానికి నూతన కమిటీని ఏర్పాటు చేశారు. రాష్ట్ర అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ అలపర్తి విద్యాసాగర్, జేఏసీ కన్వీనర్ మరియు ఏపీ ఎన్‌జీఓస్ ప్రధాన కార్యదర్శి డి. వెంకటరమణ, జిల్లా అధ్యక్షులు జేఏసీ చైర్మన్ బలపనూరి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి పి. నిత్య పూజయ్య ఆదేశాల మేరకు ఈ కమిటీ ఏర్పాటు చేయబడింది.బద్వేల్ తాలూకా అధ్యక్షులు టీ. నరసింహారెడ్డి, కార్యదర్శి వి. శివరామిరెడ్డి, గౌరవ అధ్యక్షులు సాదు వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ బి. వెంగయ్య ఆధ్వర్యంలో మహిళా విభాగం నూతన కమిటీని ఎన్నిక చేశారు.నూతన కమిటీలో చైర్మన్‌గా ఎన్. లక్ష్మీ నరసమ్మ (మెడికల్ & హెల్త్) ఎన్నికయ్యారు. కో–చైర్మన్లుగా పి. నాగమ్మ, కే. నాగలక్షుమ్మ, టి. నిర్మల్ (మెడికల్ & హెల్త్) బాధ్యతలు స్వీకరించారు. కన్వీనర్‌గా టీ.వి.ఎస్. వైష్ణవి (రెవెన్యూ శాఖ) ఎంపికయ్యారు.కో–కన్వీనర్లుగా వి. సుబ్బలక్ష్మి (రెవెన్యూ శాఖ), ఎస్. బీబీ (మెడికల్ & హెల్త్), బి. కమలాక్షి (సొసైటీ బిల్డింగ్), విజయ, మహిళా పోలీస్ ఎల్. మీనా ఎన్నికయ్యారు. ట్రెజరర్‌గా ఎం. వెంకటలక్ష్మి (మెడికల్ & హెల్త్), ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్.కే. అఖిలభాను (మెడికల్ & హెల్త్) ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వి. జనార్దన్ రావు, ఎస్. శ్రీరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# పన్ను బకాయిదారులపై చట్టపరమైన చర్యలు తప్పవు డీడీఓ వెంకట శేషయ్య హెచ్చరిక



**పోరుమామిళ్ల, మార్చి 5( నంది పత్రిక ):** పంచాయతీలకు సంబంధించిన ఆస్తి పన్ను సహా ఇతర పన్నులను ప్రజలు వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో బకాయిదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బద్వేల్ డివిజనల్ డెవలప్మెంట్ అధికారి (డీడీఓ) వెంకట శేషయ్య హెచ్చరించారు.గురువారం మండలంలోని పోరుమామిళ్ల, రంగసముద్రం పంచాయతీలలో నిర్వహించిన ప్రత్యేక పన్ను వసూలు డ్రైవ్‌ను ఆయన పరిశీలించారు. పలుచోట్ల బకాయిదారులతో మాట్లాడి వెంటనే పన్నులు చెల్లించేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు పంచాయతీకి చెల్లించాల్సిన ఇంటి పన్ను, నీటి పన్ను మరియు ఇతర పన్నులను తప్పనిసరిగా చెల్లించాలని సూచించారు. ప్రభుత్వం ఈ నెల 10వ తేదీలోపు 100 శాతం పన్ను వసూళ్లను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించిందని తెలిపారు.పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ ప్రతిరోజూ దీనిపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తూ అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారని వెల్లడించారు. పంచాయతీ అభివృద్ధి అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పన్ను వసూళ్లను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.పన్నులను ఆన్లైన్ ద్వారా మాత్రమే చెల్లించాలని ప్రజలకు సూచించారు. ఇంటి నుంచే పన్నులు చెల్లించడంతో పాటు రసీదులు కూడా పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి, ఇన్‌చార్జ్ ఈవో కాసిం పీరా తదితరులు పాల్గొన్నారు.

# కే ఈ సీ లో వికలాంగుల సాధికారతపై అవగాహన



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక ) మార్చి 5 :** కుప్పం ఇంజనీరింగ్ కళాశాల ( అటనామస్) లోని ఇంటర్నల్ క్వాలిటీ అష్యూరెన్స్ సెల్ ఆధ్వర్యంలో వికలాంగుల సాధికారత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖలోని వికలాంగుల సాధికారత విభాగంకు చెందిన కమిషనర్ గా పనిచేస్తున్న ఎస్ గోవిందరాజ్ కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ... వికలాంగులకు సమాన అవకాశాలు కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ సంస్థలు, విద్యాసంస్థలు కలిసి వికలాంగులకు అనుకూలమైన వాతావరణం, సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్, పి ఆర్ ఓ ప్రవీణ్ కుమార్, ఎన్జీవోలు, సామాజిక కార్యకర్తలు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ ను పరామర్శించిన ఎంపీ శబరి



**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి5:** నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ శబరి ఆత్మకూరు మాజీ సర్పంచ్ అక్తర్ బి ని పరామర్శించారు. హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మాజీ సర్పంచ్ మోమిన్ అక్తర్బి కి మేజర్ సర్జరీ జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎంపీ శబరి గురువారం హైదరాబాద్ చేరుకొని ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి అక్త ర్ బి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానాకు స్వయానా తల్లి అయిన అక్తర్ బి త్వరగా కోలుకోవాలని ఎంపీ శబరి ఆకాంక్షించి మోమిన్ షబానాకు మనోధైర్యం కల్పించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ... మాండ్ర శివానందరెడ్డి



**జూపాడుబంగ్లా: మార్చి: 5 (నంది పత్రిక )** మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి ఆహ్వానం మేరకు కర్నూలు పట్టణంలోని జి. ఆర్.సి. ఫంక్షన్ హాల్ నందు జరిగిన గుండ్రెడ్డి మోహన్ రెడ్డి సోదరుని కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాండ్ర శివానందరెడ్డి, మాండ్ర ఉమాదేవి, మాండ్ర లింగారెడ్డి, మాండ్ర సురేందర్ రెడ్డి నూతన దంపతులను ఆశీర్వదిస్తూ పిల్లాపాపలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని వారు దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ ఎన్‌ఎంయు వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ పి.రామ్మోహన్ రావు 21వ వర్ధంతి సభ



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక) ఫిబ్రవరి 5 :** కుప్పం మండల పరిధిలో ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు, కార్మిక ఆశాజ్యోతి,రాజీవ్ రత్న అవార్డు గ్రహీత స్వర్గీయ పి.రామ్మోహన్ రావు 21వ వర్ధంతి మహాసభను కుప్పం డిపో నందు డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ యం.జి.ప్రసాద్, డిపో కార్యదర్శి ఈ.జయపాల్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వర్గీయ పి.రామ్మోహన్ రావు మంచికి, మానవత్వానికి మారు పేరుగా నిలిచి అందరి హృదయాలలో చెరగని ముద్ర వేశారని, ఆర్టీసీ ఉద్యోగులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, ఆర్టీసీ చరిత్రలోనే ప్రతి ఆరు నెలలకు ఒక ఆటోమేటిక్ డి. ఏ ను ప్రవేశపెట్టారన్నారు 2003 సంవత్సరంలో స్వర్గీయ పి.రామ్మోహన్ రావు ఇండిపెండెంట్ యూనియన్ స్థాపించి 38 సంవత్సరాల పాటు ప్రధాన కార్యదర్శి గా అనేక వీరోచితమైన, విజయవంతమైన ఉద్యమాలు నడిపి చివరికి స్వర్గస్తులైనారని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు రాజీవ్ రత్న అవార్డు తో సత్కరించింది.ఈ కార్యక్రమంలో నవీన్,మొగిలీశ్వర్, దిలీప్, సుభాన్, నోమురాజు,నాయక్, శ్రావణ,యం.సి.నాయక్,యన్.ఆర్.రాజ, ఎల్లుస్వామి, నారాయణ,విజయ్, శ్రీనివాసులు, ఖలీల్,బి.జి.నాయక్, జగన్నాథం‘పాల్గొన్నారు.

# ప్రతిష్ఠాత్మకంగా జనగణన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి




**భీమవరం బ్యూరో చీప్, మార్చి 5, నంది పత్రిక** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న జనగణన 2027ను జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సూచించారు.భీమవరం కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న మొదటి దశ “గృహాల జాబితా మరియు గృహ వసతుల గణన” శిక్షణా కార్యక్రమం మూడవ రోజు ఆయన పాల్గొని శిక్షణ తీరును పరిశీలించారు. అధికారులు వివిధ అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని, సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు.జనగణన2027 దేశంలో నిర్వహించబడనున్న మొదటి డిజిటల్ జనగణనగా ఉండనుందని తెలిపారు. గణకులు స్మార్ట్‌ఫోన్లలో ప్రత్యేక మొబైల్ యాప్‌ల ద్వారా సమాచారాన్ని సేకరిస్తారని, వెబ్ పోర్టల్ ద్వారా స్వీయ నమోదు చేసుకునే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. మూడు రోజుల శిక్షణలో జనగణన నిర్వహణ విధానం, కాలపట్టిక, అమలు వ్యూహం, బ్లాక్‌ల ఏర్పాటు, గ్రామ సరిహద్దుల నిర్ణయం, గ్రామపట్టణ రిజిస్టర్లు, లేఅవుట్ మ్యాప్‌లు మరియు డిస్ట్రిక్ట్ సెంసస్ హ్యాండ్‌బుక్ తయారీపై అధికారులకు మార్గదర్శకత్వం అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ బి.రమాదేవి, సెన్సస్ అధికారులు సోను యాదవ్, తరుణ్ హట్కర్, దేవేంద్ర నాయక్, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు

# టైరు పేలి బోల్తాబడ్డ ఆటో 10 మందికి గాయాలు, క్షతగాత్రులకు అండగా నిలిచిన డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి



**అట్లూరు మార్చి 5 (నంది పత్రిక ):** కడప జిల్లాలోని అట్లూరు మండలం లింగాలకుంట క్రాస్ వద్ద గురువారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న ఒక ఆటో టైరు ఆకస్మికంగా పేలడంతో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న సుమారు పది మంది తీవ్రంగా గాయపడ్డారు.ఇదే సమయంలో కడపకు వెళ్తున్న డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి ప్రమాదాన్ని గమనించి వెంటనే స్పందించారు. సేవాభావంతో ముందుకు వచ్చిన ఆయన, తన వాహనంలోనే కొంతమంది క్షతగాత్రులను హుటాహుటిన బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మిగిలిన గాయపడిన వారిని మరో ఆటోలో వెంటనే ఆసుపత్రికి చేర్చేలా తన బృందంతో చర్యలు తీసుకున్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణ వైద్యసేవలు అందేలా బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.అత్యవసర సమయంలో స్పందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన సూర్యనారాయణ రెడ్డి సేవాభావాన్ని స్థానికులు అభినందిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ఉగాది తరువాత రైతుల నుండి రబి సీజన్ ధాన్యం కొనుగోలుకు అధికారులు పటిష్ట కార్యాచరణ సిద్ధం చెయ్యాలి.

**రబి ధాన్యం సేకరణకు అవసరమయ్యే గోనె సంచులను రైస్ మిల్లర్స్ సిద్ధం చేసుకోవాలి.**

**జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి.**

**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 5 నంది పత్రిక** కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు గురువారం పౌర సరఫరాలు, వ్యవసాయ, సహకార, రవాణా శాఖలు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులతో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రబి పంట ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల మార్చి 20 తర్వాత రైతుల నుండి ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. రైతు సేవా కేంద్రాలలో అవసరమైన సిబ్బందిని నియమించి వారికి శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. గత ఖరీఫ్ లో సరఫరా చేసిన గోని సంచులు రీకన్సిలేషన్ చేసి రిపోర్ట్ సమర్పించాలని డిసిఓని ఆదేశించారు. 20వ తేదీ తరువాత తాడేపల్లిగూడెం పరిసర మండలాలలో వరి కోతలు ప్రారంభము కానున్న దృష్ట్యా తాడేపల్లిగూడెం, పెంటపాడు, తణుకు, గణపవరం మండలాలలో ఈకేవైసి నూరు పూర్తి చేయాలన్నారు. తేమ శాతం కొలిచే యంత్రాలను 20వ తేదీ లోపు క్యాలిబ్రేషన్ పూర్తి చేయాలన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని తరలించే రైస్ మిల్లులతో మ్యాపింగ్ చేసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రతి రైస్ మిల్లును సందర్శించి కాటాల స్టాంపింగ్ కాల పరిమితిని తనిఖీ చేయాలని లీగల్ మెట్రాలజీ అధికారిని ఆదేశించారు. ధాన్యం రవాణా చేసే వాహనాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని రవాణా శాఖ అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జడ్.వెంకటేశ్వరరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎన్.సరోజ, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ ఎండి ఇబ్రహీం, జిల్లా సహకార శాఖ అధికారి మురళీకృష్ణ, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సామంతపూడి శ్రీరామరాజు, తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.



# కేసముద్రం మండల ప్రెస్ క్లబ్ ఎన్నిక.

**అధ్యక్షుడిగా ఎసల్ల సత్యనారాయణ,**

**ప్రధాన కార్యదర్శిగా గందసిరి యాకాంబ్రం ఎన్నిక.**





**కేసముద్రం, మార్చి 05(నంది పత్రిక):**కేసముద్రం మండలంలో పనిచేస్తున్న పత్రిక విలేకరులు కలిసి నూతన ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ ప్రెస్ క్లబ్ కు అధ్యక్షుడిగా వార్త దినపత్రికలో పనిచేస్తున్న సీనియర్ రిపోర్టర్ ఎసల్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా పీపుల్స్ డైరీ పత్రికలో పనిచేస్తున్న గందసిరి యాకాంబ్రం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎసల్ల సత్యనారాయణ మాట్లాడుతూ నిస్వార్థంతో, ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకుంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా పనిచేస్తున్న కలం మిత్రుల సమస్యలు పరిష్కరించడానికి ముందుంటానని, అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పాత్రికేయ మిత్రుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఇన్ని సంవత్సరాలుగా లేని ప్రెస్ క్లబ్ నిర్మాణంలో సహకరించిన ప్రతి ఒక్క పాత్రికేయ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు నంది పత్రిక విలేఖరి కూన శ్రీను, తొవ్వ పత్రిక విలేఖరి గాజుల రవి, ప్రాజపక్షం విలేఖరి జన్ను శ్రీను, ప్రజాజ్యోతి విలేఖరి తాడూరి ఉమేష్, తరంగాలు పత్రిక విలేఖరి మిట్టగడుపుల మహేందర్, మంద విక్రమ్, నేటి ధాత్రి విలేఖరి కందుకూరి రాజు చారి, మన ప్రగతి విలేఖరి వంశీకృష్ణ, టిజి24 విలేఖరి కాసు సతీష్, జనంసాక్షి విలేఖరి బాల, మన తెలంగాణ విలేఖరి కిరణ్, నిజం విలేఖరి భాస్కర్ పాల్గొన్నారు.



# ప్రకృతి వైపరీత్యాల్లో రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

**- ఇన్‌పుట్ సబ్సిడీ హెక్టారుకు రూ.25 వేలకు పెంచిన ఘనత మా ప్రభుత్వానిదే**

**- పంటల భీమాలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది**

**- అరకు కాఫీ తోటల్లో 'కాఫీ బెర్రీ బోరర్' వ్యాధిపై తక్షణ చర్యలు...రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు**

**- మండలిలో సభ్యుల ప్రశ్నలకు సమాధానమిచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**అమరావతి, బ్యూరో చీఫ్ మార్చి 5: నంది పత్రిక** ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ రూపంలో ప్రభుత్వం సహాయం అందిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో ఇటీవల సంభవించిన ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించడం,అరకులో కాఫీ తోటల నష్టంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను మంత్రి శాసన మండలిలో వివరించారు. నష్టపోయిన ప్రాంతాల్లో వ్యవసాయ శాఖ అధికారులు ఫీల్డ్ స్థాయిలో పంట నష్టాన్ని వారం రోజుల్లో అంచనా వేసి నివేదికలు సిద్ధం చేశారని, ఆ నివేదికల ఆధారంగా అర్హులైన రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందచేశామని మంత్రి పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సహాయాన్ని త్వరితగతిన అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

**ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీపై ప్రభుత్వం చర్యలు** రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ రూపంలో సహాయం అందిస్తున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గతంలో 2014 వరకు పత్తి, వేరుశెనగ, వరి, చెరుకు పంటలకు హెక్టారుకు రూ.12,000 ఇన్‌పుట్ సబ్సిడీని అందించేసేవారని, 2014 లో తెదేపా ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం చంద్రబాబు రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ మొత్తాన్ని హెక్టారుకు రూ.17,000కు పెంచినట్లు వివరించారు. అయితే గత వైసీపీ పాలనలో ఆ మొత్తాన్ని తిరిగి రూ.12,000కు తగ్గించారని మంత్రి పేర్కొన్నారు. 2024 లో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక బుడమేరు వరదల సమయంలో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఆలోచించి హెక్టారుకు రూ.25,000 వరకు నష్టపరిహారం పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. బుడమేరు వరదల అనంతరం కేవలం వారం రోజుల్లోనే సర్వే పూర్తి చేసి సుమారు రూ.370 కోట్ల నష్టపరిహారాన్ని రైతులకు అందించామని చెప్పారు. రాష్ట్ర చరిత్రలో రైతులతో పాటు కౌలు రైతులకు కూడా నష్టపరిహారం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని మంత్రి స్పష్టం చేశారు. ఇటీవల సంభవించిన తుఫాన్లకు సంబంధించి కూడా ప్రభుత్వం వెంటనే స్పందించి ఇప్పటికే రూ.25 కోట్లు, రూ.34 కోట్లు, రూ.310 కోట్ల వరకు రైతులకు నష్టపరిహారం చెల్లించిందని తెలిపారు. ఇటీవల వచ్చిన మొందా తుఫాన్‌కు సంబంధించిన నష్టాల సర్వే పూర్తయిందని, కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కూడా నష్టపరిహారం అందజేస్తుందని మంత్రి పేర్కొన్నారు.

**పంటల భీమా వ్యవస్థపై వివరణ** పంటల భీమా విషయంలో గత ప్రభుత్వ విధానం వల్ల రైతులకు ఇబ్బందులు తలెత్తాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి పసల్ భీమా యోజనలో దేశంలోని అనేక రాష్ట్రాలు భాగస్వామ్యం అయినప్పటికీ, గత ప్రభుత్వం ఉచిత భీమా పేరుతో వేరే విధానాన్ని తీసుకువచ్చిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం స్వయంగా ఇన్సూరెన్స్ కంపెనీ ఏర్పాటు చేయాలని ప్రయత్నించిందని, కేంద్ర ప్రభుత్వం ఆ విధానం సాధ్యం కాదని సూచించిందని చెప్పారు. ఐదేళ్ల కాలంలో ఒక ఏడాది మాత్రమే రైతులకు భీమా అందించబడిందని, అనంతరం కేంద్రంతో కలిసినప్పటికీ వైసీపీ ప్రభుత్వం తన వాటాగా చెల్లించాల్సిన సుమారు రూ.2000 కోట్లను మూడు సంవత్సరాల పాటు చెల్లించకపోవడంతో పోర్టల్ కూడా తెరవలేకపోయిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పౌరసరఫరాలు, వ్యవసాయ, ఆర్థిక శాఖల మంత్రులతో సబ్ కమిటీ ఏర్పాటు చేసి పాత విధానాన్ని పునరుద్ధరించామని చెప్పారు. ప్రస్తుతం కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి మళ్లీ పంటల భీమా పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి వివరించారు.

**అరకు కాఫీ తోటలపై వ్యాధి నియంత్రణ చర్యలు** అరకు కాఫీ దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేశారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. అరకు ప్రాంతంలోని కాఫీ తోటల్లో కాఫీ బెర్రీ బోరర్ వ్యాధి పరిమిత స్థాయిలో మాత్రమే గుర్తించబడిందని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలో మొత్తం సుమారు 1.03 లక్షల హెక్టార్లలో కాఫీ సాగు జరుగుతుండగా, కేవలం 60.8 హెక్టార్లలో మాత్రమే ఈ వ్యాధి ప్రభావం కనిపించిందని తెలిపారు. సమస్య గుర్తించిన వెంటనే ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టి శాస్త్రవేత్తలు, అధికారులు, కాఫీ బోర్డు ప్రతినిధులతో కలిసి పర్యవేక్షణ ప్రారంభించిందని చెప్పారు. వ్యాధికి గురైన 152 ఎకరాల్లోని 20,617 కిలోల కాఫీ కాయలను గుంతలు తవ్వి పాతిపెట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 530 మంది కూలీలు, ఉద్యాన, వ్యవసాయ శాఖ విద్యార్థులు మరియు ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు. నష్టపోయిన 81 మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీగా రూ.7,23,825 ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు. అరకు కాఫీ బ్రాండ్‌కు ఎలాంటి నష్టం కలగకుండా ప్రభుత్వం అప్రమత్తంగా చర్యలు తీసుకుంటుందని, ఎక్కడైనా వ్యాధి కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని మంత్రి సభ్యులకు విజ్ఞప్తి చేశారు

# ఆక్వా షాపులు తనిఖీలు చేయాలి

**ఆక్వా రైతులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ పొందాలి**

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**



**భీమవరం: బ్యూరో చీఫ్ మార్చి 5, నంది పత్రిక** జిల్లాలోని ఆక్వా రైతుల సమస్యలపై జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి గురువారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో మత్స్యశాఖ, తూనికలుకొలతలు, కమర్షియల్ టాక్స్, ఎంపెడ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 16న ఆక్వా రైతుల సంఘం ఇచ్చిన దరఖాస్తుపై ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఆక్వా రైతులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ పొందాలని, అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ సబ్సిడీ, ఫీడ్ ధరల పెంపు, అమెరికన్ టాక్స్ అంశం, నాసిరకం సీడ్ సమస్యలపై అధికారులతో చర్చించారు. జిల్లాలోని ఆక్వా షాపులను మత్స్యశాఖ, ఎంపెడ, డ్రగ్స్ కంట్రోల్ శాఖల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. నాసిరకం సీడ్ కారణంగా వ్యాప్తి చెందుతున్న ఈహెచ్‌పి వ్యాధి నిర్ధారణ కోసం ఆక్వా చెరువుల నుండి శాంపిల్స్ సేకరించి వాటిని కాకినాడలోని "భారత మత్స్య సాంకేతిక సంఘం" (రా×ఖీ)లో పరీక్షించి నివేదిక సమర్పించాలని జిల్లా మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. అలాగే సీడ్ ధరల పెంపుపై జిల్లాలోని ఆక్వా షాప్ డీలర్స్ అసోసియేషన్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.వి.ప్రసాద్, ఎంపెడ డిప్యూటీ డైరెక్టర్ గోపాల్ ఆనంద్, ఎఫ్‌డీఓ వివేక్, తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి లక్ష్యాలను సాధించాలి





**రుణాల మంజూరుతో పాటు యూనిట్ల స్థాపన జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి**

**బ్యాంకు లింకేజి రుణాల మంజూరుపై డిఆర్డిఏ, డ్వామా, బ్యాంకు అధికారులతో కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్ష**

**ఏలూరు, బ్యూరో చీఫ్ మార్చి , 5** : జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి రుణ లక్ష్యాలను ఈనెలాఖులోగా పూర్తిగా సాధించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి, స్త్రీ నిధి రుణాలు, యూనిట్ల స్థాపన, తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు 1398. 24 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజి రుణాల మంజూరు లక్ష్యం కాగా, ఇంతవరకు 1242. 48 కోట్ల రూపాయలు మంజూరు చేసారని, మిగిలిన 155. 76 కోట్ల రూపాయల రుణాలను ఈనెలాఖరులోగా మంజూరు చేసేలా బ్యాంకర్లతో సమన్వయము చేసుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాలు తాము కోరే రుణాలకు సంబంధించి తమ సూక్ష్మ రుణ ప్రణాళికలను బ్యాంకులకు త్వరితగతిన అందించేలా చూడాలని, బ్యాంకర్లు వాటిని పరిశీలించి రుణాలను త్వరితగతిన రుణాలు మంజూరు చేసేలా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు బ్యాంకర్లతో సమన్వయము చేసుకోవాలన్నారు. రుణాలు పొందిన సంఘాలు యూనిట్లను త్వరితగతిన ఏర్పాటుచేసేలా వారికి అవసరమైన సూచనలు, సాంకేతిక సహాయ సహకారాలు అందించాలన్నారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే రుణాలు మంజూరు చేయాలనీ కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. సమావేశంలో డిఆర్డిఏ పిడి విజయలక్ష్మి , ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భాను ప్రతాప్, మెప్మా పీడీ రాజా బాబు, లీడ్ బ్యాంకు అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాధవరెడ్డి మృతి బాధాకరం మాజీ ఎమ్మెల్యే శిల్పా

**మహానంది,మార్చి 05 (నంది పత్రిక):–** వ్యవసాయంలో ఎప్పటికప్పుడు నూతన పద్ధతులు పాటిస్తూ తోటి రైతులకు ఆదర్శంగా నిలిచిన మాధవరెడ్డి ఆకాలమరణం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి సొంత పనిమీద గాజులపల్లికి వెళ్లి సొంత గ్రామమైన గోపవరంకు మోటార్ సైకిల్ పై వస్తుండగా ప్రమాద వశాత్తు ట్రాక్టర్ తగిలి తీవ్రంగా గాయపడ్డాడు.సమీపంలో వాహనాల తనిఖీ చేస్తున్న ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి సమాచారం అందగానే తన వాహనంలో నంద్యాల లోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ కోలుకోలేక మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా గురువారం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.తోటి రైతులకు ఎప్పటికప్పుడు ఆదర్శంగా నిలుస్తూ వారి అభ్యున్నతికి పాటుపడిన ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరమని తెలిపారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపు కుటుంబానికి ఎప్పటికి అండగా ఉంటామని తెలిపారు.ఆయన వెంట వైసిపి నాయకులు శిల్పా భువనేశ్వర రెడ్డి,మధుసూదన్ రెడ్డి,అశోక్ రెడ్డి,కృష్ణారెడ్డి, రఘురామిరెడ్డి,మాబు హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.



# నిర్మాణ భవనం వద్ద ప్రమాదం

హైదరాబాద్ నగరంలోని టోలిచౌకిలో ఘోర ప్రమాదం జరిగింది. అల్ హస్నాత్ కాలనీలో భవన నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన గోవా కర్రలు కూలిపోవడంతో పై నుంచి కిందపడి ముగ్గురు కార్మికులు మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. నూతన భవనానికి గోవా కర్రలు కట్టి వాటిపై నిలబడి పనులు చేస్తుండగా ఒక్కసారిగా కట్టెలు కూలడంతో ఈ ప్రమాదం జరిగింది. స్థానికుల సమాచారంతో పోలీసులు, రెస్క్యూ టీమ్ అక్కడికి చేరుకొని సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడ్డ వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం





### ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు హెల్మెట్లు పంపిణీ.

### ముఖ్య అతిథిగా ఏటూరు నాగారం ఏఎస్పీ

ములుగు జిల్లా బ్యూరో మార్చి 05. (నంది పత్రిక ) తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం వెంకటాపురం మండల కేంద్రములోని కాఫేడ్ ఆవరణలో గురువారం నిర్వహించారు. వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్, సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏటూరు నాగారం ఏఎస్పీ మనన్ భట్ ఐపీఎస్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఆటో డ్రైవర్లు, కారు డ్రైవర్లు, తాము నడిపే వాహనాలను అత్యంత జాగ్రత్తగా నడపాలని సూచించారు. మీపై నమ్మకం పెట్టుకుని ఎక్కే ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల బాధ్యత అని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ప్రత్యేకంగా హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి బాధితులకు మరియు వారి కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. కాబట్టి ప్రతి వాహనదారుడు బాధ్యతతో వ్యవహరించి రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు. అంతకు ముందు రోడ్డు ప్రమాదాలకు గురైన బాధితుల సందేశాలను, వారి కుటుంబాల అనుభవిస్తున్న అష్ట కష్టాలను బాధితులు సమావేశంలో వినిపించారు. వారి అనుభవాలను విన్న తర్వాత రోడ్డు భద్రత ఎంత ముఖ్యమో అందరికీ మరింత స్పష్టంగా తెలియజేశారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు మొదటి గంటను "గోల్డెన్ అవర్" గా పరిగణిస్తారని ఏఎస్పీ వివరించారు. ఆ సమయంలో క్షతగాత్రులను తక్షణమే ఆసుపత్రికి తరలిస్తే వారి ప్రాణాలను రక్షించే అవకాశం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "గుడ్ సమారిటన్" పథకం ద్వారా ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించిన వ్యక్తికి రూ.25,000/- వేల నగదు ప్రోత్సాహకం అందజేయబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు కార్యక్రమానికి హాజరైన వాలీబాల్ జట్లకు క్రీడా కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సరస్వతి,వెంకటాపురం సిఐ ముత్యం రమేశ్ , వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు, వాజేడు ఎస్ఐ జె .సతీష్, పేరూరు ఎస్.ఐ- జి. కృష్ణ ప్రసాద్, పి.ఎస్.ఐ లు జి. తిరుపతి రెడ్డి, ఎమ్. సాయికృష్ణ పోలీస్ సిబ్బందితో పాటు ప్రింట్, అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, వాజేడు , వెంకటాపురం ఆటో యూనియన్ డ్రైవర్లు పాల్గొన్నారు.





# ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆషా డే సందర్భంగా ఆశా కార్యకర్తల సమావేశం.





### హాజరైన ఏటూరు నాగారం ఐ టి డి ఏ జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ క్రాంతి కుమార్.

ములుగు జిల్లా బ్యూరో మార్చ్ 05 (నంది పత్రిక ) ఎదిర ఆరోగ్య కేంద్రం గురువారం ఆశా డే సందర్భంగా, వైద్య సిబ్బందికి మరియు ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. 15 సంవత్సరాల బాలికలకు ఉచితంగా హెచ్పివి వ్యాక్సిన్, ను తెలంగాణ రాష్ట్రంలో మొదలవుతుందని ఆడపిల్లల తల్లిదండ్రులు, 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాలు లోపు ఆడపిల్లలకు తప్పక టీకా వేయించాలని కోరారు. రోగ నిరోధక శక్తి బలంగా ఉంటుందని తెలిపారు. క్యాన్సర్ కు ముందస్తు రక్షణ గా టీకా వలన సర్వేకల్ క్యాన్సర్ ముందస్తు రక్షణ అని వైద్యాధికారి తెలిపారు. గ్రామాలలో అర్హులైన బాలికలకు తప్పనిసరిగా ఈ టీకా అందజేయాలని, విధులు సమయపాలన పాటించాలని, వేసవి కాలము వడదెబ్బకు గురికాకుండా చేయాలని, ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకం మరియు వలస కూలీల వద్దకు వెళ్లి సలహాలు సూచనలు ఇవ్వాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదిర లో వైద్యాధికారి డాక్టర్ భవ్య శ్రీ ఉన్నత విద్యాభ్యసించుట కొరకు, గైనకాలజిస్ట్ సీటు రావడం జరిగిందని తెలిపారు. ఆశా డే అనంతరం వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు వారిని శాలువలతో సత్కరించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి కాంతి కుమార్, వైద్యాధికారి భాస్కర్, డాక్టర్ . ఆశిక్,. పి హెచ్ ఎన్ ఏకమ్మ. సూపర్వైజర్ రామలక్ష్మి,హెచ్ ఈ ఓ కొప్పిలి కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్స్ మరియు ఏఎన్ఎం లు,ఆరోగ్య కేంద్రం స్టాఫ్., ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం.

### సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిడెం మో హన్ రావు..





ములుగు జిల్లా బ్యూరో మార్చి 5 (నంది పత్రిక ) కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ఫేదల సంక్షేమమని, అన్ని వర్గాల ను అభివృద్ధి చేయటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం మని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజి పిఎసిఎస్ చైర్మన్ చి డెం మోహన్ రావు అన్నారు. గురువారం ములుగు జిల్లా వెంకటాపురం శివారు బీసీ మర్రిగూడెం పంచాయతీ లోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో సిమెంటు రోడ్ నిర్మాణ పనులకు కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టి రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు చిడెం మోహన్ రావు మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం నిధుల లభ్యతను బట్టి ఇది సంక్షేమ పథకాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి మరి గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ సురిటి రాజేశ్వరి, భద్రాచలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలసాని వేణు, ఉపసర్పంచ్ బొల్లె వెంకన్న, గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు ఉష, కాంగ్రెస్ నాయకులు గుండమల్ల కిరణ్, డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నాయకులు పీవీ శివరామిరెడ్డి పై కత్తితో దాడి



ఆళ్లగడ్డ, ప్రతినిధి మార్చి5 నంది పత్రిక ఆళ్లగడ్డ తాలూకా వైసిపి నాయకులు, ప్రముఖ కాంట్రాక్టర్ శివరామిరెడ్డి పై గురువారం గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో దాడి చేశారు. పట్టణంలోని కాచింతల క్షేత్రానికి వెళ్లే రహదారిలో ఉన్న పీవీఎస్ఆర్ గోడౌన్ లో ఈ ఘటన చోటుచేసుకుంది. పీవీ శివరామిరెడ్డి తన వేర్ హౌస్ ( గిడ్డంగి )లోని కార్యాలయంలో కూర్చొని ఉండగా ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు మాస్క్ పెట్టుకుని శివరామిరెడ్డి పై కత్తులతో దాడి చేయడం జరిగింది. అక్కడ ఉన్న ఆయన సిబ్బంది దాడికి పాల్పడిన వారిని అడ్డుకోవడంతో దాడి చేసిన వ్యక్తులు పరారయ్యారు. దాడిలో గాయపడిన శివరామిరెడ్డిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర వైకాపా కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి, తెదేపా నేత ఏవి సుబ్బారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బివి రామిరెడ్డి, వైకాపా నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి డాక్టర్ శీలం సురేంద్ర రెడ్డి , కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, గంగుల రామిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తదితర వైసిపి నాయకులు ఆసుపత్రికి చేరుకుని ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం శివరామిరెడ్డిని మెరుగైన చికిత్స నిమిత్తం నంద్యాల ఉదయానంద ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ పీవీ శివరాంరెడ్డిని ఆళ్లగడ్డ సిఐ యుగంధర్, ఎస్సై నగీన లు కలిసి దాడి వివరాలను తెలుసుకున్నారు.



# వేం నరేందర్ రెడ్డికి రాజ్యసభ కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపిక.

### కల్వలలో కాంగ్రెస్ సంబరాలు.



కేసముద్రం, మార్చి 05(నంది పత్రిక): తెలంగాణ ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ తరుపున రాజ్యసభ అభ్యర్థిగా ఎంపికవడంతో హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మండలంలోని కల్వల గ్రామంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, మిఠాయి పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు గండి శ్రీనివాస్ మాట్లాడుతూ పదవి లేకున్నా ప్రజా శ్రేయస్సుకు ముఖ్యమంత్రి సలహాదారుగా అనతికాలంలోనే మండలాన్ని రాష్ట్ర స్థాయి అభివృద్ధికి కృషి చేశారని, రాజ్యసభ సభ్యుడిగా మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏర్పుల సుజాత రామచంద్రయ్య, ఉప సర్పంచ్ పెదగాని రవి, నాయకులు పెరుమాండ్ల ఎల్లాగౌడ్, బొడ్డు బిక్షం, కొంతం శ్రీనివాస్, గంట రాంమోహన్ రెడ్డి, చింతనూరి రాజయ్య, పొడేటి దినేష్, కొమ్మాల జయిందర్ రెడ్డి, ఓరుగంటి వెంకన్న, ఓరుగంటి శ్రీనివాస్, పోతరబోయిన ఉప్పలయ్య, కందిపాటి శ్యామ్ కుమార్, జల్లే లచ్చయ్య, మెండు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఏటూరునాగారం జెడ్పీ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



ములుగు జిల్లా బ్యూరో, మార్చి 5 ( నంది పత్రిక ) ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చాటారు. ఇటీవల ఖమ్మం జిల్లాలో నిర్వహించిన 8వ స్టేట్ లెవెల్ షాన్ ఖాన్ కరాటే ఛాంపియన్షిప్‌లో వసంత విశాల్ సాయి మరియు జునగరి రాకేష్ బంగారు పతకాలు సాధించారు. సీనియర్ విభాగంలో వసంత విశాల్ సాయి గోల్డ్ మెడల్‌తో పాటు కప్ మరియు ప్రైజ్ మనీ గెలుచుకోగా, జూనియర్ విభాగంలో జునగరి రాకేష్ గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్లు ఎండి అబ్బు, ఎండి హుస్సేన్ విద్యార్థులను శాలువాలతో సన్మానించారు. అనంతరం విద్యార్థులను ఎంఈఓ కొయ్యడ మల్లయ్య, ప్రధానోపాధ్యాయులు వాసం సాంబశివరావు, పి.ఈ.టి. పద్మశ్రీతో పాటు ఉపాధ్యాయులు సుమన్, రాజన్న, నాగరాజు, రమాదేవి, శ్రవణ్ కుమార్, వెంకటరమణలు ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు.

# అర్జున్ టెండూల్కర్ వివాహం

మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ వివాహం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సతీమణి బ్రాహ్మణితో కలిసి హాజరయ్యారు. వీరిని సచిన్ టెండూల్కర్ కుటుంబం సాదరంగా స్వాగతించింది. అనంతరం.. ఈ కార్యక్రమానికి హాజరైన రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీతో లోకేశ్, బ్రాహ్మణిలు మాట్లాడారు. వివాహ వేడుకలో పాల్గొనడం కోసం లోకేశ్ దంపతులు గురువారం ఉదయం ముంబైకి బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా నారా లోకేశ్ దంపతులు నవ వధూవరులైన అర్జున్ టెండూల్కర్, సానియా చందోక్‌లను ఆశీర్వదించి, పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు దేశవ్యాప్తంగా ఉన్న పలువురు ప్రముఖులు కూడా ఈ వివాహ వేడుకకు హాజరయ్యారు. మాజీ క్రికెటర్లు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు కలిసి ఈ వేడుకను మరింత వైభవంగా మార్చారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు అర్జున్ - సానియాలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యాచరణను పకడ్బందీగా, సమర్థవంతంగా అమలు చేయాలి.

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్



**మహబూబాబాద్, మార్చి 05(నంది పత్రిక):** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక జిల్లాలో 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా, సమన్వయంతో అమలు చేసి విజయవంతం చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయ ప్రధాన సమావేశ మందిరంలో స్థానిక సంస్థల, రెవిన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.అనిల్ కుమార్ తో కలిసి జిల్లా అధికారులతో సమగ్ర దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 6 నుండి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడిపొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 11 వరకు ఆరోగ్యం ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అంశంపై ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు, చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు సురక్షితంగా చేరుకోండి కార్యక్రమం హోం, రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్/సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 25 వరకు సంక్షేమం అంశంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు, ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు స్థితిపై సమీక్షలు నిర్వహించి, లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పిల్లల భద్రత, రక్షణ(డ్రగ్స్‌కు నో కార్యక్రమం పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాల రూపంలో అమలు చేయబడుతుందని చెప్పారు. మే 4 నుండి మే 9 వరకు రైతులు వ్యవసాయం అంశంపై వ్యవసాయ, రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్ శాఖలు సమన్వయంతో రైతులకు సాగు సలహాలు, ఎరువులు విత్తనాల లభ్యత, సాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మే 11 నుండి మే 16 వరకు విద్య అంశంపై పాఠశాలల మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, బోధన నాణ్యతపై సమీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. మే 18 నుండి మే 23 వరకు యువత, క్రీడలు అంశంపై క్రీడా పోటీలు, యువజనోత్సవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు చేపట్టాలని సూచించారు. మే 25 నుండి మే 30 వరకు మహిళలు అంశంపై మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, రుణాల సద్వినియోగంపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జూన్ 1 నుండి జూన్ 12 వరకు పర్యావరణం అంశంపై వృక్షారోపణ, ప్లాస్టిక్ నియంత్రణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ 99 రోజుల కార్యాచరణ గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఐదు దశల్లో అమలు చేయబడుతుందని తెలిపారు. మార్చి 6న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో కార్యాచరణపై గౌరవ మంత్రుల సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని వెల్లడించారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి వివరాలతో సిద్ధంగా హాజరుకావాలని ఆదేశించారు. మార్చి 6 నుండి 16 వరకు నిర్వహించనున్న పరిశుభ్రత కార్యక్రమాలపై ప్రత్యేక దిశానిర్దేశం చేస్తూ ప్రతి గ్రామం, మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, రహదారుల వెంట పిచ్చి మొక్కల తొలగింపు, చెత్త నిర్మూలన, తడిపొడి చెత్త వేరు సేకరణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మున్సిపాలిటీలలో 100 శాతం పన్ను వసూళ్ల లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలని అన్నారు . మహిళా సంఘాల రుణాల పంపిణీ లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, తక్కువ వసూళ్లు ఉన్న మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల స్థాపన, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, శ్రీనిధి రుణాల 100 శాతం వసూళ్లపై కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిరంతర పర్యవేక్షణలో ఉంచి వసతి గృహాల్లో భోజన నాణ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను ప్రతిరోజూ తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలల పర్యవేక్షణ పూర్తి బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంటుందని స్పష్టం చేశారు. వార్డు అధికారులతో మాట్లాడుతూ తమ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల మంజూరు స్థితి, గ్రౌండ్ లెవెల్ పురోగతి, పెండింగ్ కారణాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, చెత్త వాహనాలు, డ్రైనేజీ విస్తరణ వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం అత్యంత ముఖ్యమైన అంశమని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజువారీ ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి, సమస్యలు తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలు, విద్యాసంస్థలపై ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజినల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిపిఓలకు మీసేవ మొబైల్ యాప్ పై శిక్షణ.





### ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్

### దశలవారీగా కులం, నివాసం వంటి ఇతర ధ్రువపత్రాలు సులువుగా జారీ చేసే విధానం

**ములుగు జిల్లా బ్యూరో, మార్చి 5, ( నంది పత్రిక ):** రాష్ట్రంలో పౌర సేవలను పారదర్శకంగా వేగవంతంగా అందించేందుకు ప్రభుత్వం నూతన విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. గ్రామ పాలనాధికారులు వినియోగించుకునే విధంగా ప్రత్యేక మొబైల్ అనువర్తనాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇకపై పౌర సేవల దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, రెవెన్యూ సిబ్బంది నివేదికల సమర్పణ తదితర ప్రక్రియ మొత్తం ఆన్లైన్ విధానంలోనే కొనసాగనుంది. కాగిత రహిత విధానం అమలులోకి రావడంతో సమయానికి సేవలు అందడం, పారదర్శకత పెరగడం జరుగుతుందని ఆర్డిఓ ఎన్ . వెంకటేష్ తెలిపారు. ప్రస్తుతం ఆదాయం ధ్రువీకరణ పత్రం సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. దశలవారీగా కులం, నివాసం వంటి ఇతర ధ్రువపత్రాలు సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.ములుగు జిల్లాలో ఈ మొబైల్ యాప్ వినియోగం పైన కలెక్టరేట్ కార్యాలయంలో ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ శిక్షణ ఇచ్చారు. మీసేవ ద్వారా అప్లై చేస్తే దరఖాస్తు తొలుత గ్రామ రెవెన్యూపాలనాధికారి (జీపీవో)కి లాగిన్‌లోకి వస్తుంది. ఆయన విచారణ తర్వాత మండలరెవెన్యూఇన్‌స్పెక్టర్(ఎంఆర్ఐ)కి, తదనంతరం ఆర్ఐ నేరుగా డిప్యూటీ తహసీల్దార్(డీటీ) లాగిన్‌కి చేరవేరుస్తారు. ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు జిల్లా, రాష్ట్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తుంటారు. . ఇప్పటికే చాలా చోట్ల ఆదాయ పత్రాన్ని ఆన్‌లైన్‌లో ధ్రువీకరించే ప్రక్రియ మొదలైందని ములుగు ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, అన్ని మండలాల జిపిఓ లు & మీసేవ జిల్లా మేనేజర్ విజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి గ్రామంలో డిగ్రీ కళాశాల ఎకో క్లబ్ విద్యార్థుల క్షేత్ర సందర్శన





**ములుగు జిల్లా బ్యూరో, మార్చి 5 ( నంది పత్రిక )** మల్లంపల్లి గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా డిగ్రీ కళాశాల ఎకో క్లబ్ విద్యార్థులకు క్షేత్ర స్థాయి ఎక్స్‌పోజర్ సందర్శన నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్‌లోని నేషనల్ గ్రీన్ కార్ప్స్ మద్దతుతో డి ఆర్ డి ఎ, ఎస్ బి ఎం విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా విద్యార్థులకు ఘన వ్యర్థాల నిర్వహణ, వర్మీ కంపోస్ట్ తయారీ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, నర్సరీల నిర్వహణతో పాటు గ్రామ పంచాయతీ పాత్రలు మరియు బాధ్యతలపై వివరణాత్మకంగా అవగాహన కల్పించారు. ఎస్ బి ఎం కోఆర్డినేటర్లు, ఏ పి డి వెంకటనారాయణ మరియు పంచాయతీ కార్యదర్శి పోలు రాజు విద్యార్థులకు వివిధ అంశాలపై వివరించారు.

కంపోస్ట్ తయారీ విధానం మరియు గ్రామంలో అమలు చేస్తున్న పరిశుభ్రత కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూపించడంతో విద్యార్థులు హ్యాండ్-ఆన్ అనుభవం పొందారు.

ఈ అవకాశాన్ని కల్పించిన అధికారులకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురేష్, ఏపీడి వెంకటనారాయణ, షర్ఫున్నిషా ( ఎస్ బి ఎం కోఆర్డినేటర్), కిషోర్ కుమార్ (ప్లాంటేషన్ మేనేజర్),

ఏ పీ ఓ సునీత, డాక్టర్ కె. సరిత (ఎకో క్లబ్ కన్వీనర్), డాక్టర్ సూర్య కిరణ్, నేషనల్ గ్రీన్ క్రాప్స్ ఫీల్డ్ కోఆర్డినేటర్లు మరియు డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

### దిగుమతుల సుంకాలను తిరిగి చెల్లించాల్సిందే

### అమెరికన్ ట్రేడ్ కోర్టు తీర్పు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. దిగుమతులపై విధించిన సుంకాలను తిరిగి చెల్లించాల్సిందేనని ట్రేడ్ కోర్టు తీర్పు ఇచ్చింది. ఇటీవల 1977 అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద ట్రంప్ విధించిన భారీ టారిఫ్‌లను సుప్రీం కోర్టు రద్దు చేసింది. ఇకపై ఈ టారిఫ్‌ల వసూళ్లు నిలిపివేయాలని కోర్టు అధికారులకు ఆదేశించింది. అయితే, ఇప్పటికే వసూలు చేసిన సుంకాలను తిరిగి ఇవ్వాలా లేదా అన్న అంశంపై స్పష్టత ఇవ్వలేదు. తాజాగా ట్రేడ్ కోర్టు తీర్పుతో ఆ విషయంపై స్పష్టత వచ్చింది. అట్మస్ ఫిల్ట్రేషన్ అనే సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి రిచర్డ్ ఈటన్, ఈ సుంకాలు చెల్లించిన దిగుమతిదారులు రీఫండ్ పొందేందుకు అర్హులని పేర్కొన్నారు. అలాగే టారిఫ్‌ల రీఫండ్‌కు సంబంధించిన కేసులను తానే పర్యవేక్షిస్తానని తెలిపారు. అమెరికాలోకి దిగుమతయ్యే వస్తువులపై విధించిన సుంకాలు సాధారణంగా 'లిక్విడేషన్' అనే ప్రక్రియ ద్వారా ఖరారు అవుతాయి. ఈ ప్రక్రియలో కస్టమ్స్ అధికారులు నిర్ణయించిన సుంకాలపై దిగుమతిదారులు అభ్యంతరం వ్యక్తం చేయడానికి 180 రోజుల గడువు ఉంటుంది. ఆ గడువు దాటితే నిర్ణయించిన మొత్తాన్ని చెల్లించాల్సిందే. ఇప్పటికే లిక్విడేషన్ ప్రక్రియ పూర్తయిన దిగుమతుల విషయంలో కూడా టారిఫ్‌లు లేకుండా కొత్తగా లెక్కలు చేయాలని సూచించింది. ఇదిలా ఉండగా, ప్రపంచ దేశాలపై సుమారు 15 శాతం వరకు కొత్త సుంకాలను విధించే ప్రతిపాదన ఈ వారం అమల్లోకి రావొచ్చని అమెరికా ఆర్థిక శాఖ కార్యదర్శి స్కాట్ బెసెంట్ తెలిపారు.

# తగ్గేదే లేదంటున్న ఇరాన్

### ఇజ్రాయిల్, అమెరికాలకు దీటుగా జవాబు

### మిస్సైళ్లు, డ్రోన్‌లతో విరుచుకు పడుతున్న ఇరాన్

### చైనా సహకారంతోనే అంటూ..అంతర్జాతీయ కథనాలు

ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడుల నేపథ్యంలో ఇరాన్ ఇటీవల దీటుగా బదులిస్తోంది. దాడుల్లో ఎక్కడా తగ్గడం లేదు. తమ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ మృతి అనంతరం మధ్య ప్రాచ్య దేశాలపై ఇరాన్ భీకర దాడులు చేపట్టింది. భారీ ఆయుధాలతో విరుచుకుపడుతూ పశ్చిమాసియా దేశాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఓవైపు ఇరాన్ వద్ద ఆయుధ నిల్వలు తగ్గిపోతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు.. ఇజ్రాయెల్, అమెరికా ఆస్తులే కాకుండా యూఏఈ, ఒమన్, బహ్రెయిన్, సౌదీ అరేబియా వంటి 10 దేశాలపై ఇరాన్ ఏకధాటిగా దాడిచేస్తున్న విధానాన్ని చూస్తే ఆ దేశం వద్ద భారీ క్షిపణులు, డ్రోన్లు ఉన్నాయనే సందేహం తలెత్తకమానదు. అయితే.. దశాబ్దాలుగా ఆ దేశం ఎంతో కృషిచేసి ఇంత భారీఎత్తున ఆయుధ సామగ్రిని నిర్మించుకుంది. మరి ఆ దేశం ఆయుధగారాన్ని పెంచుకోవడంలో చైనా హస్తం ఉందని అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా స్పష్టమవుతోంది. ఆ మీడియా నివేదికల ప్రకారం.. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ముందే ఇరాన్‌కు చైనా ఆయుధాలను సరఫరా చేసినట్టు తెలుస్తోంది. వీటిలో ఆయుధాల్లో షాహిద్ క్లాస్ కామికేజ్ డ్రోన్ల నుంచి ఫత్తాహ్ క్లాస్ హైపర్‌సోనిక్ మిసైల్స్ వరకు ఇరాన్ భద్రతా వ్యూహంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి శత్రు దేశాలపై దాడిచేయగల సామర్థ్యాన్ని ఇవి కలిగి ఉంటాయి. అయితే.. ఇరాన్ ఈ ఆయుధాలను అభివృద్ధి చేసుకోవడంలో చైనా పాత్ర ఎంతమేర ఉందనేదానిపై స్పష్టత లేదు. ఇక.. గత శుక్రవారం ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలు దాడిచేసి.. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని హతమార్చిన సంగతి తెలిసిందే. ఆ ఘటన తర్వాత ఇరాన్‌కు ప్రమాదకర ఆయుధాలను, అదనపు రక్షణ ఎలా పొందాలో చైనా వివరించిందని మధ్యప్రాచ్యంలోని ఓ మీడియా సంస్థ నివేదించింది. ఇదిలా ఉండగా.. చైనా తయారుచేసిన సీఎం 302 యాంటీ షిప్ క్షిపణుల కొనుగోలుపై ఇరాన్–చైనా ఒప్పందం చేసుకోవాలనుకున్నట్టు రాయిటర్స్ తన కథనంలో రాసుకొచ్చింది. ఇక.. ఇరాన్ ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఆయుధాలలో ఎక్కువ భాగం ఆ దేశంలోనే ఉత్పత్తి అయినవే అయినప్పటికీ.. వాటిలో చాలావరకు చైనా పాత డిజైన్ల ఉత్పత్తులు లేదా చైనా తయారీ భాగాలపై ఆధారపడి ఇరాన్ రూపొందించుకుని ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే.. కొన్నేళ్లుగా ఇరాన్ ఆయుధగార నిర్మాణంలో చైనా కీలకంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో డ్రాగన్ దేశం సాయంలేకుండా.. ఇరాన్ ఇంత పెద్దఎత్తున క్షిపణులు, డ్రోన్ల సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అసాధ్యమని అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్నారు. కాగా.. ఇరాన్‌కు1979–1989 కాలంలో తొలిసారి ఆయుధాలు సరఫరా చేసింది చైనా. పశ్చిమ దేశాలు విధించిన ఆయుధ నిషేధాల నడుమ 1986లో హై 2, సీ 801 యాంటీ షిప్ వ్యవస్థలను నాడు చైనా సరఫరా చేసింది. ఇరాన్‌కు చైనా అతిపెద్ద ఆయుధ సరఫరాదారుల్లో ఒకటని స్టాక్‌హోమ్ పీస్ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. విమానాలు, క్షిపణులు, తుపాకీ వ్యవస్థలు సహా రక్షణ పరికరాలను అందించిందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. 2005లో ఇంటర్నేషనల్ ఆటోమిక్ ఎనర్జీ ఏజెన్సీ ఇరాన్ అణు వ్యాప్తి నిరోధక ఒప్పందం పాటించలేదనే కారణంగా ఇరాన్‌కు చైనా ఆయుధ సామగ్రి సరఫరాను నిలిపివేసింది. అమెరికా ఆంక్షలు చైనా ఆయుధ విక్రయాలను మరింత నియంత్రించాయి.

# అమెరికా కోసం భారత నావికాదళం

### అమెరికా మాజీ ఆర్మీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్

### వార్తలను తిప్పికొట్టిన భారత ప్రభుత్వం

మధ్యప్రాచ్యంలో కొన్ని రోజులుగా భీకర యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్‌పై దాడుల కోసం అమెరికా నావికాదళం భారత నౌకలను ఉపయోగిస్తోందంటూ విస్తృతంగా జరుగుతున్న ప్రచారాలను కేంద్రం ఖండించింది. ఆ ఆరోపణలు పూర్తిగా అవాస్తవం, నిరాధారమని కేంద్ర విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అమెరికా మాజీ ఆర్మీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్ ఇటీవల ఓ ఛానల్ ఇంటర్వ్యూ సందర్భంగా మాట్లాడుతూ.. 'గల్ఫ్ ప్రాంతంలో అమెరికా సైనిక స్థావరాలపై ఒత్తిడి పెరగడంతో మా నావల్ బేస్‌లు ధ్వంసమయ్యాయి. మా నౌకాశ్రయ సదుపాయాలూ ధ్వంసమయ్యాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో మేము భారత్, ఆ దేశానికి చెందిన నౌకాశ్రయాలపై ఆధారపడాల్సి వస్తోంది. ఇది సరైన మార్గం కాదు. అయినప్పటికీ పరిస్థితుల ప్రభావం కారణంగా అలా చేయక తప్పడం లేదు' అని మాక్‌గ్రెగర్ అన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో ఈ వివాదం చెలరేగింది. దీనిపై స్పందించిన కేంద్ర విదేశాంగ శాఖ ఫ్యాక్ట్‌చెక్ విభాగం.. ఆ వ్యాఖ్యలను పూర్తిగా ఖండించింది. 'భారత పోర్టులు అమెరికా దాడులకు ఉపయోగిస్తున్నాయన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు' అని 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. నిర్ధారణ లేని సమాచారం సోషల్ మీడియాలో పోస్ట్ చేయొద్దని హెచ్చరించింది.

# మరోమారు సోనూసూద్ ఉదారత

### గల్ఫ్‌లో చిక్కుకున్న వారికి వసతి సైకర్యం ఆఫర్

కరోనా కష్టకాలంలో నటుడు సోనూసూద్ దేశవ్యాప్తంగా ప్రజలను ఎంతగా ఆదుకున్నారో తెలిసిందే! వలస కార్మికులకు అండగా నిలిచారు. ఎంతో మందికి ఉపాధి చూపించారు. విదేశాల్లో చిక్కుకున్న వారిని ప్రత్యేక విమానాల ద్వారా తమ ఇళ్లకు చేర్చారు. ఇలా ఆపదలో ఉన్న వారికి 'నేనున్నా' అంటూ అండగా నిలుస్తూ.. తనలోని మానవత్వాన్ని చాటుకున్నారు. ఇప్పుడు యుద్ధ పరిస్థితుల కారణంగా విమాన సర్వీసులు రద్దు కావడంతో దుబాయ్‌లో చిక్కుకుపోయిన ప్రయాణికులకు ఆయన సాయం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అక్కడ ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఉచితంగా వసతి కల్పిస్తామని ప్రకటన చేశారు. ఏ దేశస్థులైనా సరే, ఎలాంటి షరతులు లేకుండా ఈ సదుపాయం ఉపయోగించుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. 'కష్ట సమయంలో మనసున్న మనిషిగా ముందుకు రావడం ఎంతో అవసరం. సహాయం అవసరమైనవారు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా డిటైల్స్‌తో మెసేజ్ చేయండి. మా టీమ్ తక్షణమే స్పందిస్తారు' అని ఆయన పోస్ట్‌లో పేర్కొన్నారు. తనను సంప్రదిస్తే వారికి అక్కడే ఉచిత వసతిని సమకూరుస్తానని ప్రకటించారు.

# ప్రజలను ముంచే ..మూసీ అభివృద్ధి తగదు !

అభివృద్ధి పేరిట అరాచకాలు, దాని వెనక సంపాదన లక్ష్యాలు..తప్ప ప్రజల పక్షాన ఆలోచించే ప్రభుత్వాలు కానరావడం లేదు. ప్రజలకు ఏం చేస్తే బాగుపడతారన్న ఆలోచనలు చేయడం లేదు., తాయిలాలతో ఓట్లు దండుకుని పాలన చేసే రోజులు పోవాలి. స్వాతంత్య్రం లభించి 79 ఏళ్లు పూర్తి కావస్తున్న వేళ .. ఇంకా పేదరికం తాండవించ డానికి పాలకుల దూరదరదృష్టి, చిత్తశుద్ది లోపమే ప్రధాన కారణం. ప్రజల నుంచి పన్నుల రూపంలో వస్తున్న డబ్బును సమర్థంగా నిర్వహించడం లేదు. నేటికీ కిలో రూపాయి బియ్యం అందించడం ప్రజలను అవమాన పర్చడమే. పేదరికం పేరుతో నాలుగు రాళ్లు విదిలించి తమ పబ్బం గడుపుకోవడం, దాని వెనక ఉన్న అధికారదాహం గుర్తించాలి. పథకం ఏదైనా ప్రజలను మభ్య పెట్టడం ఒకటయితే..అధికారం అంటిపెట్టు కోవడం దాని లక్ష్యంగా మారింది. అన్నింటికి మించి తెలంగాణ రావాలని, కావాలని కొట్లాడిన ప్రజలంతా దగాపడ్డారు. మోసపోయారు. కానీ తెలంగాణ పేరుతో తీపికబుర్లు చెప్పిన వారంతా అందలం ఎక్కారు. కెసిఆర్ కుటుంబం ఇందులో ముందున్నది. లక్షల కోట్ల అప్పు మన నెత్తిన పెట్టి, అధికారం పోయినా తామే అభివృద్ది చేశామని నంగనాచి కబుర్లు చెబుతోంది. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ వంటి ప్రాజెక్టుల పేరుతో ఊర్లు ఖాళీ చేయించారు. భూములు గుంజుకున్నారు. వారిని రోడ్డు పడేశారు. ఊళ్లకు ఊళ్లు మాయమయ్యాయి. ఆ ప్రాజెక్టుల్లో మా ఊరు ఉందని చూసుకుని మురిసేలా ..వారి జీవితాలను మాత్రం బాగు చేయాలేదు. ఏనాడు కూడా ఆ ప్రజల గురించి కెసిఆర్ ఆలోచించలేదు. ఫార్మాసిటీ పేరుతో కూడా అలాగే భూములను లాగేసుకున్నారు. ఇక కెసిఆర్‌ను తిట్టి, ఆయన తెలంగాణను అడ్డంగా దోచుకున్నాడని చెప్పి, ప్రజల మద్దతు పొంది అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి చేస్తున్నదేమిటి? ఆయన కూడా అదే దారిలో పాలన సాగిస్తున్నాడు. అన్నీ మంచే చేస్తున్నానని చెప్పే ప్రచార క్రమంలో ప్రజలను విస్మరిస్తున్నారు. ప్రజలను విస్మరించి, వారిని గోసపెట్టి చేపట్టే పనులతో ఏం బావుకుందామని అనుకుంటున్నారో చెప్పాలి. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంలో కానీ, మూసీ నుంచి మురికిని తరిమి వేయడంలో కానీ ప్రజలకు అభ్యంతరం ఉండదు. ఎక్కడో సర్దార్ సరోవర్ ప్రాజెక్టులో అత్యంత ఎత్తయిన పటేల్ విగ్రహాన్ని కట్టారని, హైదరాబాద్‌లో అంతకు మించి గాంధీ విగ్రహం కట్టడం లక్ష్యంగా చేస్తున్న ప్రయత్నంలో ఆంతర్యం బోధపడనిది కాదు. మూసీ అభివృద్ది వరకు బాగానే ఉంది. కానీ భారీ విగ్రహాలతో సాధించేదేముంది. గాంధీకి భారీ విగ్రహం లేకుంటే ఆ మహాత్ముడికి వచ్చే నష్టం ఏమీ లేదు. కానీ ఈ విగ్రహం పేరుతో, మూసీ ప్రక్షాళన పేరుతో వేలాదిమంది ప్రజలను నిరాశ్రయులను చేయాలన్న కుటిల యత్నాలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిందే. మూసీ పరివాహక ప్రాంతంలో తరలించా లనుకుంటున్న ప్రజలకు ముందుగా ఎక్కడ ఇళ్లు నిర్మిస్తారో చెప్పండి. ఉన్న భూములను వేలం వేస్తూ పోతున్న రేవంత్ ప్రభుత్వం ఈ పేదలకు ఎక్కడ భూములు ఇస్తుందో ముందు చెప్పాలి. హైదరాబాద్ నగర అభివృద్ధిలో భాగంగా పేరుతో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపడుతున్న మూసీ నది అభివృద్ధి ప్రణాళిక కారణంగా ఎన్నివేల కుటుంటంబాలు రోడ్డున పడతాయో చెప్పాలి. ఖమ్మం జిల్లాలో రాత్రికి రాత్రి భూదాన్ భూముల పేరుతో ప్రజలను రోడ్డున పడేశారు. ఉన్న జాగాల్లోనే వారిని ఎందుకు ఉండనీయడం లేదు. కొత్తగా ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని చెప్పడం దగా చేయడం తప్ప మరోటి కాదు. ఉన్న భూములను అమ్ముకోవడం, ఉన్నావారిని ఖాళీ చేయించడం ద్వారా తెలంగాణ ప్రజలను రాచి రంపాన పెడుతున్న ఈ ప్రభుత్వ చర్యలను ప్రజలు నిలదీయాల్సిందే. నగరంలో మూసీ ప్రక్షాళన పేరుతో గాంధీ సరోవర్ ప్రాజెక్టు ప్రత్యేక ఆకర్షణగా ప్రచారం చేస్తున్నారు. మూసీ నదిని శుద్ధి చేసి, రివర్ ఫ్రంట్‌గా తీర్చిదిద్ది, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వం సంకల్పం మంచిదే అయితే ప్రజలు కూడా స్వాగతిస్తారు. కానీ అభివృద్ధి పేరుతో వారి గూడును చెదరగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. నిజంగానే వారిని ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం చేస్తే ప్రణాళిక గొప్పగా ముందుకు సాగుతుంది. మూసీ అభివృద్ధి మంచి సంకల్పమే అయితే ఖాళీ చేయించే వారికి భూమికి భూమి, ఇల్లుకు ఇల్లు, ఫ్లాట్‌కు ఫ్లాట్ ఎక్కడ ఇస్తారో ముందుగా ప్రకటించాలి. అక్కడ కాలనీలు అన్ని వసతులతో నిర్మించాలి. మీరు ఇవ్వాలను కుంటున్న పిచ్చుక గూడు ఇందిరమ్మ ఇళ్లతో ప్రజలను మభ్య పెట్టరాదు. మూసీ నదిని శుద్ధి చేయాల్సిందే. ఈకంపును దూరం చేయాల్సిందే. పర్యావరణ పునరుద్ధరణ జరగల్సిందే. వరద నియంత్రణ చేయల్సిందే. పర్యాటకాభివృద్ధి కూడా రావాల్సిందే. ఇవన్నీ నగర ప్రజలు కోరుకుంటున్నవే. మీరు చేస్తానంటే వద్దని అనడం లేదు. కానీ ప్రజలను ఏమార్చి వారిని తరిమి కొట్టి ఇదంతా చేయడం ద్వారా వచ్చే ప్రయోజనాలను పొందాలన్న యత్నం మాత్రం సరికాదు. గత కొన్ని దశాబ్దాలుగా మూసీ కాలుష్యానికి గురైందన్నది కళ్లకు కనిపిస్తున్న నిజం. ప్రభుత్వం ప్రకటిస్తున్న మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి కేవలం కార్పోరేట్ ప్రయోజనాలకే అన్న అపోహ ఉంది. అయితే మూసీ వెంట ఉన్న ప్రజల నివాస హక్కులు, జీవనోపాధి, భద్రత గాలికి వదిలేసి ముందుకు సాగాలన్న నిరంకుశ విధానమే సరికాదు. దీనినే ప్రతి ఒక్కరు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పేరుతో ప్రజల గూడును, ఇంటితో వారికున్న అనుబంధాన్ని నిరంకుశంగా తొలగిస్తామంటే కుదరదు. హైదరాబాద్ నగరంలో మొత్తం 55 కిలోమీటర్ల పరిధిలో మూసీని శుభ్రపరిచి పునరుద్ధరించాలన్న సంకల్పాన్ని అక్కడ నివసిస్తున్న ప్రజలు కూడా స్వాగతించేలా కార్యాచరణ ఉండాలి.

వారిని కూడా ఈ అభివృద్దిలో భాగస్వామ్యం చేయాలి. ఇక్కడ నివసిస్తున్న వారిని తరలిస్తే..మూసీ కంపు నుంచి బయట పడ్డామన్న భావన ప్రజల్లో రావాలి. అంతకన్నా మంచి ప్రాంతంలో వారికి ఇల్లు కట్టించి ఇవ్వాలి. ఆకర్షణీయమైన మూసీ ప్రాజెక్టులో ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా కాపాడే ప్రణాళిక ఉండాలి. పునరావాసం అన్నది మూసీ ప్రక్షాళనకు మించిన ప్రాజెక్టులా ఉండాలి. ఇక్కడినుంచి తరలించిన వారు నివసించే ప్రాంతం మరో ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా మారాలి. ఒక నివాసాన్ని కూల్చడం సులభం. కానీ ఒక సమాజాన్ని మళ్లీ నిర్మించడం కష్టసాధ్యం. పునరావాసం అంటే కేవలం కొత్త ఇల్లు కట్టివ్వడం కాదు. అదే పరిసరాల్లో ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు కల్పించడం కూడా అంతే అవసరం. లేకపోతే ప్రజలు మానసికంగా కృంగి కృశించి పోతారు. గతంలో జరిగిన అనుభవాల దృష్ట్యా మూసీ పరివాహకంలో ప్రజలను తరలించే ప్రక్రియ పారదర్శకంగా సాగాలి.

వారికి ఉత్తేజాన్ని కలిగించేలా ఉండాలి. ఈ ప్రాజెక్టులో భాగమైనందుకు వారంతా ఆనందించేలా ఉండాలి. అంతేకానీ రోడ్డున పడేసే కార్యక్రమం కారాదు. అప్పుడు కెసిఆర్ పాలనకు, రేవంత్ పాలనకు తేడాలేదన్న భావన కలుగుతుంది. ఆ ఒక్కటి చాలు చితి పెట్టడానికి అని గుర్తించాలి.

# నితీశ్ కుమార్ సంచలన నిర్ణయం

## రాజ్యసభకు వెళ్లనున్నట్లు ప్రకటన

## బీహార్‌తో అనుబంధం కొనసాగుతుందని వెల్లడి

## బిజెపికి దక్కనున్న కొత్త ముఖ్యమంత్రి పదవి

జేడీయూ అధ్యక్షుడు, బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ రాజ్యసభకు వెళ్లనున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా 'ఎక్స్' వేదికగా ధృవీకరించారు. దీంతో ఆయన త్వరలోనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నట్టు సంకేతాలు వస్తున్నాయి. ఇప్పటివరకు తాను మూడు సభల్లో సభ్యుడిగా ఉన్నానని, రాజ్యసభ సభ్యుడిగానూ సేవలందించి 'నాలుగు సభల క్లబ్'లో చేరాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. 'రెండు దశాబ్దాలుగా మీరు నన్ను నమ్మి ఎంతో మద్దతిచ్చారు. అంకితభావంతో నా నేను విధుల్ని నిర్వర్తించాను. మీ మద్దతు, నమ్మకం వల్లే బిహార్ అభివృద్ధిలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. నా పార్లమెంటరీ జీవితం ప్రారంభించినప్పటి నుంచి నా మనసులో ఓ కోరిక ఉంది. రాష్ట్ర స్థాయిలో రెండు చట్టసభలతో పాటు పార్లమెంట్‌లోని ఉభయ సభలకు ప్రాతినిధ్యం వహించాలనుకున్నాను. అందుకే త్వరలో జరగనున్న ఎన్నికల్లో రాజ్యసభ సభ్యుడిగా నా ప్రయాణాన్ని ప్రారంభించాలి అనుకుంటున్నాను. నూతన బాధ్యతలు చేపట్టాక కూడా బిహార్‌తో నా బంధం ఇలాగే కొనసాగుతుందని హామీ ఇస్తున్నాను. కొత్త ప్రభుత్వానికి నా పూర్తి మద్దతు అందిస్తాను' అని నితీశ్ కుమార ÷-ఎక్స్‌లో రాసుకొచ్చారు . నితీశ్ తాజా ప్రకటనతో.. బిహార్‌కు నూతన ముఖ్యమంత్రి ఎన్నిక అనివార్యం కానుంది. ఈ నేపథ్యంలో బీజేపీ నేతకే సీఎం పదవీ బాధ్యతలు దక్కవచ్చని విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో పలువురు బీజేపీ ఆశావహులు సీఎం కుర్చీ కోసం పోటీపడుతున్నారు. ఆ జాబితాలో ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా, రాష్ట్ర మంత్రి దిలీప్ జాయస్‌వాల్, దిఘా ఎమ్మెల్యే సంజీవ్ చౌరాసియా వంటి వారి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ కూడా సీఎం రేసులో ఉన్నట్టు తెలుస్తోంది. బిహార్‌లో గతేడాది నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా.. బీజేపీ, జేడీయూ కూటమి తరఫున నితీశ్ కుమార్ రికార్డ్ స్థాయిలో పదోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించారు. అయితే.. దేశ వ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు మార్చి 16న ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో రాజ్యసభకు వెళ్లేందుకు ఆయన నామినేషన్ వేయనున్నట్లు సమాచారం.

# గణపతి లొంగిపోతున్నట్లుగా ప్రచారం

## సొంతూరులోనూ వార్తలపై ప్రజల ఆసక్తి

మావోయిస్టు అగ్రనేత గణపతి స్వగ్రామం బీర్‌పూర్ బుధవారం రాత్రి టెన్షన్ వాతావరణం నెలకొంది. మావోయిస్టు అగ్రనేత ఢిల్లీలో లొంగిపోతున్నాడని వార్తలు రావడంతో గ్రామంలో ఒకేసారిగా టెన్షన్ వాతావరణం నెలకొంది. గ్రామంలోని వృద్ధులు, యువకులు, మహిళలు ఆసక్తితో టీవీల వద్ద కూర్చొని ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకున్నారు. ఉపాధ్యాయుడిగా ఉండి ఉద్యమాల్లోకి వెళ్లిన గణపతి ఇప్పుడు ఎలా ఉన్నాడో చూడాలనే ఆత్రుతతో బీర్‌పూర్ ప్రజలు ఎదురుచూస్తున్నారు.ముప్పాల లక్ష్మన్‌రావ్ అలియాస్ గణపతి లొంగిపోవాలని 2013లో బీర్‌పూర్ గ్రామంలో అప్పటి ఎస్పీ శివకుమార్ ఆద్వర్యంలో అంతర్మథనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో ఎస్పీ శివకుమార్ బస చేశారు. వేదికపై గణపతి లొంగిపోవాలని జనస్రవంతిలో కలవాలని ఎస్పీ ఆహ్వానించారు. అయితీఏ సిఎం రేవంత్ బుధవారం ఢిల్లీ వెళ్లడం, హోంమంత్రి అమిత్ షాను క లిసిన సందర్భంలో నక్సల్స్ లొంగుబాటుపై చర్చించారు. ఇటీవల లొంగిన నక్సల్స్ వివరాలు అందించారు. అందులో ప్రముఖులు ఉన్నారు. ఈ క్రమంలో గణపతి కూడా లొంగిపోతాడని, పోలీసుకలు టచ్‌లోకి వచ్చాడని ప్రచారం సాగింది.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

ఇరాన్ యుద్ధం కారణంగా బంగారం ధరలు భారీగా పతనం అవుతున్నాయి. రోజురోజుకు తగ్గుతూ ఉన్నాయి. తాజాగా దేశీయ మార్కెట్‌లో పసిడి, వెండి ధరలు భారీగా పడిపోయాయి. గురువారం ఉదయం 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.980 తగ్గి.. రూ.1,63,530 వద్ద ట్రేడ్ అవుతోంది. 22 క్యారెట్ల బంగారం ధర కూడా భారీగానే తగ్గింది. 10 గ్రాములకు రూ.900 తగ్గి.. 1,49,900 పలుకుతోంది. ఇక బుధవారం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1,64,510 రూపాయలు..10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 1,50,800 రూపాయలు..10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 1,23,380 రూపాయలు పలికింది. ఇరాన్-అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం ప్రభావంతో అంతర్జాతీయ గోల్డ్ మార్కెట్‌లో అనిశ్చితి నెలకొంది. ఫలితంగా దేశీయ మార్కెట్‌లో ధరలు భారీగా పతనం అయ్యాయి. హైదరాబాద్ నగరంలో 24, 22,18 క్యారెట్ల బంగారం ధరలు భారీగా తగ్గాయి. 24 క్యారెట్ బంగారంపై 980 రూపాయలు.. 22 క్యారెట్ బంగారంపై 720 రూపాయలు.. 18 క్యారెట్ల బంగారంపై 780 రూపాయలు తగ్గింది. ప్రస్తుతం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,63, 530 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,49, 900 దగ్గర ట్రేడ్ అవుతోంది..10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,22,650 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. రానున్న రోజుల్లో బంగారం ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# రహదారి పక్కన వృక్షాల తొలగింపు

## తరలించేందుకు ప్రత్యేక పాలసీ తీసుకువస్తాం

## అసెంబ్లీలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

రహదారుల పక్కన ఉన్న భారీ వృక్షాలను విస్తరణ సమయంలో తొలగిస్తున్నారని.. వందేళ్లకు పైగా వయసున్న చెట్లను తొలగించటం బాధాకరమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. వాటిని వేరే ప్రాంతానికి తరలించడానికి ప్రత్యేక పాలసీ తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. నెలరోజుల్లోనే ఈ విషయంపై సానుకూల నిర్ణయం వస్తుందని తెలిపారు. పంచాయతీరాజ్ బడ్జెట్ రూ.15,485కోట్లు, గ్రామీణాభివృద్ధి శాఖ రూ.11,217కోట్లు, అటవీ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలు రూ.713కోట్ల బడ్జెట్ గ్రాంట్ల కోసం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. కొత్త జిల్లాల్లో జిల్లా పరిషత్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. ఎన్నికల్లోపు ఈ పక్రియ జరుగుతుందని అన్నారు. మొక్కలు నాటిన తర్వాత వాటి సంరక్షణపైనా దృష్టి పెడతామని తెలిపారు. మొక్కలకు జియో ట్యాగింగ్ విషయం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని వివరించారు. పట్టుబడిన ఎర్రచందనం విక్రయంపై మంత్రివర్గ ఉపసంఘం త్వరలోనే ఓ నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఏపీలో మూడు వేల గ్రామాల్లో తాగునీటి సమస్య ఉన్నట్లు గుర్తించామని అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులను స్థానిక సంస్థలకు సకాలంలో ఇచ్చామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# శాసనమండలిలో మరోమారు గందరగోళం

తీవ్ర గందరోగళం మధ్య శాసనమండలి శుక్రవారానికి వాయిదా పడింది. సభను వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ మోషెన్ రాజు ప్రకటించారు. శాసనమండలిలో మరోసారి గందరగోళం నెలకొంది. తిరుమల నెయ్యి కల్తీ అంశంపై లఘు చర్చ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఈ అంశంపై వివరణ ఇస్తుండగా వైసీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. మంత్రి వివరణ సమయంలోనే మతాల ప్రస్తావన చేసిన అచ్చెన్నాయుడిని మంత్రి పదవి నుంచి తొలగించాలని వైసీపీ సభ్యులు నినాదాలు చేశారు. వైసీపీ సభ్యులు ఛైర్మన్ పోడియం పైకి ఎక్కి నిరసన చేయడంతో సభను కొద్ది సేపు వాయిదా వేశారు ఛైర్మన్. బుధవారం ఛైర్మన్‌పై అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో వచ్చిన పోస్టులపై వైసీపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని వైసీపీ సభ్యుడు అప్పిరెడ్డి డిమాండ్ చేశారు. అప్పిరెడ్డి డిమాండ్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఛైర్మన్ ఆదేశాలు ఇచ్చారు. దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు అభ్యంతరం వ్యక్తం చేశారు. తాను ఛైర్మన్‌ను ఉద్దేశించి నిన్న చేసిన వ్యాఖ్యలపై వెంటనే వివరణ ఇచ్చానని మంత్రి చెప్పారు. 'పోస్టులు పెట్టేది వాళ్లే, ప్రస్తావించేది వాళ్లే' అని వైసీపీ సభ్యులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అయితే, నిన్న వైసీపీ అధినేత జగన్ క్రిస్టియన్ అని తాను చేసిన వ్యాఖ్యలపై ఇంతవరకు సమాధానం లేదని, ఆ వ్యాఖ్యలకు తాను ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని మంత్రి స్పష్టం చేశారు. అచ్చెన్నాయుడు వ్యాఖ్యలపై వెంటనే క్షమాపణ చెప్పాలని వైసీపీ డిమాండ్ చేసింది. వైసీపీ సభ్యులు ఛైర్మన్ పోడియంను చుట్టుముట్టారు. నిరసన మధ్యనే లడ్డూ అంశంపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వివరణ ఇచ్చారు. తిరుమల లడ్డూ కల్తీ జరిగిందని నివేదికలన్నీ చెబుతున్నా.. వైకాపా సభ్యులు దుష్ప్రచారాలు చేస్తున్నారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. తిరుమల లడ్డూపై స్టేట్‌మెంట్ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో వైకాపా సభ్యులు నినాదాలు చేశారు. గందరగోళ పరిస్థితి తలెత్తడంతో మండలి ఛైర్మన్ మోషేను రాజు సభను శుక్రవారానికి వాయిదా

# రాజ్యసభ అభ్యర్థులుగా సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి

## చివరి రోజు కావడంతో ఇద్దరూ నామినేషన్ల దాఖలు

## సిఎం రేవంత్, మంత్రులు, ఎమ్మెల్యేల రాకతో కోలాహలం

తెలంగాణ నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభ అభ్యర్థులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల అధికారి ఉపేందర్‌రెడ్డికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌తో పాలు పలువురు మంత్రులు హాజరయ్యారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పెద్ద ఎత్తున అసెంబ్లీ ప్రాంగణానికి చేరుకున్నారు. తెలంగాణ తరపున రాజ్యసభకు రెండోసారి వెళ్లడం అదృష్టంగా భావిస్తున్నట్లు అభిషేక్ సింఘ్వీ తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, అగ్రనేతలు సోనియా, రాహుల్, కేసీ వేణుగోపాల్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాజ్యసభ అభ్యర్థిగా అవకాశం కల్పించిన అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వేం నరేందర్‌రెడ్డి చెప్పారు. పస్తుతం సిటింగ్ ఎంపీగా ఉన్న అభిషేక్ మను సింఘ్వీ పేరును కాంగ్రెస్ ఎంపిక చేయగా ఆయన బుధవారం సాయంత్రమే హైదరాబాద్ వచ్చారు. రెండో స్థానానికి అభ్యర్థి ఎవరనే దానిపై రాత్రి వరకు చర్చలు, సంప్రదింపుల తర్వాత వేం నరేందర్‌రెడ్డి పేరును ఖరారు చేశారు. ఈయనకు రాజ్యసభ అభ్యర్థిత్వం ఖరారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గట్టిగా కోరడం, అందరితో సన్నిహిత సంబంధాలుండే నరేందర్‌రెడ్డి పేరుపై ఎవరి నుంచీ అభ్యంతరాలు వ్యక్తం కాకపోవడంతో అధిష్ఠానం కూడా చివరకు సీఎం మాటకే ప్రాధాన్యం ఇచ్చింది. ఒకవేళ బీఆర్‌ఎస్ తన అభ్యర్థిని రంగంలోకి దింపితే రెండో స్థానానికి పోటీ అనివార్యమవుతుంది. ఆ పార్టీ పోటీలో లేకుంటే రెండు స్థానాలను కాంగ్రెస్ ఏకగ్రీవంగా దక్కించుకుంటుంది. మొదటి స్థానానికి అభిషేక్ సింఘ్వీ ఎన్నికకు ఎలాంటి సమస్య లేదు. రెండో స్థానానికి అవసరమైన మెజార్టీ కాంగ్రెస్‌కు లేదు. ఎంఐఎంపై ఆధారపడాల్సి ఉంటుంది. పోటీ లేకుంటే ఎన్నిక ఏకగ్రీవమవుతుంది. అయితే ఎంఐఎం కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపింది.

# అగ్నిమాపక బిల్లుకు మండలి ఆమోదం

ఏపీ అసెంబ్లీలో ఆమోదం పొందిన రెండు బిల్లులకు శాసన మండలి ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవల సవరణ బిల్లు-2026ని శాసన మండలి ఆమోదించింది. అగ్నిమాపక వ్యవస్థను ఆధునికీకరణ చేసి మరింత బలోపేతం చేయడం కోసం చట్ట సవరణ చేసింది. అగ్నిమాపక వ్యవస్థలో పలు సంస్కరణలు అమలు చేస్తూ చట్ట సవరణకు శాసన మండలి ఆమోదం తెలిపింది. అగ్నిప్రమాదాల విషయంలో నిర్లక్ష్యం వహించిన యజమానులపై కఠిన జరిమానా విధిస్తామని శాసన మండలి హెచ్చరించింది. ఈ బిల్లులో లోపాలను సవరిస్తూ చట్ట సవరణ చేసింది. ఆంధప్రదేశ్ జన విశ్వాస్ సవరణ బిల్లు 2006-కు శాసన మండలి ఆమోదం తెలిపింది. మారుతున్న కాలానికి అనుగుణంగా సవరణలు చేస్తూ చట్టసవరణకు ఆమోదించింది. వాడుకలో ఉన్న కొన్ని చట్టాలు రద్దు చేసి కొత్త చట్టంలో సవరణలు చేస్తూ శాసన మండలి ఈ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది.

# హైదరాబాద్‌లో మరో రియల్ మోసం

## ప్లాట్ల పేరుతో జనానికి కుచ్చుటోపీ

హైదరాబాద్ లో మరో రియల్ ఎస్టేట్ మోసం వెలుగులోకి వచ్చింది. అపార్ట్‌మెంట్ల నిర్మాణం పేరుతో వందల కోట్ల రూపాయలకు కుచ్చుటోపీ పెట్టింది త్రిపురా కన్ష్ట్రక్షన్స్. దీంతో పోలీసులు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పసుపులేటి సుధాకర్ అతని భార్యను అరెస్ట్ చేశారు . మరోవైపు సుధాకర్ కూతురు అల్లుడు పరారీలో ఉన్నారు. నెల్లూరు జిల్లా కావలకు చెందిన పసుపులేటి సుధాకర్ ఐదవ తరగతి వరకే చదువుకున్నాడు. భవన నిర్మాణ కార్మికుడిగా సెంట్రింగ్ మేస్త్రిగా పని చేశాడు. నెల్లూరులో బతకలేక తెలంగాణకు మకాం మార్చాడు. ఇళ్ల నిర్మాణంలో కిటుకులు నేర్చుకున్నాడు. అంచలంచలుగా ఎదిగాడు. త్రిపురా కన్ష్ట్రక్షన్స్ కంపెనీ పెట్టాడు. కోట్ల రూపాయలు కళ్ళరా చూశడు. కావలిలో 100 ఎకరాలకు పైగా భూములు కొనుగోలు చేశాడు. డబ్బుకు కొదువ లేదు. కాబట్టి పొలిటీషియన్ కావాలనుకున్నాడు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఎన్నికల్లో పోటీకి చకచక పావులు కదిపాడు. 2019లో జనసేనలో చేరిన సుధాకర్ కావలి నియోజక వర్గం నుంచి పోటీ చేశాడు. కోట్ల రూపాయలు ఖర్చు చేసిన గెలవలేకపోయాడు. తిరిగి హైదరాబాద్ కు చేరుకొని కొద్ది రోజులు బీజెపీలో చేరాడు. తర్వాత కోట్ల రూపాయలు ఫండింగ్ చేస్తానంటూ టీడీపీ, వైసీపీ ముఖ్యనేతలతో లాబీయింగ్ చేశాడు. కానీ అవేవి పని చేయలేదు. దీంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగితే డిపాజిట్ కూడా రాలేదు. 2019, 2024 ఎన్నికల్లో దాదాపు 150 కోట్ల రూపాయలు ఖర్చు చేశాడు సుధాకర్. అప్పటివరకు తాను సంపాదించిన దానితో పాటు ప్లాట్ల పేరుతో జనం నుంచి వసూలు చేసిన డబ్బును కూడా ఎన్నికలలో ఖర్చు పెట్టేసాడు. దీనితో ఇంకేముంది జనం ముందు దోషిగా నిలబడ్డాడు. పసుపులేటి సుధాకర్ పై గతంలో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ నయీంకి బినామిగా పని చేశాడనే ఆరోపణలు కూడా ఉన్నాయి.

# రాజ్యసభకు నితీశ్ నామినేషన్

బీహార్ సీఎం నితీశ్ కుమార్ గురువారం రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ కార్యదర్శి ఖ్యాతి సింగ్ కార్యాలయంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సమక్షంలో జేడీయూ చీఫ్ నితీశ్ కుమార్ నామినేషన్ పేపర్లను అందజేశారు. రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసినట్లు నితీశ్ తన ఎక్స్‌లో వెల్లడించారు. ఈ కార్యక్రమం కోసం అమిత్ షా పాట్నాకు వచ్చారు. ఆయనకు సిఎం నితీశ్ స్వాగతం పలికారు. బీహార్‌కు అత్యధిక కాలం సీఎంగా బాధ్యతలు నిర్వర్తించిన వ్యక్తిగా నితీశ్ రికార్డు క్రియేట్ చేశారు. అయితే రాజ్యసభలో సభ్యుడు కావాలన్న కాంక్ష ఉన్నట్లు ఆయన తెలిపారు. నితిశ్ తన అభిప్రాయాన్ని ఎక్స్‌లో వ్యక్తం చేశారు. బీహార్ రాజకీయాల్లో పెను మార్పులు జరగనున్నట్లు ఆయన చెప్పారు. నితీశ్ తప్పుకోవడంతో.. బీహార్‌కు బీజేపీ అభ్యర్థి సీఎం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇక నితీశ్ కుమారుడు నిషాంత్.. డిప్యూటీ సీఎం బాధ్యతలు చేపట్టే ఛాన్సు ఉన్నది. రెండు దశాబ్దాల పాటు తనపై నమ్మకాన్ని, విశ్వాసాన్ని ఉంచారని, దీని ఆధారంగానే బీహార్‌కు సేవ చేశానని, మీ నమ్మకం, మద్దతుతోనే బీహార్‌ను కొత్త అభివృద్ధి కోణం వైపు తీసుకెళ్లినట్లు చెప్పారు. తనపై నమ్మకాన్ని ఉంచి సపోర్టు ఇచ్చినందుకు గతంలో అనేక సార్లు కృతజ్ఞలు చెప్పినట్లు నితీశ్ పేర్కొన్నారు. తన రాజకీయ ప్రస్థానం మొదలైన నాటి నుంచి.. బీహార్ అసెంబ్లీ, మండలితో పాటు.. పార్లమెంట్ ఉభయసభల్లోనూ సభ్యుడిని కావాలన్న కాంక్ష ఉండేదని చెప్పారు. ఆ కోరికతోనే రాజ్యసభ సభ్యుడిని అయ్యే సందర్భం వచ్చిందన్నారు. భవిష్యత్తులో మీతో ఇదే రకమైన రిలేషన్ కొనసాగుతుందన్నారు. కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఉంటుందన్నారు. బీహార్ సీఎం పోస్టు రేసులో నిత్యానంద్ రాయ్‌తో సమ్రాట్ చౌదరీ ముందు వరుసలో ఉన్నట్లు తెలుస్తోంది.

# తెలంగాణలో వాతావరణ మార్పులు

## మూడో వారంలో పిడుగులతో కూడిన వర్షాలు

తెలంగాణలో మార్చి నెల చివరలో అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వెదర్ మ్యాన్ వెల్లడించారు. ఈ నెల మధ్యలో అంటే 18, 19 తర్వాత ఉరుములు మెరుపులు, పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. అయితే అప్పటివరకు ఎండలు ఇదేస్థాయిలో కొనసాగుతాయని వెదర్ మ్యాన్ చెప్పారు. ఈస్ట్ తెలంగాణ జిల్లాల్లో ఏకంగా 39 నుంచి 41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపారు. హైదరాబాద్‌లో 36 నుంచి 37 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వెల్లడించారు.

# నేటి నుంచి ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక

'ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈనెల 6 నుంచి 15 వరకు పది రోజులపాటు అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించనున్నట్టు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ తెలిపింది. నేటి నుంచి ఈ డ్రైవ్ కొనసాగనుంది. గ్రామీణ స్థాయిలో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతోపాటు, పరిశుభ్రత, పాలనా సామర్థ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నది. ఈ మేరకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్‌కుమార్ బుధవారం ఉత్వర్వులు జారీ చేశారు. పది రోజుల కార్యక్రమాల పర్యవేక్షణకు ప్రత్యేక నోడల్ సెల్‌ను ఏర్పాటు చేయాలని, ప్రతిరోజూ పురోగతి నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. '6న ఉమ్మడి జిల్లా స్థాయిలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అధ్యక్షతన సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. మంచి పనితీరు కనబర్చిన కార్యాలయాలు, సంస్థలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు పత్రాలు అందించాలని' ఉత్తర్వులో ఆయన వెల్లడించారు.

# ఉమ్మడి గోదావరిలో ఎస్సీ కమిషన్ ఛైర్మన్ పర్యటన

జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానా మార్చి 6వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు రానున్నారని కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సాయంత్రం రాజమహేంద్రవరం విమానాశ్రయానికి చేరుకుని, ఓఎన్‌జీసీ అతిథి గృహంలో రాత్రి బస చేస్తారు. శనివారం ఉదయం 11:00 గంటలకు తూర్పు గోదావరి జిల్లాలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కార్యక్రమాలు, ఆర్థిక అభివృద్ధి మరియు రక్షణాత్మక చర్యలపై కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్ మరియు ఇతర ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం ధవళేశ్వరం వర్క్‌షాప్‌లో, ఓఎన్‌జీసీ ప్రాంగణంలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం మరియు ఓ ఎన్ జి సి అధికారుల సమావేశంలో పాల్గొంటారు. తదుపరి వివిధ అధికారిక సమావేశాలు నిర్వహించి, దిండి (రాజోలు) ప్రాంతంలోని సామాజిక సంక్షేమ వసతి గృహాలను సందర్శించి అక్కడే రాత్రి విశ్రాంతి తీసుకుంటారు. ఆదివారం ఉదయం 11:00 గంటలకు డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సమీక్షా సమావేశం

# అంతులేని అమెరికా అమానుషాలు


రెండో ప్రపంచ యుద్ధం తర్వాత గత 80 సంవత్సరాల్లో, అనేక దేశాలలో ప్రభుత్వాల మార్పునకు అమెరికా ప్రయత్నించింది. ఈ క్రమంలో సంభవించిన ఏ ఒక్క యుద్ధంలో కూడా అమెరికా గెలవలేదు. ఊహకందనంత మారణహోమం తర్వాత కూడా అమెరికా తోక ముడుచుకుని పారిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వియత్నాం, అఫ్ఘనిస్థాన్‌లో అమెరికాకు ఎదురైన పరాజయాలే అందుకు ఉదాహరణలు. నిన్నగాక మొన్న వెనెజువెలా అధ్యక్షుడు మదురో, ఆయన భార్యను కిడ్నాప్ చేసి అమెరికాకు తీసుకువెళ్లారు. ఆ చర్య అమెరికా దురహంకారానికి ప్రతీక. సద్దాం హుస్సేన్‌ను భయంకరంగా ఉరితీశారు. లిబియా అధినేత గడాఫీని నడిరోడ్డు మీద హతమార్చారు. ఒసామాబిన్ లాడెన్‌ను అమెరికా సైనికులు కాల్చి చంపారు. ప్రపంచ ప్రజలు ఈ ఘటనలను టెలివిజన్‌లో చూశారు. తమ ఆధిపత్యాన్ని సవాల్ చేసిన ప్రతి ఒక్కరినీ నిర్దాక్షిణ్యంగా అంతమొందిస్తామని ఆ చర్యల ద్వారా ప్రపంచ దేశాలను అమెరికా హెచ్చరించింది. తొలుత తమకు నమ్మకస్థుడైన మిత్రుడిగా ఉండి, ఆ తరువాత తమ ప్రయోజనాలను దెబ్బతీసినందుకు ఇరాక్ పాలకుడు సద్దాం హుస్సేన్ మెడ విరగ్గొట్టారు. అమెరికా సమకూర్చిన ఆయుధాలను కుర్దులకు వ్యతిరేకంగా సద్దాం ప్రయోగించాడు. వారిని ఊచకోత కోశాడు. ఆ హత్యాకాండను ఆపేందుకు అమెరికా ఎలాంటి ప్రయత్నం చేయలేదు. పైగా అమెరికా విషవాయువులను తయారుచేసే యంత్రాంగాలనూ సమకూర్చింది. కుర్దులకు వ్యతిరేకంగా జరిగిన అమానుష హత్యాకాండకు సద్దాం మాత్రమే బాధ్యుడు కాదు. అతడిని ప్రోత్సహించిన అమెరికా అధ్యక్షులు రీగన్, బుష్ (సీనియర్) కూడా బాధ్యులే. లిండన్ జాన్సన్, జనరల్ వెస్ట్‌మోర్‌ల్యాండ్, రాబర్ట్ మెక్‌నమారా, రిచర్డ్ నిక్సన్‌లు వియత్నాంలో జరిగిన దారుణాలకు పరోక్షంగా ప్రత్యక్షంగా కారకులే. మరి ఆ పెద్దమనుషులను ఎందుకు ఉరితీయలేదు? కనీసం వీళ్లెవ్వరి మీద కేసులు కూడా నమోదు కాలేదు కదా. పాట్రిస్ లుముం, సాల్వడార్ అలెండే (చిలీ), చేగువేరా (క్యూబా) మొదలైన నాయకుల హత్యలు; ఇండోనేసియాలో కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, లక్షలాది కార్యకర్తలు, మద్దతుదారుల హత్యలు; వియత్నాం, కంబోడియా, లావోస్ ప్రజల దారుణ హత్యలు సీఐఏ పర్యవేక్షణలోనే జరిగాయి. తాలిబాన్‌కు మద్దతు ఇచ్చినందుకు, అల్‌ఖైదాను సృష్టించినందుకు బాధ్యులైన అమెరికా అధ్యక్షులను ఉరితీశారా? అఫ్ఘానిస్థాన్ మొత్తాన్ని నాశనం చేసి మరీ నిష్క్రమించారు కదా. సరే, పాలస్తీనియన్ల రక్తం తమ చేతులకు అంటని అమెరికా అధ్యక్షుడు ఒక్కరైనా ఉన్నారా? ఎంత మంది నియంతలను అమెరికా తన అక్కున చేర్చుకోలేదు? మార్కోస్ (ఫిలిప్పీన్స్), సమోజా (నికరాగ్వా), బాటిస్టా (క్యూబా), సుహార్తో (ఇండోనేషియా) మహా నరహంతకులు. వీరందరినీ వాషింగ్టన్ ప్రభువులు సమాదరించారు. సీఐఏ పర్యవేక్షణలో వారికి రక్షణ కల్పించారు. లక్షలాది ప్రజల హత్యలకు బాధ్యులైన ఈ నరహంతకులే అమెరికాకు స్నేహితులు! బాగ్దాద్‌లో అమలుపరిచిన న్యాయసూత్రాలను అమెరికా అధ్యక్షులకూ వర్తింపజేస్తే వారిలో ప్రతి ఒక్కరూ ఉరిశిక్షకు అర్హులే. చిలీ అధ్యక్షుడు పినోచెట్ కనీసం 30 వేల మంది మేధావులను హతమార్చాడు. ప్రెసిడెంట్ జార్జ్ బుష్ (సీనియర్), జేమ్స్ బేకర్ సీఐఏ హెడ్ ఆఫీస్ నుంచి చిలీలో జరిగిన మారణహోమాన్ని నేరుగా పర్యవేక్షించారు. బాగ్దాద్ సూత్రం ప్రకారం పినోచెట్, అతని జనరల్స్‌ను కనీసం 200 సార్లు ఉరితీయాల్సింది. అదే విధంగా 1970 నుంచి 2000 వరకు అమెరికా అధ్యక్షులు, సీఐఏ అధికారులూ ఉరికంబం ఎక్కి ఉండాల్సింది. ఇది వినడానికి ఎంత భయంకరంగా ఉన్నా ఈ 'న్యాయ'సూత్రాన్నే ప్రపంచమంతటికీ అమెరికా వర్తింపజేసింది. అమెరికా నుంచి నిరంతర మద్దతును పొందిన ఏరియల్ షారోన్, లెబనాన్‌లోని షటిలా, సబ్రా క్యాంప్‌లలో పాలస్తీనా పౌరులను హత్య చేశారు. 70 ఏళ్లుగా పాలస్తీనా జనాభాపై క్రూరమైన దౌర్జన్యాలకు పాల్పడినందుకు ఇజ్రాయెల్, రక్షణ మంత్రులు లేదా సైనికులు ఎవరూ ఉరితీయబడలేదు. యూరోపియన్ ప్రభుత్వాలకు, అమెరికన్ మీడియాకు ఈ అమానుష సంఘటనలు ఏవీ కనబడవు. మిత్రరాజ్యాల 'ప్రెసిషన్ బాంబ్స్' వల్ల కాలి, కూలిపోయిన తన ఇంట్లో ముక్కలై వికృతంగా కాలిన మాంసపు ముద్దలుగా గోడలకు అతుక్కుపోయిన తన బిడ్డలను చూసి ఒక ఇరానియన్ తల్లి ఏడుస్తోంది. ఈ బాధ ఇంగ్లీషు లేదా అమెరికన్ తల్లి ఆవేదన కంటే తక్కువైతే ఉండదు. అయితే ఇరానియన్ తల్లి ఆంగ్లోసాక్సన్ యాసలో ఇంగ్లీషులో ఏడవకపోవచ్చు కానీ, బ్లోడ్రైడ్ హెయిర్, మేకప్, మెనిక్యూర్డ్ గోళ్లతో, సౌకర్యవంతమైన సౌండ్ బైట్‌లతో ఇంగ్లీష్‌లో ఏడ్వకపోవచ్చు. ఆమె అర్థంకాని విదేశీ భాషలో బుర్ఖా కింద






అసహనంగా విలపించవచ్చు. కానీ ఆమె కన్నీళ్లు, వేదన, ఆమె హృదయ విదారకమైన బాధ, ఆమె కోపం అన్నీ అంతే నిజమైనవి, తీవ్రమైనవే. అసలైన విషాదం ఏమిటంటే, స్వేచ్ఛా ప్రపంచం అని పిలవబడే దేశాలు ఆ అమానుషాలను చూస్తూ మౌనంగా ఉండడమే. అమెరికా అజేయమైనది కాదు. సామాన్య ప్రజలే అంతిమ విజయం సాధిస్తారు. మానవాళికి వ్యతిరేకంగా జరిగిన ఈ నేరానికి నిరసనగా ప్రతి అమెరికా కంపెనీ, ఉత్పత్తులను బహిష్కరించాలి. తద్వారా అమెరికా సామ్రాజ్యవాదానికి పగ్గాలు వేయవచ్చు. అమెరికా పరిపాలన, సీఐఏ, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, న్యాయాన్ని స్థాపించడానికి ప్రయత్నించినప్పుడల్లా, వారు కనీసం లక్ష నుంచి 10 లక్షల మందిని చంపారు. బాగ్దాద్‌లో అమలుపరిచిన న్యాయ సూత్రాలను అమెరికాకు వర్తింపజేస్తే వాషింగ్టన్‌లోని పెన్సిల్వేనియా అవెన్యూలో మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడిన అమెరికా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సీఐఏ అధికారులు, సైనికాధికారులను ఉరితీయడానికి తగినన్ని చెట్లు, టెలిగ్రాఫ్ స్తంభాలు లేవు. ముందుగా ట్రంప్‌కు, అతని మిత్రుడు నెతన్యాహుకు ఈ శిక్ష అమలుపరచాలి.

# వీడని వలసవాద మనో బంధాలు!

పది రోజుల క్రితం రాష్ట్రపతి భవన్ ఆవరణలో ఎడ్విన్ లుట్యెన్స్ విగ్రహం స్థానంలో సి.రాజగోపాలాచారి ప్రతిమ నేర్పాటు చేశారు. న్యూఢిల్లీ నగర నిర్మాణ శిల్పి లుట్యెన్స్. రాజాజీగా సుప్రసిద్ధుడైన చక్రవర్తుల రాజగోపాలాచారి భారతదేశ చిట్టచివరి గవర్నర్‌జనరల్, ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి, ముఖ్యంగా మహాత్మాగాంధీ 'మనస్సాక్షి సంరక్షకుడు' (జశీఅ-ంఎఱవఅఛెవ నెవవజూవతీ)గా సువిఖ్యాతుడు. 1954లో భారత ప్రభుత్వం ఆయనను భారతరత్న పురస్కారంతో గౌరవించింది. రాష్ట్రపతి భవన్ ఆవరణలో రాజాజీ విగ్రహ ప్రతిష్ఠాపన ఆయన సమున్నత చరిత్రను జాతి జ్ఞాపకం చేసుకుంటున్న తీరుకు ఒక ఉదాత్త తార్కాణం. ఈ సంస్మరణను, ఎలా భావిస్తున్నారు అనేదే సమస్య. జాతీయవాద సంబంధితమైనదని వివరిస్తున్నప్పటికీ వలసవాద పాలన దుష్ప్రభావాల నుంచి విముక్తి సాధనకు అదొక స్ఫూర్తిదాయక చిహ్నమని ఘంటాపథంగా చెప్పారు ప్రతిష్ఠాపకులు. రాష్ట్రపతి భవన్‌లో ఆ సౌధ వాస్తు శిల్పి లుట్యెన్స్ ప్రతిమను తొలగించడంపై సహజంగానే సణుగుడు విన్పించింది. కొంతమంది తీవ్ర విమర్శలూ చేశారు. అయితే ఆ విమర్శలు, ఆక్షేపణలు జాతి వ్యతిరేకమైనవని, వలసవాద బానిసత్వానికి గుర్తులని సామాజిక మాధ్యమాలలో పలువురు ధ్వజమెత్తారు. లుట్యెన్స్ న్యూఢిల్లీ నగర నిర్మాణశిల్పి కదా అని అన్నప్పుడు భారతీయుల గురించి ఆయన అభిప్రాయాలను ఏకరువు పెడుతూ న్యూఢిల్లీ వాస్తుశిల్పి ఒక జాత్యహంకారవాది అని వర్తమాన జాతీయవాద ధోరణులను సమర్థించేవారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ లెక్కన, గతించిన కాలంలోని మన నాయకులు ఎంతమంది విశాల, మానవతా భావాల పరీక్షలో నెగ్గుతారు? అదలా ఉంచితే స్వాతంత్ర్యానంతర, ముఖ్యంగా మన వర్తమాన నాయకుల వలసవాద వ్యతిరేకతను నిశితంగా చూడవలసిన అవసరమున్నది. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వ చారిత్రక దృక్పథం, విధాన నిర్ణయాలు, సాంస్కృతిక ఆసక్తులు, ప్రతిపాదిత చట్టాలు, ఆర్థిక అజెండా... అన్నీ వలస పాలకుల విధానాలు, వ్యూహాలు, పద్ధతులకు అనుగుణంగా ఉన్నవే. వలసవాదం విషయంలో బయటి మనిషి వర్సెస్ లోపలి మనిషి అంటే విదేశీయులు వర్సెస్ దేశీయులు అన్న వాదన సహేతుకమైనది కాదు. ఎందుకంటే వలసవాదులు ఎవరు (దేశీయులా, విదేశీయులా) అన్న ప్రశ్న వలసవాదం నిజమైన స్వభావాన్ని అర్థం చేసుకునేందుకు తోడ్పడదు. మరింత స్పష్టంగా చెప్పాలంటే ఆ ప్రశ్న వలసవాదం నిజస్వభావాన్ని కప్పిపుచ్చుతుంది. వలసవాదం ఒక సాంస్కృతికఆర్థిక వ్యవస్థ. ప్రజలను సంపూర్ణంగా నియంత్రించే వ్యవస్థ. అవసరమైతే వారిని పూర్తిగా కకావికలు చేయగల శక్తిమంతమైన అధికార వ్యవస్థ. వలసవాదం ప్రజలకు ప్రాథమిక హక్కులను నిరాకరిస్తుంది. శిక్షా స్మృతి, నేర విచారణా స్మృతి మొదలైన వలస పాలకుల కాలం నాటి చట్టాల స్థానంలో 2023లో భారతీయ న్యాయసంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహితలను తీసుకువచ్చారు. అయితే ఆ చట్టాలలో మార్పులు సారహీనమైనవని న్యాయశాస్త్ర కోవిదులు కొట్టివేశారు. ఈ సంహితలలోని కొన్ని కొత్త నిబంధనలు వలస పాలనా కాలం నాటి చట్టాలలోని నిబంధనల కంటే కూడా ప్రగతి నిరోధకమైనవని వారు స్పష్టంగా ఎత్తి చూపారు. చట్టాల పేర్లు మార్చారు కానీ ఆ పేర్ల మార్పుతో పాటు రాజ్య వ్యవస్థలో, పౌరుల మధ్య సంబంధాలలో మార్పేమీ రాలేదు. ఇటీవల న్యూఢిల్లీలో ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్2026 వద్ద ప్రధానమంత్రికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అర్ధనగ్న నిరసన ప్రదర్శననే చూడండి. కాంగ్రెస్ కార్యకర్తల తీరు ఎలా ఉన్నప్పటికీ వారి నిరసన జాతి ప్రయోజనాలకు ఏ విధంగానూ వ్యతిరేకమైనది కాదు, దేశ ప్రతిష్ఠకు భంగకరమైనది కానే కాదు. ప్రజలు ఆగ్రహావేశాలతో నిర్వహించే నిరసన ప్రదర్శనలకు వలస పాలకులు, నిరంకుశ ప్రభుత్వాలు మాత్రమే భయపడతాయి. ఏఐ సదస్సు వద్ద నిరసన ప్రదర్శన కారణంగా అరెస్టయిన కాంగ్రెస్ కార్యకర్తలలో కొంత మంది ఇప్పటికీ జైలులోనే ఉన్నారు. వారికి బెయిల్ మంజూరు చేసేందుకు కోర్టు ఆమోదించడం లేదు. ఇరుగుపొరుగువారి భూములలోకి ప్రవేశించడం, వాటిని స్వాధీనం చేసుకోవడం, అక్కడి చెట్టూ చేమా, కొండా కోనా, వాగు, వంక, నదిని, మరీ ముఖ్యంగా తోటి పౌరుల జీవనరీతులను ధ్వంసం చేయడం... ఇదంతా ఊరి ప్రజల శ్రేయస్సుకు, దేశ ప్రయోజనాలకు అని గంభీరంగా చెప్పడమనేది వలసవాదపెట్టుబడిదారీ వ్యవస్థల మరో కుతంత్రం. గ్రేట్ నికోబార్ దీవిలో ఇప్పుడు జరుగుతున్నది కూడా ఇదే సుమా! ఆ దీవిలో, 130 చదరపు కిలోమీటర్ల అటవీ భూమితో సహా 166 చదరపు కిలోమీటర్ల వైశాల్యంలోని భూములలో పర్యావరణాన్ని పూర్తిగా ధ్వంసం చేశారు. ప్రభుత్వం ఈ నిర్వాకాన్ని చేసిన తీరు పూర్తిగా అవును, ఎటువంటి మినహాయింపు లేకుండా, వలసపాలనా సంబంధితమైనదే. నిజమే, గ్రేట్ నికోబార్ మన భారత్‌లో భాగమే. అయితే ఆ దీవి, అక్కడి ప్రజలు ప్రభుత్వాల సంరక్షణలో ఉంటూ వచ్చారు. వారికి రక్షణ కల్పించడమంటే వారి జీవనరీతులు, పర్యావరణాన్ని అర్థం చేసుకోవలసిన అవసరమున్నది. ఈ వాస్తవాన్ని విస్మరించి పర్యావరణాన్ని సామాజిక జీవనరీతులను నిర్మూలించడం వలసవాద క్రూరత్వం కాక మరేమిటి? గ్రేట్ నికోబార్ ప్రజలకు మనం బయటి మనుషులమే. వారి భూభాగాలను స్వాధీనం చేసుకున్న వలసకారులమే. భారత ప్రజలను కుల మతాలు, ఇతర సంకుచిత అంతరాల ప్రాతిపదికన విడదీయడమే వలస పాలకుల అజెండాగా సదా ఉండేది. మతం పేరిట హిందువులు, ముస్లింల మధ్య విభేదాలు సృష్టించారు. ఉభయ మతస్థులూ సామరస్యపూర్వకంగా తమ విభేదాలను పరిష్కరించుకోవడానికి వీలు లేకుండా చేశారు. ఇందుకుగాను ఒకరిపై ఒకరికి విద్వేషాలు పుట్టే విధంగా చరిత్రలు రాశారు. హిందువులు, ముస్లింలు ఒకరితో ఒకరు పోరాడుకున్నప్పుడు వలస పాలకులు పరమానందభరితులయ్యారు. ప్రస్తుత పాలకుల ప్రోత్సాహంతో చరిత్రను తిరగరాస్తున్న తీరుతెన్నులు మత సామరస్యానికి దోహదం చేసేవిగా లేవు. వలస పాలకుల హయాంలో కంటే ఘోరమైన పక్షపాతాలు చరిత్ర రచనలో ప్రస్తుతం వ్యక్తమవుతున్నాయి. పాఠ్యపుస్తకాలలోను ప్రజా చర్చలలోను ఈ ధోరణులు ప్రబలమవుతున్నాయి. వలస పాలకుల పక్షపాత వైఖరులే మరో విధంగా ఇప్పటికీ కొనసాగుతున్నాయి. కాకపోతే ఆ కాలంలో పాలకులుగా శ్వేత జాతీయులు ఉంటే ఇప్పుడు హిందూత్వవాదులు ఉన్నారు. ఈ పాలకులు స్థానికులే కనుక వారి మద్దతుదారులు దుర్బల ముస్లింలపై దాడులు జరుపుతున్నారు. ముస్లిం ఆరాధనా మందిరాలు వాస్తవంగా హిందూ ఆలయాలే అన్న వాదనతో న్యాయస్థానాలలో ముస్లింల హక్కులపై పోరాటాలు చేస్తున్నారు. సాంస్కృతిక రంగంలో కూడా ఈ ఆధిపత్యవాద దాడులు ముమ్మరంగా జరుగుతున్నాయి. భారతీయ సంస్కృతిని అర్థం చేసుకోవడంలో వలస పాలకులు ప్రోత్సహించిన పద్ధతులనే ఈనాటి సంకుచిత వాదులు అనుసరిస్తున్నారు. మేధో నిష్పాక్షికతకు తిలోదకాలు ఇచ్చివేస్తున్నారు. స్వతంత్ర ఆలోచనలను అణచివేస్తున్నారు. ప్రజల మధ్య కృత్రిమ విభజనలు సృష్టించడంలో నాటి బ్రిటిష్ వారితో నేటి పాలక వర్గాలూ పోటీపడుతున్నాయి. వలస పాలకులు అధికారాన్ని పూర్తిగా తమ చేతుల్లోనే కేంద్రీకరించుకున్నారు. ఆ పాలనా పద్ధతులనే భారత ప్రభుత్వమూ అక్షరాలా అనుకరిస్తున్నట్టుగా కనిపిస్తోంది. బ్రిటిష్ వలస పాలకులు సమాఖ్య పాలనా పద్ధతిని ప్రోత్సహించలేదు. కేంద్రీకృత పాలనే చేశారు. ప్రజాస్వామిక ఆరాటాలను కఠినంగా అణచివేశారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా అలానే వ్యవహరిస్తోంది. మనం వలసవాద మనస్తత్వాన్ని వదిలించుకోవాలి. అందుకు గతాన్ని మంచి చెడుల సరళ సమ్మేళనంగా కాకుండా ఒక సంక్లిష్ట వాస్తవంగా గుర్తించాలి. ప్రజల అనేకానేక విభిన్న అనుభవాలు కొన్నిసార్లు ఏకమవుతూ మరికొన్నిసార్లు పరస్పర విరుద్ధమవుతుంటాయనే బహుముఖ వాస్తవాన్ని మనం అర్థం చేసుకోవాలి. మన వర్తమానంలో అనేక వైరుధ్యాలు ఉన్నాయని, అది చాలా క్షుద్రమైనదనే వాస్తవాన్ని కూడా అంగీకరించి తీరాలి. ఈ సత్యాలను కప్పిపుచ్చేందుకు ప్రయత్నించడం మంచిదికాదు. సమకాలీన సమస్యలకు గతాన్ని నిందించడం అంతకంటే ఉపయోగకరంకాదు. ఒక ప్రజాస్వామిక సమాజంగా మనం విఫలమయ్యాం. ఇది స్వయంకృతం. దీన్ని అంగీకరించడమే గొప్ప ప్రయోజనకరమైన వలసవాద వ్యతిరేక చర్య అవుతుంది. ప్రజలకు జీవిత హుందాను, హక్కులను, న్యాయాన్ని వలసవాదులు నిరాకరించారు. ప్రతి వ్యక్తికీ సమకూరేలా మనం ఇప్పుడు బాధ్యత వహించాలి. సమాజంలో అట్టడుగున ఉన్నవారి జీవితాలు కూడా ఆ సమున్నత విలువలతో వెలుగొందేందుకు మనం పూచీ వహించాలి. హక్కుల నిరాకరణను నిర్భయంగా ఎదుర్కొనే తెగువను ప్రతి ఒక్కరికీ ఉండేలా చేయాలి. మన గణతంత్ర రాజ్య నిర్మాతలు మనకొక సమున్నత రాజ్యాంగాన్ని, మనకు ప్రాతినిధ్యం వహించే వివిధ చిహ్నాలను ఇచ్చారు. వారు గతాన్ని చెరిపివేయలేదు, బ్రిటిష్ పాలకుల కథనాలను గుడ్డిగా అంగీకరించలేదు. గత యుగాల నుంచి యోగ్యమైన వాటిని స్వీకరించారు, వర్తమానాన్ని సరికొత్త రీతుల్లో ఊహించారు. వలసవాద ప్రభావాల నుంచి మన మేధస్సు, హృదయం స్వేచ్ఛగా ఉండే భవిష్యత్తును వారు సృష్టించారు.







# ఆశా కార్యకర్తల చలో విజయవాడ

## ధర్నాచౌక్ వద్ద ఆందోళన

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆశా వర్కర్ల 'ఛలో విజయవాడ' కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద ప్రారంభమైంది. విజయవాడకు చేరుకోకుండా అనేక చోట్ల ఆశాలను అడ్డుకున్నప్పటికీ వెనుకడుగు వేయకుండా చలో విజయవాడ కార్యక్రమానికి ఆశా వర్కర్లు భారీగా తరలివచ్చారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, అన్ని రకాల సెలవులు కల్పించాలని, ప్రభుత్వమే ఆశాలను నియమించాలని, నాణ్యమైన మొబైల్ ఫోన్లు,

యూనిఫోమ్స్ ఇవ్వాలని, పెరుగుతున్న జనాభా అనుగుణంగా ఆశా వర్కర్ల సంఖ్యను పెంచాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, రూ.10 గ్రూపు ఇన్సూరెన్స్ కల్పించాలని, తదితర నినాదాలతో ధర్నా చౌక్ దద్దరిల్లింది.

# నంద్యాల జిల్లాలో స్కూళ్లల్లో శక్తి టీమ్ ప్రచారం

నంద్యాల జిల్లా వ్యాప్తంగా గురువారం అన్నీ స్కూళ్లలో, కాలేజీల్లో మహిళలపై నేరాలు , బాల్య వివాహాల నిరోధం, గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్ పై నియంత్రణ, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఆదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం.జావళి సూచనలతో నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం సిబ్బంది జిల్లా పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర గల చిన్మయ మిషన్ విద్యాలయ హై స్కూల్ నందు విద్యార్థినిలకు శక్తి యాప్ గురించి, వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి సవివరంగా వివరించారు. మీ తల్లిదండ్రులకు శక్తి యాప్ గురించి తెలియజేసి వారి సెల్ ఫోన్ లలో రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలన్నారు. అనంతరం ప్రస్తుతం సమాజంలో జరిగే సైబర్ క్రైమ్ నేరాల గురించి వివరించి ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి తక్షణ సహాయం పొందవచ్చునని అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, మహిళలు,చిన్నపిల్లలపై జరిగే నేరాలగురించి అవగాహన కల్పించి వాటికి సంబందించిన టోల్ ఫ్రీ నెంబర్ 1098 గురించి వివరించారు. ఆపద సమయంలో అమ్మాయిలు శక్తి యాప్ నంబర్ 7993485111 కు ఫోన్ చేసినచో తక్షణమే స్పందిస్తామని శక్తి టీం బృందాలు తెలిపారు. నంద్యాల జిల్లాలో గల వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను తెలిపి శక్తి టీముల పనితీరును వివరించడంతో పాటు అత్యవసర సమయంలో ఉపయోగించవలసిన 112/100 గురించి తెలిపారు. మీరు బాధ్యతగల పౌరులుగా ఎదగాలని, విద్యతో పాటు మంచి నైతిక విలువలను అలవర్చుకోవాలన్నారు. బాలికలు అన్ని రంగాల్లో రాణించగల సామర్థ్యం కలవారని, ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధ్యాపకులకు తెలిపారు.

# అడవి నుంచి అసెంబ్లీకి!




తుపాకీతో చేసే పోరాటంలో ప్రజలు కేవలం సాక్షులుగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. కానీ ప్రజాస్వామ్య పోరాటంలో ప్రతి సామాన్యుడు ఒక సైనికుడవుతాడు. నేటి రాజకీయాల్లోకి క్రమశిక్షణ, సిద్ధాంత బలం ఉన్న విప్లవ నాయకులు ప్రవేశిస్తే, అసెంబ్లీలో పేదవాడి గొంతుక మారుమోగుతుంది. రాజ్యాంగం కల్పించిన హక్కులతో (ఆర్టికల్ 19, 21 వంటివి) పోరాడితే, ప్రపంచం మొత్తం ఆ పోరాటం పక్షాన నిలుస్తుంది. అటవీ ప్రాంతాల్లో రక్తపాతం ఆగి, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు హక్కులుగా మారుతాయి. గిరిజన యువతకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుంది. కార్పొరేట్ అజెండాల మధ్య నలిగిపోతున్న సామాన్యుడి కోసం ఒక శక్తిమంతమైన ప్రత్యామ్నాయ నైతిక రాజకీయశక్తి ఉద్భవిస్తుంది. అణగారిన వర్గాల ప్రతినిధులు నేరుగా అధికార పీఠాలపై కూర్చుని తమ సమస్యలకు తామే పరిష్కారాలు వెతుక్కుంటారు. ఈ మార్పు పూలబాట కాదు. దశాబ్దాల శత్రుత్వం ఒక్క రోజులో మాయం కాదు. రాజ్యాంగబద్ధంగా పనిచేస్తామన్న వారికి ప్రభుత్వం రక్షణ కల్పించాలి. పాత కేసుల పేరుతో వేధించకుండా, పునరావాసం కల్పించి గౌరవప్రదమైన జీవితాన్ని ఇవ్వాలి. దశాబ్దాల పాటు ప్రాణత్యాగం చేసిన కుటుంబాలకు ఈ మార్పును "ఓటమి"గా కాకుండా "వ్యూహాత్మక విజయం"గా వివరించాల్సిన బాధ్యత నాయకత్వంపై ఉంది. ఆయుధాన్ని పక్కన పెట్టడం అంటే ఆశయాన్ని వీడటం కాదు, ప్రజలనే అత్యంత శక్తిమంతమైన ఆయుధంగా మలుచుకోగలిగితే అదే అసలైన విజయం. భారత ప్రభుత్వం ప్రతి ఏటా అంతర్గత భద్రత కోసం, ముఖ్యంగా వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేస్తోంది. 'సెక్యూరిటీ రిలేటెడ్ ఎక్స్‌పెండిచర్' పథకం కింద కేంద్రం ఏటా రూ.1,500 కోట్లు కేవలం ప్రభావిత రాష్ట్రాలకు కేటాయిస్తోంది. పోరాటం ప్రజాస్వామ్యయుతంగా మారినప్పుడు ఈ భారీ నిధులు నేరుగా గిరిజన ప్రాంతాల్లోని పాఠశాలలు (ఏకలవ్య స్కూల్స్), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల బలోపేతానికి మరలుతాయి. మావోయిస్ట్ ఉద్యమానికి ప్రధాన ఇంధనం 'భూమి'. ఫారెస్ట్ రైట్స్ యాక్ట్2006 కింద నేటికీ గిరిజన ప్రాంతాల్లో లక్షలాది క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయి, లేదా తిరస్కరణకు గురైనాయి. సుమారు 40శాతానికి పైగా దరఖాస్తులు సాంకేతిక కారణాలతో కొట్టుకుపోతున్నాయి. సాయుధ పోరాటం ద్వారా భూమిని పంచడం కంటే, ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగమై అటవీ హక్కుల చట్టాన్ని పక్కాగా అమలు చేయించడం ద్వారా, లక్షలాది గిరిజన కుటుంబాలకు చట్టబద్ధమైన యాజమాన్య హక్కులను కల్పించవచ్చు. ఇది వారిని శాశ్వత భూ యజమానులుగా మారుస్తుంది. భారతదేశంలోని ఖనిజ సంపదలో దాదాపు 80శాతం నుంచి 90శాతం వరకు గిరిజన ప్రాంతాల్లోనే ఉంది (ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా). వేల కోట్ల రూపాయల ఖనిజాలు తరలిపోతున్నా, స్థానిక గిరిజనుల తలసరి ఆదాయం జాతీయ సగటు కంటే 50శాతం తక్కువగా ఉంటోంది. దీనికి ప్రధాన కారణం కార్పొరేట్ దోపిడీ వనరుల విధ్వంసం. వ్యూహాత్మక మార్పుతో మావోయిస్టులు అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహిస్తే, 'పెసా 1996' చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయవచ్చు. గ్రామసభల అనుమతి లేకుండా కార్పొరేట్ శక్తులు ఒక్క ఇంచు భూమిని కూడా తీసుకోలేని పరిస్థితిని రాజ్యాంగబద్ధంగా సృష్టించవచ్చు. గత రెండు దశాబ్దాలలో హింసాత్మక ఘటనల కారణంగా వేలాదిమంది ప్రాణాలు కోల్పోయారు. అపారమైన మానవ వనరుల నష్టం జరిగింది. వివిధ ప్రభుత్వ నివేదికల ప్రకారం గడిచిన ఇరవై ఏళ్లలో 10,000 నుంచి 12,000 మంది మరణించారు. తుపాకీ వీడి ఓటును ఆయుధంగా చేపడితే ఈ మానవ వనరులు దేశ నిర్మాణంలో భాగమవుతాయి. గిరిజన యువతకు ఉన్నత విద్య, సివిల్ సర్వీసెస్, రాజకీయాల్లో రిజర్వేషన్ల ద్వారా కీలక పాత్ర లభిస్తుంది. సాయుధ పోరాట స్థితిలో భద్రత కోసం వేలకోట్ల రూపాయల బడ్జెట్‌ను ఆయుధాలకే కేటాయిస్తున్నారు. ఆ బడ్జెట్‌ను విద్య, వైద్యం, వ్యవసాయం వైపు మళ్లించవచ్చు. గిరిజనులకు భూమిపై శాశ్వత చట్టబద్ధ హక్కులు లభిస్తాయి. గిరిజన యువత గెరిల్లా సైనికులుగా కాకుండా రాజకీయ నాయకులుగా, అధికారులుగా ఎదిగే అవకాశం ఉన్నది. అడవిలో ఉంటే వినిపించని మావోయిస్ట్ ముఖ్య నాయకుల గొంతు, ప్రజాస్వామ్య వేదికలపై వినిపిస్తే అది పాలకులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. ఆశయం సజీవమే, ఆయుధమే మారుతోంది. అవినీతిమయమైన ప్రస్తుత రాజకీయాల్లో మావోయిస్ట్ భావజాలం ఒక 'శుద్ధీకరణ ప్రక్రియ'లా పనిచేస్తుంది. ఆయుధం ఇచ్చే విజయం తాత్కాలికం, కానీ ఆలోచన తెచ్చే మార్పు శాశ్వతం. రాజ్యాంగం అనేది కేవలం ఒక పుస్తకం కాదు, అది కోట్లాది భారతీయుల ఆకాంక్షలకు ప్రతిరూపం. మావోయిస్టులు ఆ ప్రతిరూపంలో భాగస్వాములైతే, దేశంలోని అణగారిన వర్గాలకు ఒక కొత్త ఆశ చిగురిస్తుంది. ఇది రక్తపాతం లేని విప్లవం, ఇది ప్రజాస్వామ్య విప్లవం!

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com